REGISTERED No. 1118.

విడిగా అణా

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 16-1-40 మంగళవారము MADRAS, TUESDAY JANUARY 16, 1940 { No. 251

నూతన సంవత్సర ప్రారంభమున
మచిలీపట్టణము
హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
దేశీయులకు నమస్కరించుచు యీ అయిదవ సంవత్సరములోకూడ యథా ప్రకారం తోడ్పడ ప్రార్థించుచున్నారు.

శ్రీ దుర్గా కళామందిరము,
13-1-40 శనివారము
మొదలు

శ్రీ కృష్ణా ఫిలిం కంపెనీవారి
బ్రహ్మాండమైన హిందీ టాకీ
లంకాదహనం
LANKA DAHANAM
రావోవు తెలుగు టాకీ :—
సుబేరా పిక్చర్సువారి బ్రహ్మాండమైన ఫిల్ము
మైరావణ
విడుదలకై ఎదురుచూడుడు.

కావలెను.
పట్టుబట్టలు, చీరెలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చులు వేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. కోరినచో ఉచితముగా వివరములు, శాంపిల్సు పంపబడును.
Alfred Palace, Ludhiana

శ్రేష్ఠమైన గడియారము

క్రొత్త ఫాన్సీల ఆకారము రు 3/8
మాదిరి గడియారమును చూచి మోసపోకుడు.
రు 9/- విలువగలిగి ప్రస్తుతము మాచే రు 3/8 కు మాత్రమే అమ్మబడుచున్నది.
వేలకొలదిమంది ఈగడియారమును మెచ్చుకొనిరి.
3 సంవత్సరముల గ్యారంటీ. 3 గడియారములు ఒకేసారి కొనిన పోస్టేజీ ఉచితము.
MIDLAND WATCH Co.,
9-1A. Chintamoni Das Lane
Calcutta 23.

నోటీసు
చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 346 of 1939.
వాది: జిల్లేళ్ల వంగునాయుడు.
ప్రతివాదులు: అయిలు రెడ్డి అనే సైనప్పరెడ్డి వగైరాలు.
పై వాది, ప్రతివాదులపై అనుమానపత్రము బాకి 450-0-0 రూపాయలకుగాను దావావేసి యున్నందున నాల్గవ ప్రతివాది చిన్న వెంకట్రాయనాయుడికి నోటీసుకుగాను 1-2-1940 తేదికి వాయిదా వేయబడియున్నది.
ఆ దినము 11 గంటలకు సదరు ప్రతివాది హాజరు కానంతట పరోక్షముగా తీర్మానింపబడు నని తెలుసుకునేది.
చిత్తూరు. 12-1-1940 } సి. మునిసామి శెట్టి, వాది వకీలు.

ఆక్షరసాయనశాల,
ముక్త్యాల
ఆయుర్వేదౌషధములకునిలయము.

"భారత ప్లేట్"
14 & 18 క్యారట్ కాలరు, సారీ పిన్నులు
భారత్ ప్లేట్
అగ్గిపెట్టెలోనున్నదే ఒక్కరూపాయి
ఇదిమైన బంగారము
పూర్తిగా బంగారముగల
నగలకన్నా మిన్నగా
అనుకూలమైన రోల్డుగోల్డు గ్యారంటీగా వుండును
సల్లబడనందుకు తామ్రమిశ్రమము వుపయోగ
పడదు బిగుసూడ
ప్రతివస్తువు మీద
ముద్రవున్నంగాని
భారత్
ముద్రవున్నదానిలో
కావలెను.
రోల్డుగోల్డు అని అమ్మే గిల్టువస్తువులను కొనిమోసపోవద్దు
భారత రోల్డుగోల్డు వర్క్సు.
చిలకలపూడి హాస్టు, మచిలీపట్టం.

అమృతాంజనము వారి
40 సం॥
తామర తైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, శోళ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.
పాదపగుళ్ళకు
దంత చూర్ణము
పండ్ల పోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను శోభనుటకు బాగుగానుండును.
వల్సు 1-4-0 2-0

VALET
మితవ్యయమునకు

● "వాలెట్" కేవలము రేజరుమాత్రమేకాదు. ఇందు రేజరుతోపాటు కత్తికి పదునుపెట్టు మెషీన్ గూడ గలదు.
● క్రమముగా పదును పెట్టుచుండిన, "వాలెట్" బ్లేడులు పెక్కు వారములు వినియోగపడును. సామాన్యమైన బ్లేడులకంటె చాల ఎక్కువకాలము పనిచేయును. "వాలెట్"రేజరు పెక్కు సంవత్సరములు పనిచేయును.
● "వాలెట్"ను చాల సులభముగా వాడవచ్చును. దీనిలోని భాగములను విడివిడిగా తీసి మళ్లీ చేర్చవలసినపనిలేదు. పరిశుభ్రపఱచుట సులభము. ఒక్కసారి నీటిలోముంచి తుడిచినచాలును. దీనిని వాడిన వ్యయము చాలవరకు తగ్గును.
ఖరీదు రు.1.6 నుండి
● అంగుచ్ఛేడే ఒక "వాలెట్" రేజరుకొని ఇకముందు మితవ్యయముతో సులభముగా క్షురకర్మ చేసుకొనుడు.
VI

మహాబీర్
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.
స్థిర సంస్థ
జాతీయ సంస్థ
ఆర్థిక స్థితి భద్రమైనది
గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో
ఏజెంట్లు కావలెను
వివరములకు:
హెడ్ ఆఫీసు: మహాబీర్ బిల్డింగ్సు, 5, రాయల్ ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి: అవసరాల వెంకటనర్సు బి. ఏ. బి. ఎల్. బ్రాంచి మేనేజరు, 6, సుంకురామచెట్టివీధి, జి. టి. మద్రాసు.

కావలెను

విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన
ఈ ఉత్తమోత్తమ నవలను గ్రంథరూపంగా ప్రకటించినాము. అమ్మకమునకు సిద్ధముగా నున్నది. ఆశాభంగం చెందకుండా ప్రతులకు వెంటనే ఆర్డర్లు ఇచ్చుకోవడం మంచిది. వెల 8 అణాలు మాత్రము—తపాలాఖర్చు వేరు.
ఆంధ్రగ్రంథమాల : : తపాలాపెట్టె 212 : : మద్రాసు.

కాంగ్రెసు చరిత్ర
పట్టాభి శీతారామయ్యగారి యింగ్లీషు గ్రంథమునకు తెలుగు అనువాదము
ప్రతి 1 కి ధర రు. 2-8-0.
ఈ ప్రతులు ఆంధ్రపత్రిక ఏజెంట్లు అందరివద్దను దొరకును.
మేనేజరు:—ఆంధ్రగ్రంథమాల, 7, తంబుశెట్టి వీధి, మద్రాసు.

శ్రీపండితారాధ్యచరిత్ర
(శైవమత ప్రతిపాదకమగు ద్విపదకావ్యము)
పాల్కురికి సోమనారాధ్యకవి రచితము
ప్రాచీన ముద్రితాముద్రిత పుస్తకములను సమగ్రముగ పరిశీలించి, లేఖక ప్రమాదాదిదోషరహితముగా సంస్కరించి, చక్కని పాఠములను సమకూర్చి, అనేక పాఠభేదములతో సహా ప్రకటించియున్నాము. డా॥ చిలుకూరి నారాయణరావుగారు అనేకదినములు పాటుపడి దీని నిట్లు సంస్కరించినారు. క్రొనుసైజున పెద్దయక్షరములతో గ్లేజుకాగితములపై సుందర ముద్రింపబడినది. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వతములను పంచ ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. శ్రీ నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పెద్దపీఠికకూడగలదు. ఇంత నిర్దుష్టముగ నీ గ్రంథము నిదివరకెవ్వరును ప్రకటించలేదు. చక్కనిబైండు. వెల గూ. 5-0-0
వి. పి. ఖర్చులు 1-4-0 రైల్వేస్టేషన్ సమీపములోగలవారికి బ్రచురింపను.
ఆంధ్ర గ్రంథమాల, తపాలపెట్టె నెం. 212 మద్రాసు.

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు అందమైన గ్లేజుకాగితములమీద ముచ్చటగా ముద్రింపబడియున్నది. 550పుటల గ్రంథము శుద్ధగుండ్లబైండు గీతాధ్యాయనము చేయువారికి మహోపకరమైన పుస్తకము.
వెల ఒకరూపాయ మాత్రమే.
కాపీలు మూవీ జెట్లవద్ద దొరకును.
వలయువారు— మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుచెట్టివీధి, మద్రాసు

ఫాన్సీ లినన్ రిస్టువాచ్ రు. 2-12-0

చిన్నపైజు 5 షిల్లింగ్ గ్యారంటీ. నుంచిన రకము, చదరము లేక వలయపరము ఖరీదు రు 2/12. శ్రేష్ఠమైనది రు 3/4 బంగారు వర్ణము నిలవరు 3/8 శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలో ఫన్నుమాదిరి రేడియం వాచ్ రు 6/0 రాళ్లతోకూడ రోల్డుగోల్డు వాచ్ రు 8/0 శ్రేష్ఠమైనది రు 10/, తపాలఖర్చు ప్రత్యేకం. Pioneer Watch Co. (A. M.) P. B. No. 11428, Calcutta

మదనకామేశ్వర లేహ్యం

బలవర్ధకమయినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, కుక్షినష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.
3 డబ్బీలు చాలును.
20 తులముల డబ్బి రు 1-4-0 వి. పి. 0-7-0
(1) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరికేపి - నెల్లూరుజిల్లా.

వేలము

ఏలూరు మునిసిపాలిటీకి

1940—41 [illegible] ఈ దినపత్రికలో [illegible] అఫీసులో, 19-2-40 తేది బహిరంగముగా వేలము వేయబడును. వేలము [illegible] వివరములు కోరువారు, 8—1—40 తేది [illegible] కవరులో [illegible] వివరమైన నోటీసులోనికు [illegible] చేయవచ్చును.

ఇజారాలు (ధరావతులతో)

1. మెయిన్ మార్కెటు, ఆదివారపేట మార్కెటు రు 300/-
2. కమోడాలు రు 20/-
3. కాట్టు స్టాండులు: రు 100/-
4. బస్ స్టాండులు: రు 200/-

ఏలూరు మునిసిపల్ ఆఫీసు. 15—1—1940 } కె. వెంకటాద్రి, కమీషనర్.

1940 క్రొత్త రకములు
రిస్టువాచ్ రు. 2-8-0

నవనాగరికులకు తగినవి. అందమైన స్విస్ లివర్ పరికరములు. సరియైన గంటలు చూపించును. 3 సం॥ గ్యారంటీ. నికెల్ నుంచినది లేక చదరం రు 2/8, మేలైనది రు 3/8, గోల్డెన్ రు 4/-, లేడీసుం రు 4/8, రెక్టాంగులర్ (బొమ్మలో ఉన్నమాదిరి) నికెల్ రు 7/8, గోల్డెన్ రు 8/8, 10½ సం॥ గ్యారంటీ గోల్డు గోల్డు రు 15/-, 15 జ్యాయల్సుగల నికెల్ రు 22/-, లేడిరిస్టువాచ్ రు 10/- పోస్టేజి ప్యాకింగు 10 అ.
RUBY WATCH Co.,
11, Upper Circular Road, CALCUTTA

తంజావురాంధ్రనాయకరాజ చరిత్ర
కురుగంటి సీతారామయ్యగారు రచించినది. తంజావూరును పరిపాలించిన ఆంధ్ర నాయకరాజుల చరిత్రోదంతములు సవిస్తరముగా వివరింపబడియున్నవి. అనేక చిత్రపటములతో సంకలితమై యున్నది. వల 1-0-0

జీర్ణవిజయనగర చరిత్ర
కురుగంటి ఈశ్వరదత్తుగారు రచించినది. కృష్ణదేవరాయల రాజధానియైన హంపీ విజయనగరముయొక్క ప్రాచీన వైభవమును కన్నులకు కట్టినట్లు వివరించుచున్న చారిత్రక గ్రంథము. అనేక చిత్రములతో సంకలితమైనది. వెల 1-0-0

ఆంధ్రగ్రంథమాల,
తపాలపెట్టె నం. 212, మద్రాసు.

రైలు బండ్లు వేళలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు		రాకడ వేళ		పోకడ వేళ
కలకత్తా మెయిలు	రా.	7 45	ఉ.	8 0
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ.	8 0	రా.	6 40
పూరీ ప్యాసింజరు	రా.	8 20	ఉ.	10 40
కావలి ప్యాసింజరు	రా.	12 40	రా.	2 50
బొంబాయి మెయిలు	రా.	3 [illegible]	ఉ.	5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 40	సా.	5 25
రాయచూరు ప్యాసింజరు	ఉ.	9 35	సా.	8 35
రేణిగుంట ప్యాసింజరు		—	ఉ.	9 45
రేణిగుంట ప్యాసింజరు		—	రా.	9 30
బెంగుళూరు మెయిలు	రా.	9 [illegible]	ఉ.	6 10
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ.	1 0	మ.	2 10
బెంగుళూరు ప్యాసింజరు	ఉ.	6 25	రా.	8 5
బెంగుళూరు ప్యాసింజరు	రా.	9 40	ఉ.	5 30
జోలార్పేట ప్యాసింజరు	మ.	12 50	మ.	2 0
కొట్పాడి ప్యాసింజరు	సా.	5 30	—	
అర్కోణం ప్యాసింజరు	సా.	6 25	—	

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా.	8 5	ఉ.	7 25
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	7 5	ఉ.	8 35

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా.	9 0	ఉ.	6 30
పెరంబూరు ప్యాసింజరు	ఉ.	7 30	రా.	7 5
కడలూరు ప్యాసింజరు	మ.	3 45	ఉ.	11 5
తిరువేంద్రం ఫాస్ట్ ప్యా॥	రా.	9 40	ఉ.	6 5
తిరుచినాపల్లి ఎక్స్‌ప్రె	రా.	10 15	ఉ.	—
తిరుచినాపల్లి ఫాస్ట్ ప్యా॥	—	—	మ.	2 55

(కార్డులైను మీదుగ)

తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా.	8 15	ఉ.	7 5
పనుమ్కోటి ఫాస్ట్ ప్యా॥	ఉ.	11 35	మ.	—
,, (నం 25) ,,		—	ఉ.	7 50

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కంజీవరం ప్యాసింజరు	ఉ.	6 17	ఉ.	9 1
,, ,,	మ.	1 30	సా.	1 38
,, ,,	సా.	5 56	రా.	8 44

ఆంధ్రదేశవార్తలు

చిత్తూరు

ఒక బాలుని దుర్మరణము

చిత్తూరు, జనవరి 14:—

చిత్తూరును చేరిన గ్రీన్సు పేటలోని యొక 14 సంవత్సరముల వయస్సుగల బాలుడు 9 తేదీన నెవరో చంపి యొక పాడుగుడిసెలో పారవేసిరి. 3 రోజులపిమ్మట దుర్వాసన గిల్గిందుకు నిరుసుబారుసువారు చూడగా, వారాబాలుని శవముండినది. అటుపై పోలీసువారు శవపరీక్ష చేసి నందున హత్యయని యేర్పడినది. దీనిని గూర్చి పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు.

విరేచన నౌషధమువల్ల మరణము

ఈయూరిలో మోటారుడ్రైవరు సుమారు 5 సంవత్సరములు వయస్సుగల చంద్రాయడను వాడు మంగళ స్త్రీనవదినుండి 11 తేదివాడు తన తమ్ముడైన కృష్ణస్వామి యనువానిచే తీసుకురాబడిన విరేచనౌషధమును పుచ్చుకొనినందువలన విరేచనము కాకపోవుటచే కడుపుబ్బి మరణించెను విరేచనమందే చావుకు కారణమని శవపంచాయితీదారు లెత్తిరి. కడుపులోనుండిన యౌషధమును మదరాసుకు పరిక్షార్థమై పంపబడియున్నది. (స్వ. వి)

కైకలూరు

తాలూకా ఇరిగేషన్ కాన్ఫరెన్సు

కైకలూరు, జనవరి 12:—

మామూలుగా ప్రతి సంవత్సరము జరిగే ఇరిగేషన్ కాన్ఫరెన్సు 11 వ తేదీ గురువారము మధ్యాహ్నము 2 గంటలనుండి కైకలూరుతాలూకా ఆఫీసులో జరిగినది. దానికి తాలూకాలోని చాలా గ్రామముల రైతులు శ్రీ కృష్ణా యీస్ట రన్ డివిజన్ ఎక్జిక్యూటీవు ఇంజనీరు కొత్తపరము, గుడివాడ సబ్ డివిజన్ ఆఫీసర్లు గుడివాడ డివిజన్ డిప్యూటీ కలెక్టరు, కైకలూరుతాలూకా తహశీలుదారు, సెక్షను ఆఫీసర్లు హాజరైరి. శ్రీ ఎక్జిక్యూటివు ఇంజనీరుగారు కొంతమంది రైతులయొద్దనుండి అర్జీలు తీసికొని వాని నన్నింటిని ఒక కాగితముమీద వ్రాసికొనిరి. తరువాత డ్రెయినేజి విషయమై ఏమైనా ప్రపోజల్సు అమలులో నున్నవా అని అడుగగా ఏమీ లేవనిరి. ఇంజనీరుగారు తరువాత కొన్ని ప్రశ్నలకు జవాబుగా ఇరిగేషను చానల్సులో సీపేజి తీయ అవసరము లేదనియు, డ్రెయినేజి చానల్సు మరమత్తు చేయబడుననియు, సూతనముగా ఇరవై ఫీట్ల ఎకరములు ఆయకట్టులో చేర్చబడుననియు, పోలాజు కాల్వ చివరగ్రామములకు నదిలో నీరు ఉన్నంతవరకు దాన్వాసానకు సరయిచేయబడుననియు చెప్పిరి. (ఒ. వి)

మచిలీపట్టణము

దొంగసారా పట్టుకొనుట

బందరు, జనవరి 13:—

కృష్ణాజిల్లాలో దొంగసారా కాచుచుండు ఒకటిగా ప్రసిద్ధి వెంకటపాలెము, నిచితాలూకాలోచేరిన వేములమడ గ్రామములో దొంగసారా కాచుచున్నారని తెలిసి బందరు ఎక్సైజు సర్కిల్ ఇన్ స్పెక్టరుగారైన శ్రీ యస్. ఏ. రాజగోపాలాచారిఅయ్యంగారును, బందరు పోలీసుసర్కిల్ ఇన్ స్పెక్టరుగారైన శ్రీ వై నరసింహారావు నాయుడుగారును కొంత పోలీసు సిబ్బందితో వేములమడ గ్రామమునకు నిన్నటిరోజున జల్లి గ్రామములోని 25 యిళ్లను పెదకగా మూడు గాలనుల కాపుసారా సీసాలలో పోసియున్న దానిని పట్టుకొనిరి. ఎక్సైజువారు కేసులు పెట్టిరి.

కోడిపందెములు, జూదములు

ఈరోజున పెడనగ్రామమందు కోడిపందెములు, జూదములు జరుగుచున్నవని తెలియుటతోడనే, బందరు సర్కిల్ పోలీసు ఇన్ స్పెక్టరుగారైన శ్రీ వై. నరసింహారావునాయుడుగారును నలుగురు సబుఇన్ స్పెక్టరులతోను, రెండు లారీల పోలీసుబందోబస్తుతో పెడనవెళ్లి. కోడిపందెములు జూదములలో పాల్గొనుచున్న 72 మందిని అరెస్టుచేసి, కోళ్లను, ద్రవ్యమును, పాదికలను పట్టుకొని బందరుకు తీసుకొనివచ్చిరి. (స్వ వి.)

మార్కాపురం

ధరల కంట్రోలు

సలహాసంఘ సమావేశము

మార్కాపురం, జనవరి 11:—

మార్కాపురం తాలూకా ధరల కంట్రోలు సలహా సంఘము 10 1-40 వ తేదీని స్థానిక రెవన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ వి. యం శివరాజు మొదలియార్ బి. యల్. గారి అధ్యక్షతన సమావేశమై యీ క్రింది తీర్మానములకు కనీసపు అమ్మకపుధరలను నిర్ణయించిరి:—

1 నెంబరు బియ్యం 72 పర్సుగల బస్తా 1 కి టోకుధర, చిల్లరధర రు 14-8 0

2 వ రకం బియ్యం 72 పర్సు గల బస్తా 1 కి టోకు వర రూ 12. చిల్లరధర 12-4 0.

జొన్నలు 72 పర్సు గల బస్తా 1 కి టోకు ధర, చిల్లర ధర రూ. 8. సజ్జలు 72 పర్సు గల బస్తా టోకు, చిల్లర ధర రూ 8-8-0. రాగులు 72 పర్సు గల బస్తా టోకు, చిల్లర ధర రూ 7-8-0 కొర్రలు 72 పర్సు గల బస్తా టోకు చిల్లర ధర రూ 5-8-0. పెసలు 72 పర్సు గల బస్తా టోకు, చిల్లర ధర రూ 11. కందులు 72 పర్సు గల బస్తా టోకు, చిల్లర ధర రూ 10. ఉలవలు 72 పర్సు గల బస్తా 1 కి టోకు, చిల్లర ధర రూ 10-8-0. మిరపకాయలు 1 వ రకం మణుకు 1 కి రు 1-0-0 మిరపకాయలు 2 వ రకం మణుకు 1 కి రు 0-8-0 బెల్లం మణుకు 1 కి (కంభిముడి) రు 2 8-0. చింతపండు 1 వ రకం మ 1 కి టోకు, చిల్లరధర రు 1-8-0, నువ్వులనూనె 1½ మణుకు గల డబ్బా 1 నె ౦ బ రు 10-8-0 నెయ్యి కిలో 1-కి (1-వ రకం) రు 1-8-0, కిరసనాయిల్ బాటిల్ రు 0-2-6.

పై నిర్ణయించిన ధరలకంటె ఎక్కువ అమ్మకూడదని వర్తకులకు ప్రకటన మూలమున హెచ్చరిక చేయబడినది. (స్వ వి)

రాంఘరుకాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలు

విశాఖపట్నం జిల్లానుండి

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, జనవరి 12.—

విశాఖపట్నము జిల్లా రాంఘరు కాంగ్రెసు మహాసభా ప్రతినిధుల ఎన్నికలకుగల 31 స్థానములలో యీదినమున నుదహరించిన 17 స్థానములకు నిల్చిన అభ్యర్థులు పోటీలేకుండ యెన్నుకోబడినటుల జిల్లా ఎన్నికోద్యోగి శ్రీ వి. జి. సుస్తాగారు ప్రకటించిరి.

విశాఖపట్టణం అవసరస్థానం: శ్రీ కొల్లూరు సూర్యనారాయణ సుస్తగారు, జనరలు: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, శృంగవరపుకోట తూర్పు: శ్రీ ప్రహరాజు సత్యనారాయణమూర్తిగారు, సర్వసిద్ధి (మధ్య): శ్రీ చింతలపాటి వెంకట సూర్యనారాయణరాజుగారు, భీమునిపట్నం తూర్పు: శ్రీ కరుణాకరం సుబ్బారావుగారు, సర్వసిద్ధి - పశ్చిమం - శ్రీ గెడ్డం పన్యాళి రావుగారు, శృంగవరపుకోట పశ్చిమ: శ్రీ తీగెల వెంకటరమణయ్యగారు, గజపతినగరం: శ్రీ దంతులూరి లక్ష్మీనరసింహరాజుగారు, బొబ్బిలి తూర్పు:—శ్రీ గుడిమెళ్ల వెంకటరామాచారి పడమర:—శ్రీ గోన సీతారామస్వామిగారు, పాలకొండ తూర్పు:—శ్రీ ఉరిటి అప్పారావుగారు, పడమర:—శ్రీ. పైడి నరసింహఅప్పారావుగారు, విజయనగరం తూర్పు:—శ్రీ. పూసపాటి మాధవవర్మగారు. పడమర:—శ్రీ పూసపాటి లక్ష్మీ నరసింహరాజుగారు, బొబ్బిలి మధ్యమ:—శ్రీ. కోటగిరి సీతారామస్వామిగారు, పాలకొండ, మధ్యమ:—శ్రీ. చిన్నకోట జగన్నాథస్తగారు, భీమునిపట్నము పడమర:—శ్రీ. కసిరెడ్డి పాపయ్యగారు.

నెల్లూరు జిల్లానుండి

నెల్లూరు, జనవరి 13:—

నెల్లూరుజిల్లా కాంగ్రెసు నుండి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినట్లు ఎన్నికాధికారి శ్రీలేపూరు సుబ్బరామి రెడ్డిగారు ప్రకటించిరి.

ఉదయగిరి తాలూకాకు గణపం బాలకృష్ణారెడ్డి, ఆత్మకూరు వంగల్లు, కోదండరామిరెడ్డి, కొండ పి. కె. యల్. నారాయణరావు, పొదలి పింగళి వెంకట సుబ్బయ్య, కావలి రావి, ఆదిశేషయ్య, రాపూరు తిక్కవరపు రామిరెడ్డి, యిందూరుపేట లేబూరు సుబ్బరామిరెడ్డి, కోవూరు జనరల్ బసవారెడ్డి, శంకరయ్యగార్లు. (స్వ. వి.)

కడపజిల్లా కాంగ్రెసు సంఘము

కడప, జనవరి 13:—

పుతివెంటుల తాలూకానుండి అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధిస్థానములో రెండింటికి (1) శ్రీ వాగారి నాగిరెడ్డి, (2) శ్రీ పి. శ్రీనివాస మొదలియార్ గార్లు పోటీలేక ఎన్నుకొనబడిరి. అని ఎన్నికోద్యోగి కేతు వెంకట రెడ్డిగారు తెలుపుచున్నారు

శ్రీమతి రామనుబమ్మగారు రాయచోటి శిద్ధనటము నియోజకవర్గములనుండి తమ నామినేషనును ఉపసంహరించుకొనిరి.

కీ॥ శే॥ కళాప్రపూర్ణ వేదం వెంకట్రాయశాస్త్రిగారి వర్ధంతి

నెల్లూరు, జనవరి 12:—

నెల్లూరు వర్ధమాన సమాజం (ప్రోగ్రసివు యూనియను) వారు నిన్న (11-1-40) సాయంత్రం ఘం. 5 లకు శ్రీయుత అష్టకాల సుబ్రహ్మణ్యం బి ఎ. బి. యల్. గారి అధిపత్యమున పురమందిరమున వైవర్ధంతి జర్గినది. ప్రార్థనానంతరము గత సంవత్సరం రిపోర్టును సెక్రటరి శ్రీయుత సుంకరం వెంకటసుబ్బరామయ్యగారుచదివిరి. శ్రీయుతులు కందుకూరు వీరబసవరాజుగారున్న, చీపల వెంక బ్రహ్మణయ్యగారున్న తెలుగులోనున్న సంస్కృతములోను పద్యములు పఠించిరి. మద్రాసు యూనివర్సిటీ తెలుగు రీడరు శ్రీయుత కోరాడ రామకృష్ణయ్య యం. ఏ. గారు సదరు శాస్త్రిగారిజీవితమునుగురించిన్ని, వారుచేసిన గ్రంథములనుగురించిన్ని, నాటకములు వగైరాలనుగురించిన్ని గంటకుపైగా అద్భుతముగా ఉపన్యసించుచు విపులముగా ప్రజలకు తెలియపరచిరి. అవల ఏటూరు వాస్తవ్యులు భావరాజు వెంకటసుబ్బరావు పంతులు యం. ఏ. గారు శాస్త్రిగారి గురించిన్ని, వారు చేసినగ్రంథములను నాటకముల నుగురించిన్ని వుపన్యసించిరి. అధ్యక్షుని తొలి పలుకులతోను, అంత్యోపన్యాస కందనసమర్పణలతో సభముగిసెను. (స్వ. వి.)

బస్తా టోకు, చిల్లర ధర రూ 11. కందులు 72 పర్సు గల బస్తా టోకు, చిల్లర ధర రూ 10. ఉలవలు 72 పర్సు గల బస్తా 1 కి టోకు, చిల్లర ధర రూ 10-8-0. మిరపకాయలు 1 వ రకం మణుకు 1 కి రు 1-0-0 మిరపకాయలు 2 వ రకం మణుకు 1 కి రు 0-8-0 బెల్లం మణుకు 1 కి (కంభిముడి) రు 2 8-0. చింతపండు 1 వ రకం మ 1 కి టోకు, చిల్లరధర రు 1-8-0, నువ్వులనూనె 1½ మణుకు గల డబ్బా 1 నె ౦ బ రు 10-8-0 నెయ్యి కిలో 1-కి (1-వ రకం) రు 1-8-0, కిరసనాయిల్ బాటిల్ రు 0-2-6.

పై నిర్ణయించిన ధరలకంటె ఎక్కువ అమ్మకూడదని వర్తకులకు ప్రకటన మూలమున హెచ్చరిక చేయబడినది. (స్వ వి)

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘము

ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘ కార్యనిర్వాహక వర్గం యీనెల 9 వ తీయీఖలో కే. సోమయ్యగారి అధ్యక్షతను కలసికొని విద్యార్థులంతా 26 తేదీ స్వాతంత్ర్య ప్రమాణము గావించి సభలు ఊరేగింపులు జరుపవలెనని తీర్మానించిరి.

1929 లో లాహోరులో అంగీకరింపబడిన తీర్మానం యిప్పుడు చూచుట అక్రమమనియు, నిర్మాణ కార్యక్రమాన్ని సూచించే బుద్ధరు పవరణను స్వాతంత్ర్యముకొఱకు పాటుపడే అందరికి అవసరములేదనియు, అభిప్రాయపడుచు ఆసవరణ తీసివేయుమని వర్కింగుకమిటీవారిని కోరుచు మరొకతీర్మానం చేసిరి

ఆంధ్రరాష్ట్రములోని పల్లెలలో వేసంకలంలు పయోజన విద్యాప్రచారం సల్పుటకు బెజవాడ, కాకినాడలలో రెండు కాంపులు స్థాపించి సుమారు 200 మంది విద్యార్థి వాలంటీర్లను తర్ఫీదు నిచ్చి వారిని పల్లెలకు పంపు నిమిత్తం ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘంవారు ప్రధాన కార్యదర్శి, పి. యస్. శర్మగార్ని జనరల్ ఆర్గనైజరుగాను, శ్రీ యెల్లమల్లి నరసింహరావు, మేకా పట్టాభిరామయ్య గార్లను రెండు కేంద్రములకు కన్వీనర్లుగాను నియమించుచు మరో తీర్మానం కలదు. ఇంకను కొన్ని తీర్మానములు చేయబడెను. (ఒ. వి)

కొవ్వూరుతాలూకా ఆయుర్వేద వైద్యసంఘములు

నిడదవోలు, జనవరి 13:—

10 తేదీన నిడదవోలు రాణాబంగాళాలో ఆయుర్వేదోపాధ్యాయ వైద్యశాస్త్రి శ్రీమాన్ ప్రతివాది భయంకర వెంకటాచార్యులుగారి అధ్యక్షతను పాలకవర్గము యెన్నుకొనబడి కొన్ని తీర్మానములు చేయబడెను

అధ్యక్షులు:— డా॥ అజ్జరపు సూర్యనారాయణేశ్వరరావుగారు.

కార్యదర్శి:— డా॥ బృందావనం వెంకటాచార్యులుగారు.

సహాయ కార్యదర్శి.—శ్రీఆయుర్వేద విశారద ఘాలిపాళ విశ్వనాథశర్మగారు.

కోశాధికారి:— రాజవైద్య నక్కా అప్పలనరసింహాచార్యులుగారు. మరి అయిదు గురు కార్యనిర్వాహక సభ్యులు.

తీర్మానములు

1. ఆసవారిష్టముల నిర్బంధవిధానమును తగ్గించి మద్యపానవిరోధచట్టమునుండి తొలగించు మని కాంగ్రెసువారుచేసిన వాగ్దానము ప్రకారము ప్రస్తుత ప్రభుత్వమువారు వెంటనే ఆసవారిష్టముల నిర్బంధ విధానమును రద్దుపరచి ప్రచురించుట కీసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

2. సెంట్రలు బోర్డు ఎలక్షను సందర్భమున యిదివరలో ఏర్పరుపబడిన పార్లమెంటరీ బోర్డు సక్రమమయినది కానందున సమస్తసంఘాభి ప్రాయానుసారముగా తిరిగి పార్లమెంటరీబోర్డు ఏర్పరచుటకు ఈ సభవారు ఆంధ్ర ఆయుర్వేదవైద్యసంఘాలను కోరుచున్నారు.

3. వైద్యులు రిజిష్టరు చేయించుకొనుటలో నిఖిల భారతఆయుర్వేద మహామండలి పట్టభద్రులకు కొలనియమము తొలగించుటకు ప్రభుత్వమువారిని ఇండియన్ మెడిసన్ సెంట్రల్ బోర్డు ప్రెసిడెంటువారిని ఈ సభవారు కోరుచున్నారు.

4. ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ బోర్డు ఎన్నికలలో ప్రత్యేక నియోజకవర్గపు విధానము వెంటనే రద్దుచేసి సంయుక్త నియోజకవర్గముల నేర్పరుపవలయునని ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

5. ఇండియన్ మెడిసిన్ ఎన్నికలలో నామినేషనులు రద్దుపరచి ఎన్నికల కొసంగవలసినదిగా ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

5 ఓటర్లకను పోస్టు కర్చులు ప్రభుత్వమే భరించి దేశీయవైద్యులపై గల ఈభారము తగ్గించి వైద్యులెల్లరు ఓట్లు పంపుకొనుటకు తగిన వీలు కల్గించుటకు ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు. 7. ఆంధ్రరాష్ట్రము వెంటనే లభించినగాని దేశీయ వైద్యమునకు సహాయం కలగదుగాన వెంటనే ఆంధ్ర రాష్ట్రం వేరుచేసి దయచేయుటకు ఈసభవారు ప్రభుత్వం వారిని కోరుచున్నారు.

8. వైద్యులెల్లరును సిద్ధరుపే పరించవలసినదిగా వైద్య సోదరులను యీసభవారు కోరుచున్నారు. (ఒ. వి)

కాలేరు పంచాయతీబోర్డు

రామచంద్రపురం, జనవరి 13:—

కాలేరు పంచాయతీబోర్డు ఎన్నికలు 1939వ సం॥ నవంబరు తొలలో 1938వసం॥రపు ఎన్నికజాబితాలప్రకారం జరుగవలసియుండి, కొన్ని అసంబద్ధములచేత యిప్పటివరకు ఎన్నికలు నిలుపుదల చేయబడెను. లోగడ 12 డిశంబరు 1939వ సం॥న ప్రభుత్వంవారిచే ప్రచురింపబడిన ఎన్నికపట్టీలప్రకారం ఎన్నికజరిపించవలసినదిగా శ్రీయుతులు వి. చిట్యాన్నపంతులు ఎడ్వకేటుగారున్న, 1939వ సంవత్సరంలో పోస్టుపోను అయిన ఎన్నికలుఅన్నియును 1938వసంవత్సరపు ఎన్నికపట్టీలప్రకారం జరిపించవలసినదిగానున్న, 'ఎన్నిక' అనుమాటకు నిర్వచనంచేసి శ్రీయుతులు వట్టిపూటి ఆదినారాయణ (పూర్మపురం, రామచంద్రపురంతాలూకా, తూర్పుగోదావరి) చౌదరి శ్రీ గౌ॥ మదరాసుప్రభుత్వ స్థానిక స్వపరిపాలనాశాఖా ఎడ్వయిజరుగారి ఎదుటనున్న, వారి శాఖలకు ఎదుటనున్న విన్నవించగా కాలేరుపంచాయతీబోర్డు ఎన్నికలు 1938వసంవత్సరపు ఎన్నికజాబితాలతో జరుపవలసినదిగా శ్రీ మదరాసు ప్రభుత్వంవారు యిన్స్పెక్టర్ ఆఫ్ లోకల్ బోర్డ్సువారికి ఉత్తరవులు జారీచేసెను. (ఒ.వి.)

బేరారు రాజకీయ మహాసభ

సర్దార్ పటేలుగారి ఉద్బోధము

యోట్మాల్, జనవరి 15:—

నాల్గవ బేరారు రాజకీయ మహాసభ లోంబాయి మంత్రి బాలగంగాధర ఖేరుగారి అధ్యక్షతను నిన్న సాయంత్రము ప్రారంభమయ్యెను. నిన్న ఉదయము యిచ్చటికి దయచేసిన శ్రీసర్దారు వల్లభభాయ్ పటేలుగారు ప్రధాన పురవీధులలో నూరేగింపబడిరి. సభలో దాదాపు 2'0 మంది ప్రతినిధులును, 8వేల ప్రేక్షకులు నుండిరి. వేదికపై ఎమ్. ఎస్. ఆనీ. గౌ. సి. పి. బిదూనీ, మ. రా. మాజీ మంత్రి గోక్లేగార లుండిరి.

సర్దార్ పటేలు

సర్దార్ పటేలుగారు సభ నుపక్రమించుచు దేశమునందలి రాజకీయ స్థితిగతులను సింహావలోకనము గావించిరి. స్వాతంత్ర్యస్థానమునకు కాంగ్రెసు కార్యక్రమ మొక్కటే ఉపాయమని ఆయన చెప్పెను. కాంగ్రెసులో సేజాతి వారైనను, ఏ మతమువారైనను, ఏ వర్గమువారైనను చేరవచ్చునని ఆయన చెప్పెను. జనవరి 26 తారీఖున త్రివర్ణపతాకమును తానగైకొనునని ఆనీగారు గావించి యుండిన ప్రకటనము విషయమై ప్రస్తావించుచు వర్కింగుకమిటీవారి తీర్మానమును ఆనీగారును, తదితరులును శిరసావహింపవలసిన దని సర్దారు కోరెను ఆనీగారు రాట్నమును త్రిప్పవేర్పు మహాత్ముని యండనుండెనని ప్రకటింపవలెనని ఆయన కోరెను.

బి. జి. ఖేరుగారు

కాంగ్రెసు కార్యక్రమము ఆర్థికచిక్కులను తొలగించుట మాత్రమేగాక మత సామరస్యము గూడ యేర్పరుచునని యు, అందరు కాంగ్రెసు కార్యక్రమమును అమలు చేయవలెననియు అధ్యక్షోపన్యాసములో బి. జి. ఖేరుగారు చెప్పిరి. దేశమునందలి రాజకీయ స్థితిగతులను ఆయన దీర్ఘముగా సింహావలోకనము గావించి వర్కింగుకమిటీవారి నిర్ణయమే ఉత్తమమైనదని చెప్పెను.

యోట్మార్ మునిసిపాలిటీవారును, జిల్లాకౌన్సిలువారును సర్దార్ పటేలు, ఖేరుగారలకు ఆహ్వానపత్రములను సమర్పించిరి. (ఆ. ప్రె)

శ్రీ ఆదివెలమ శ్రేయోభివర్ధనీ సంఘ రజతోత్సవము

శ్రీ ఆదివెలను శ్రేయోభివర్ధనీ సంఘము యొక్క రజతోత్సవము బెజవాడలో లేటు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి భవనమునందు జనవరి 20 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలనుండి మహారాజశ్రీ రావుబహదూరు ఆనరబుల్ న్యాయమూర్తి పాకల వేంకటరమణరావు నాయుడుగారి అధిపత్యముక్రింద జరుపబడును. గాన బంధుజాలమువారందరు దయచేసి యీ కార్యమును నిర్విఘ్నముగా జరిపించగోరుచున్నాము. ఈ క్రింది విషయములు సభలో చర్చింపబడును.

1. సంఘాభివృద్ధికి చేయదగినపని, 2. వరకట్న నిషేధము, 3. వివాహ విషయములు, 4. స్త్రీ విద్య, 5. వృత్తి విద్యలు, 6. వెలమలందరు ఏకమగుట, 7. ఆది వెలమ పత్రిక, 8. బంధుజాలమువారి శ్రేయస్సుకు సంబంధించిన ఇతర విషయములు.

ఈ విషయములను సభలో ప్రస్తావింపదలచిన వారు తదంశములు, ఉపపాదింపదలచిన తీర్మానములు జనవరి 18 వ తేదీలోపుగా శ్రీకార్యదర్శి కనకపల్లి హనుమంతరావు గారికి (గుంటూరు) తెలియజేయ ప్రార్థితులు.

కొప్పిసెట్టి రామారావు,
కోకా వేంకటేశ్వరరావు.
సెక్రటరీలు.

పిఠాపురి సెట్టి పార్థసారథి,
ఆహ్వాన సంఘాధ్యక్షులు.

* * *

శ్రీ ఆదివెలమ శ్రేయోభివర్ధనీ సంఘము యొక్క మహాసభ 1940 సం॥రం జనవరి 20 వ తేదీ శనివారము ఉదయం 8 గంటలకు బెజవాడలో లేటు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి భవనమందు జరుపబడునుగాన మెంబర్లందరు దయచేయ ప్రార్థితులు.

జనవరి 20 వ తేదీ మధ్యాహ్నము 2 గంటల నుండి సంఘరజతోత్సవము మహారాజశ్రీ రావు బహదూర్ హావర్గియల్ పాకల వేంకటరమణరావు నాయుడుగారి ఆధిపత్యముక్రింద జరుపబడును గాన తాము దయచేయ ప్రార్థితులు.

కనకపల్లి హనుమంతరావు,
కార్యదర్శి అండ్ కోశాధ్యక్షుడు.
కోకా రంగబ్రహ్మరావు,
సహాయకార్యదర్శి.

రాజప్రతినిధి దంపతులు బరోడావెళ్లుట

మహారాణీగారు లిన్‌లిత్‌గోప్రభ్వీగారిని సందర్శించుట

బరోడా, జనవరి 15:—

రాజప్రతినిధి దంపతులు యీరాత్రి ఉదయం 9 గంటలకు స్పెషలు ట్రైయినులో బరోడా రైలుస్టేషనుకు వచ్చారు. ఈ రైలుస్టేషను కట్టబడి 82 యేళ్లయింది. ఇప్పుడు వీరి రాకనిమిత్తం యీస్టేషనును మళ్లీ రంగులువేయించి అలంకారం చేయించారు. రాజప్రతినిధి గారికుమారైలు జానుహెలావుప్రభ్వీ, డోరను హోప్రభ్వీగార్లు మొదట ట్రైయినులోనుంచి ప్లాటుఫారంమీదకు దిగారు తరువాత లినులిత్‌గో ప్రభువుగారున్నూ ప్రభ్వీగారున్ను దిగారు. గయకోవారు మహారాజా, యువరాజు, సలహాదారు సర్ చేట్రాం దుర్గాన్సీ, దివాను సర్ టి. వి. కృష్ణమాచారి, గార్లున్నూ ఉన్నతోద్యోగులున్నూ రాజప్రతినిధి దంపతులకు స్వాగత మియ్యడానికి రైలుస్టేషనుకు వచ్చారు. రెసిడెంటు మహారాజుగారికిన్నీ రాజప్రతినిధికిన్నీ పరిచయమును కలిగించాడు. తరువాత రాజప్రతినిధి తన కుమారైలను తనసన్నిహితవుద్యోగులను మహారాజుగారికి ఎరుకపరిచాడు. అక్కడకు మహారాజుగారిసేవయున్ను బాండుమేళమున్నూ వచ్చియున్నందున రాజప్రతినిధి వారిని చూచాడు. వారు వందనము చేశారు.

రైలుస్టేషను ఆవరణలో మహారాజుగారి ఆశ్వికపదాతి దళాలవారు బారులుతీరి నిలచివున్నారు. ఆరు యేనుగలమీద బంగారు జరీబట్టలను కప్పి వాటిమీద వెండి బంగారు హౌదాలను అమర్చి అక్కడికి తీసుకొనివచ్చారు. నెమలి ఫించాల జీనులుగల గుర్రాలను తీసుకొనివచ్చారు. ఇంకొక ప్రక్కను మేలిమిబంగారంతో చేయబడిన నిండుసైజు ఫిరంగివుంచారు.

అక్కడ మహారాజుగారి బంగారపు గుర్రబ్బండి సిద్ధంగా వుంది. దానికి మిక్కిలి శ్రేష్ఠమైన ఆరుగుర్రాలను కట్టారు. ఆరుగుర్రాలమీద బంగారపుబట్టలను కప్పారు. రాజప్రతినిధి, మహారాజు, రాజప్రతినిధి సైనిక కార్యదర్శి, వక అంగరక్షకుడు వీరు నలుగురూ కూర్చున్నారు. మరి వక గుర్రబ్బండిలో లినులిత్‌గో ప్రభ్వీ, రెసిడెంటు, రాజప్రతినిధి సర్జను, ఇద్దరు అంగరక్షకులు వీరు కూర్చున్నారు వీటి తరువాత మరి నాలుగు గుర్రబ్బళ్లలో తక్కినవారందరు కూర్చున్నారు. ఈబళ్లకు ముందుగా మహారాజుగారి యీలేల దళమున్నూ ఆశ్వికదళమున్నూ నడిచాయి. ఈ వూరేగింపు ఆరు మైళ్లదూరం సాగింది. దారిపొడుగునా తోరణాలు పతాకాలు మొదలైనవాటిని కట్టారు. దారి కిరుప్రక్కలా పదాతులూ ఆశ్వికులు వరుసలు తీరి నిలబడివున్నారు. వూరేగింపు నగరం పొరిమేరకు చేరిన తరువాత ముఖ్యులైనవారు మోటారుకారులలో ప్రయాణం సాగించారు. ఉదయం 10 గంటకు వీరందరూ మార్కాపుర రాజభవనమును చేరారు, దాని చుట్టూ దివ్యమైన వుద్యానవనం వుంది. రాజప్రతినిధి దంపతులు అక్కడికి రాగానే రాజపుత్ర సైనికదళంవారు సాల్యూటుచేశారు. లినులిత్‌గో ప్రభువు రాజప్రతినిధిగా యిండియావచ్చిన తరువాత బరోడా రావడం యిదే మొదటిసారి వీరు మార్కాపుర రాజభవనానికి రాగానే మహారాజుగారిముఖ్యోద్యోగులు నలుగురు వచ్చి రాజప్రతినిధి యోగక్షేమమును విచారించారు.

తరువాత మహారాణీగారున్నూ మహారాజకుమారీ మృణాలినీదేవిగారున్నూ దివాను కృష్ణమాచారి సతీమణీగారున్ను వచ్చి 15 నిముషాల సేపు లినులిత్‌గో ప్రభ్వీగారితో మాట్లాడారు.

తరువాత యీ రాజభవనంలో దర్బారు హాలులో గొప్ప వుత్సవం జరిగింది. దర్బారుహాలును చాలా బాగా అలంకరించారు. మహారాజు రెసిడెంటు సంస్థానం వున్నతోద్యోగులు మొదలైన వారంతా అక్కడికివచ్చారు రాజప్రతినిధి దర్బారు హాలులో వారికి స్వాగతమిచ్చాడు. మహారాజు, మంత్రులు, దర్బారీలు మొదలైనవారు తమ తమ దర్జాల ననుసరించి వకరి తరువాత వకరు రాజప్రతినిధి ఎదుట వంగి నమస్కరించారు. ఒక్కొక్కరు 5 బంగారు మొహిరీలను నజరుగా రాజప్రతినిధికి సమర్పించారు. ఆమొహిరీలను రాజప్రతినిధి చేతితో తాకి యిచ్చివేశాడు. తరువాత మహారాజుగారు మొదలైన వారందరూ వెళ్లారు.

ఆటుతరువాత లక్ష్మీ విలాస రాజమందిరంలో దర్బారు జరిగింది. అక్కడికి రాజప్రతినిధి వచ్చాడు. అక్కడ మళ్లీ పైతెలుపబడిన వారందరూ రాజప్రతినిధికి నజరులను సమర్పించారు. మహారాజుగారు రాజప్రతినిధి మెడలో పూలదండను వేశారు. చేతికి పూలసత్తి నిచ్చారు. అత్తరు సన్నీరు మొదలైనవాటిని చల్లి చందన తాంబూలాదులనిచ్చి సత్కరించారు.

లినులిత్‌గో ప్రభ్వీగారున్ను కుమారైలున్ను కూడా వచ్చారు. మహారాణీగారున్ను వీరందరున్ను కలసి దర్బారుహాలులో వకగాలరీలో కూర్చొని దర్బారు వైభవమును చూశారు.

మధ్యాహ్నం మిక్కిలి గొప్పతోటవిందు జరిగింది. 400 మంది ప్రముఖులు విందుకువచ్చారు. ఆతోటనంతా బాగా అలంకరించారు మహారాజుగారి బాండుమేళంవారు బాండువాయించారు.

రాజప్రతినిధి ముఖ్యంగా కోరినందున రాకపోకల సమయాలలో ఫిరంగులను కాల్పడం, రాత్రి దీపాలంకారాలు, బాణసంచాను కాల్పడం, ఏనుగులపందాలు, సింగలపందాలు, మొదలైనవాటినన్నీ మానేశారు. రాత్రి 8½ గంటలకు మకరపుర రాజమందిరంలో గొప్పవిందు జరిగింది. (ఆ. ప్రె.)

ఇండియాలో యూరోపియనులు

మిలిటరీదృష్టిరీత్యా వర్గములు

(ఆ. ప్రె.)

న్యూఢిల్లీ, జనవరి 15:—

ఇండియాలోనున్న యూరోపియను మనుష్యబల వర్గీకరణము పూర్తియైనది. 16-50 ఏండ్ల మధ్యనున్న అందరు బ్రిటిషు మగవారు రిజిస్టరు కాబడిరి తొలుత ప్రభుత్వ ఆర్డినాన్సు ప్రకారము తీసుకొన్న లెక్కలాగ, తర్వాత ఐచ్ఛికముగా తీసుకొన్నప్రకారము వర్తకవ్యాపారములనుండి తీసివేసుకొనగల యూరోపియనుల లెక్క తయారుచేయబడినది. వారిని నాలుగు వర్గములుగా విభజించారు:—(ఏ) ప్రధానమైనవారు. (బి) వారిని వ్యాపారంలోనే ఉంచుట ముఖ్యము. (సి) వారిని ఉంచితే మంచిది. (డి) వారిని వ్యాపారమునుండి వదలిపెట్ట వీలగును. ఆసే శాఖలుగా విభజింపబడిరి. ఈలెక్క జనవరి 14 న ముగిసినది.

ఇప్పుడు ఐచ్ఛికముగా మిలిటరీ తరిగీకువందు వారి, అందగలవారి సంఖ్య 1300 కు మించదు.

తరువాత మహారాణీగారున్నూ మహారాజకుమారీ మృణాలినీదేవిగారున్నూ దివాను కృష్ణమాచారి సతీమణీగారున్ను వచ్చి 15 నిముషాల సేపు లినులిత్‌గో ప్రభ్వీగారితో మాట్లాడారు.

తరువాత యీ రాజభవనంలో దర్బారు హాలులో గొప్ప వుత్సవం జరిగింది. దర్బారుహాలును చాలా బాగా అలంకరించారు. మహారాజు రెసిడెంటు సంస్థానం వున్నతోద్యోగులు మొదలైన వారంతా అక్కడికివచ్చారు రాజప్రతినిధి దర్బారు హాలులో వారికి స్వాగతమిచ్చాడు. మహారాజు, మంత్రులు, దర్బారీలు మొదలైనవారు తమ తమ దర్జాల ననుసరించి వకరి తరువాత వకరు రాజప్రతినిధి ఎదుట వంగి నమస్కరించారు

ప్రపంచాభిప్రాయమును బట్టి నడువవలెను

మహాత్మునికిని ఆంగ్లరిపోర్టరుకును సంభాషణము

ప్రజాపరిషత్తును గోరుటకు కారణము

'దేశములో నిదివరకే విషమస్థితి నేర్పడియున్నది. ఈ స్థితి తీవ్రరూపము దాల్చుచున్నది కావున ప్రజాప్రతినిధులని చెప్పదగిన కొందరిని నియోజించి వారిచేత భారతరాజ్యాంగ విధానమును తయారుచేయించగూడదా?' అని మొన్న గాంధిమహాత్ముని వద్దకు వచ్చిన ఆంగ్లపత్రికా ప్రతినిధి యొకడనెను.

గాంధిజీ:-నిజమైనప్రజాప్రతినిధులనుటయు, ఆ ప్రజాప్రతినిధులను నియోజించుటయు విరుద్ధ విషయములు ఇట్టివారు నియోజించినవారి ప్రతినిధులుగా నుందురు. ఈ సందర్భమున నియోజించువాడు రాజప్రతినిధియే. ఇట్టి సమూహములు ప్రజాప్రతినిధులని చెప్పుట కెట్లు వీలనుము? కొద్ది మంది ప్రజాప్రతినిధులను నియమింపవలెనని మీ యాద్దేశ్యమైనచో నేను ఒక్క ప్రతినిధినే అంగీకరింతును. అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షుడెన్నుకొనబడినట్లు ప్రజల వోటువలన నెన్నుకొనబడుచో జిన్నా సాహెబైనను నాకు యిష్టమే.

ప్రతికాప్రతినిధి:— నిజముగా నది మీకు యిష్టమేనా?

గాంధిజీ:— ఎంతో కిష్టము కాగూడదు? ఈ రోజులలో ప్రజాప్రతినిధిపద్ధతియందు నాకంటె యెక్కువనమ్మకముగలవాడు మరియొకడులేడు. నా విశ్వాసము అహింసపై నాధారపడియుండుటచేత మానవస్వభావమునందు నాకు సంపూర్ణమగు నమ్మకము కలదు.

రిపోర్టరు:— మైనారిటీలు ప్రజాప్రతినిధిపరిషత్తుకు ప్రతికూలముగా నున్నప్పుడు ఇట్టి ప్రాతినిధ్యము కావలెనని మీరనుచో నెవ్వరైన అంగీకరింతురా?

గాంధిజీ:—సరియైనదానిని నాక్షేపించువాడు తప్పుచేసినవాడగును. ఇతర దేశములను పరిపాలించుట మాని తమక్రిందివారిని స్వతంత్రులుగాజేయుటకు ఆంగ్లేయులిచ్ఛగించుచున్నారను నమ్మకము బ్రిటిష్ రాజనీతిజ్ఞుల మాటలవలన నేర్పడినది. ఈమాట యెంతవరకు నిజమో కాంగ్రెసువారు పరీక్షింపదలచిరి. కావున భారతదేశమున కేమికావలెను, ఏమి అక్కరలేదు, అనుదానితో ప్రమేయములేకుండ ఆంగ్లప్రభుత్వమువారు ప్రత్యుత్తర మొసంగవలెను. ఈప్రత్యుత్తర మెవ్వరి కొసంగవలెను ప్రశ్న యుదయించుచున్నది. దేశములో తిరుగుబాటు జరిగినప్పుడు అధికారము తిరుగుబాటు చేసినవారికి సంక్రమింపజేయవలెను. కాని యిచ్చట తిరుగుబాటు లేదు. కాంగ్రెసు ముఖ్య సంస్థ. దేశములో నితర సంస్థలుగూడను ఇవి గనుక అధికారము కాంగ్రెసు సంక్రమింపజేయ వీలులేదని నేను అంగీకరింతును. తాను చేసిన ప్రకటనలను ఆమలు చేయుటయే నిజముగా బ్రిటిషువారిఅభిప్రాయమైనచో ప్రజాప్రతినిధులతో గూడినప్రజాప్రతినిధిపరిషత్తును సమావేశపరచి పదరు పరిషత్తు నిర్ణయించిన రాజ్యాంగ విధానమును అమలుపరుపవలెను. మైనారిటీల ప్రతినిధులు మైనారిటీల రక్షణమునకై కట్టుదిట్టములు చేతురు. ఈ ప్రతినిధులు గూడ ఆర్థిక సంఖ్యాకులకు అంగీకారమగు రాజ్యాంగ విధానమును తయారుచేయజాలక పోవచ్చును. ఐనను ఆంగ్లేయులు తమ సదుద్దేశ్యమును ప్రకటించినవారగుదురు. క్రమముగా నెన్నుకొనబడిన ప్రజాప్రతినిధి పరిషత్తు అమలుచేయబడిన రాజ్యాంగవిధానమును తారుమారుచేయగలుగునని యే నా అభిప్రాయము.

పత్రికాప్రతినిధి:—ప్రజలందరిఅభిప్రాయము కనుగొన్నమీదట ప్రజాప్రతినిధి పరిషత్తు ప్రజల కిష్టములేదని తేలినచో మీరు ప్రజల నిర్ణయము నంగీకరింతురా?

గాంధిజీ:—నేను అంగీకరించి తీరవలెను.

పత్రికాప్రతినిధి:- నియోజితసభ్యులచే ప్రజామోదము బడసినస్కీము తయారు చేయబడుచో మీరు దాని నంగీకరింతురా, లేక వారు నియోజింపబడినవారనుకారణమున నిరాకరింతురా?

గాంధిజీ:-నేను అంగీకరించుట లేక నిరాకరించుట అనుమాటకు అర్థములేదు. క్రమముగా నెన్నుకొనబడినవారు రాజ్యాంగ విధానమును తయారుచేయనప్పుడే అది చెల్లదనును. అది ప్రస్తుత ప్రభుత్వస్థానమును లేదా వారిచే నియోజింపబడిన వారి స్థానమును నాక్రమించును.

పత్రికా ప్రతినిధి:- నియోజితులను వారిచే ప్రజాప్రతినిధి ప్రభుత్వము చేపూరు ననుకొనుడు. మీరు దానిని నిరాకరింతురా? నియోజించు పద్ధతి యెట్లిదిగానుండునో చూడరాదా?

గాంధిజీ: నియోజనపద్ధతి నా కిష్టములేదు అందరికిని అది సంతృప్తిపరుపజాలదు. ఎన్నికలే అందరికిని తృప్తికలిగింపగలదు. కాంగ్రెసువారు ప్రజాప్రతినిధులని యంతచెప్పనవా రాగు 80 కోట్ల ప్రజలలో 30 లక్షలమంది ప్రతినిధులు మాత్రమే. కావున కాంగ్రెసు దేశమంతటి ప్రతినిధి కాదని ఇంకియొకరు చెప్పిన, తప్పుపడరు కావున అందరు ప్రజలవద్దకు వెళ్లి వారిచే ఎన్నుకొనబడవలసినది కాంగ్రెసువారు కోరుచున్నారు. సంస్థానాధిపతులు, బిరోపియులు ఏట్లు చేయవచ్చును. వారు వెళ్లనిచో తిప్పివేతురే?

పత్రికాప్రతినిధి: భారతదేశమునకు ప్రజాప్రతినిధి ప్రభుత్వము లభించినప్పుడు దానిలో సంస్థానాధిపతుల కెట్టి స్థాన మొసంగుదురు గాంధిజీ: వారికి తమ ప్రజలక్షేమము చూచు పనియిత్తును. రాజులకుగల హక్కులు సంస్థానాధిపతులకుండును. సంస్థానాధిపతులు ఆంగ్లరాజు సామంతులేగదా? ఆంగ్లేతరులకంటె వీరు కొప్పవారెట్లనుదురు. ఆంగ్లరాజు ఒకమనుష్యునికి ఉరిశిక్ష విధింపజాలడు. న్యాయాధికారుల ద్వారా ఆయన యిట్టి శిక్షవిధింపదనును. ఆంగ్లరాజు ఒక పొరుడు ప్రగుణ పొరుడుకావచ్చును. రాజరికమే యుండవలసినచో ఆంగ్లదేశమునందలి రాజరికము నాకుయిష్టము. తమకెట్టి రాజ్యాంగము కావలెనో సంస్థాన ప్రజలలేల నిర్ణయించుకొనరాదు? సంస్థానముల న్యాయస్థానములు భారతదేశముయొక్క హైకోర్టుకు లోబడియుండవలెనని యిదివరకె నేను చెప్పియుంటిని.

పత్రికాప్రతినిధి:- ఆంగ్లదేశమునందలి ప్రజాప్రతినిధిపద్ధతి భారతదేశమునకు తగదేమో!

గాంధిజీ:- ఈవిషయమును ప్రజాప్రతినిధి పరిషత్తు నిర్ణయించుకొను. నాయకులమని చెప్పుకొనువారు భారతదేశముయొక్క రాజ్యాంగమును నిర్ణయించు రోజులు పోయినవి.

పత్రికాప్రతినిధి:- ఆపరిషత్తు ఆర్థికవ్యవస్థపై నాధారపడు ప్రజాప్రతినిధి ప్రభుత్వము నేర్పరుచునని మీరుతలతురా?

గాంధిజీ:- పరిషత్తువారు వివేకముతో ప్రవర్తింతురనుట నిశ్చయము, నాపతోటివంతవరకు యిదియే ఉత్తమపద్ధతి కాని అంతకంటె ఉత్తమమైన పద్ధతిని వారు నేర్పరుచుచో నేను దాని నంగీకరింతును.

పత్రికాప్రతినిధి:- ఆంగ్లేయులకు సదుద్దేశ్యములే కలుగుగాని యుద్ధమువలన ఆలస్యము జరుగుచుండగూడదా?

గాంధిజీ: ఆంగ్లేయుల సద్భావమునందు నాకింకను పూర్తిగా నమ్మకము తొలగలేదు కనుకనే నేను వారిని అనునయించుచున్నాను. భారతీయులు తమ బలమును హెచ్చించుకొనవలెననికూడ నేను చెప్పుచున్నాను. పోరాటము తప్పని సరియనుచో పోరాడుటకు నేను సన్నాహములు చేయుచున్నాను. కాని సాధ్యమైనంతవరకు పోరాటము రాకుండ నాకు చేతనయినదంతయు చేయుచున్నాను. ఇదివరకు ఆంగ్లేయు లవలంబించియుండిన పాలిసీవలననే యిప్పుడు దేశములో నిన్ని భేదములేర్పడియున్నవి.

పత్రికాప్రతినిధి: ఆంగ్లేయుల యుద్ధములో ఓడినేమగును?

గాంధిజీ: బ్రిటిషువారు యుద్ధములో ఓడిపోయినచో నేను దుఃఖింతును. భారతదేశమును కబళించుటకు రష్యా, జర్మనీ, ఇటలీ, జపాను కలసినను భారతదేశము దౌర్జన్య రాహిత్యమును అహింసలదీక్షతో చేపట్టినచో నాకు ఆదుర్దా ఎంతమాత్రము నుండదు. ఎంతమంది చేరిన సహాయ నిరాకరణమువలన భారతీయు లందరిని ప్రతిఘటింపవచ్చును. కావున ఆంగ్లదేశము యెడల నా సానుభూతి స్వార్థరహితమైనదని మీరు తెలిసికొనగలరు. ఆంగ్లదేశము నిజముగా ధర్మపక్షమునసేయుచున్నచో భారతదేశము విషయమై కాంగ్రెసుకోరిన ప్రకటనగావించి భారతదేశము విషయమున ధర్మముగా ప్రవర్తించుటకు భగవంతుడు తగిన ధైర్యముకలుగజేయును. ధర్మముగా ప్రవర్తించినను లేక అధర్మముగా ప్రవర్తించినను ఆంగ్లదేశమే గెలువవలెనని నేను చెప్పను. భారతదేశము అధర్మముగా ప్రవర్తించినచో భారతదేశము చెడును అస్పృశ్యతాకళంకమున్నచో హిందూమతము నశించునని అనేకసారులు నేను చెప్పియుంటిని. బోయరు యుద్ధములో ఆంగ్లదేశము ఓడిపోవలెనని స్టెడ్ గారు ఎట్లుభగవంతుని ప్రార్థించిరో అట్లులే భారతదేశము అధర్మముగా ప్రవర్తించినచో నాశము కావలెనని నేను భగవంతుని ప్రార్థించుటకు గూడ వెనుదీయను. ఆంగ్లేయుల కెంతో సాధన సంపత్తియున్నప్పుడు వారు రక్తబాహుబలముపై చాల నమ్మకముంచుకొనుటతప్ప, కేవలము పశుబలముపై గాక ప్రేమపై యింకను బ్రిటిషువారు ఆధారపడుచుండుట నాకు సంతోషము కలిగించుచున్నది. కావున స్వతంత్ర భారతదేశము యొక్క నైతిక సహాయముపై ఇంగ్లాండు ఆధారపడుగాకయని నేను అశించుచున్నాను. భారతదేశము ఆంగ్లేయుల క్రిందనున్న దేశము కనుక ఈనాడు భారతదేశము నుండి వారికి ధనసహాయములభించుచున్నది. భారతదేశము యొక్క నైతిక సహాయమును పొంది జయలక్ష్మి మారగావలెనని నేను కోరుచున్నాను. నైతికసమస్య పైనయుద్ధము సమాప్తమగుగాక యనియు, జనవాక్యంబు కర్తవ్యం అను సూక్తి నిజముగాక యనియు కోరదగియున్నది. స్వతంత్రభారతదేశము యొక్క నైతిక సహాయమున్నప్పుడే యిది సంభవింపగలదు. నాయభిప్రాయమిది.

(హరిజన పత్రిక)

సైనికులకు సరఫరా

రెడ్‌క్రాసువారి సందిగ్ధావస్థ

న్యూఢిల్లీ, జనవరి 15:—

ఇక్కడి ప్రచారమైన వార్తలనుబట్టి ఇండియను రెడ్‌క్రాసు సంఘమువారిని ఒక సందిగ్ధావస్థ ఎదురొక్కనున్నది. పశ్చిమ రంగంలో నున్న సైనికులకు "సౌకర్యములు సరఫరా చేయుటకుగాను రెడ్‌క్రాసువారు న్యాయముగా కొంతిస్తామ్ని ఎత్తిపెట్టారట. కాని ఆ తిన్నాత వారికిచ్చిన వార్తరు ప్రకారం వారు సైనికులకు సౌకర్యము పంపడానికి వీలులేదట. కాని గాయపడిన సైనికులకు మాత్రం నాలేమైన పంపవచ్చునట. ఇతర దేశముల వార్తలలో వ్యాయనేత్తిలు పరిశీలిస్తున్నారు త్వరలోనే ఈ హక్కును పరిష్కరించగలమని వారు ఆశిస్తున్నారు. (అ. ప్రె.)

నరసరావుపేటలో వర్ధంత్యుత్సవములు

నన్నయభట్టారక వర్ధంతి

(స్వకీయవిలేఖరి)

నరసరావుపేట, జనవరి 10:—

7-1-40 వ తేది ఆదివారము మధ్యాహ్నము 3-30 గంటలనుండి రాధాకృష్ణ అగ్రహారమందలి శ్రీ ఆంజనేయస్వామివారి యాలయమున కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాలయాచార్యులగు బ్రహ్మశ్రీ జటావల్లభుల పురుషోత్తము ఎం. ఏ. గారి యధ్యక్షతన నన్నయభట్టారక వర్ధంతి జయప్రదముగ జరిగినది. దైవప్రార్థనమైన పిదప పన్నూన సంఘాధ్యక్షులగు శ్రీయుత ముప్పాళ్ల కోటినారాయణ బి. ఏ. గారు సభ్యుల నాహ్వానించుచు దమ యుపన్యాసమును గావించిరి. శ్రీ పురుషోత్తముగారు రగ్ధకృత వహించి పుష్పమాలాలంకృతులై భారతాంధ్రీకరణావశ్యకతను నిరూపించి విశ్వజ్ఞేయ మఖిలక్షించియె దానిని వివరించెనని పోదాహరణముగ నుపన్యసించిన తర్వాత కవిరాజు విశ్వనాథ సత్యనారాయణ ఎం. ఏ; గారు నన్నయ కవిత్వమందలి అపూర్వవిషయములం గూర్చి యతిశ్రావ్యముగ నుపన్యసించుచు నన్నయకు నన్నయయే పోలునని నిరూపించిరి. ఆ పిదప ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రిల గారు నన్నయ భగవత్సాక్షాత్కారము బొందిన మహనీయమూర్తి యను నంశముం గూర్చి మృదు మధురముగ నుపన్యసించిరి. సమ్మానసంఘాధ్యక్షుల వందన సమర్పణములతో సభ ముగింపబడినది. ఆ రాత్రి శేపల్లెతాలూకా, భట్టిప్రోలు కాపు రక్షులగు బ్రహ్మశ్రీ పాతూరి మధుసూదనరాయ శాస్త్రిగారు "పార్వతీపరిణయము" హరికథా కాలక్షేప మొనర్చి సభ్యుల దనియించిరి.

రాయనభాస్కరాదుల వర్ధంతి

8-1-1940 వ తేది సోమవారము 8 గంటలకు జగద్విఖ్యాతులగు బ్రహ్మశ్రీ కొప్పరపు సోదరకవుల (శతావధానులు - ఆశుకవి చక్రవర్తులు) యధ్యక్షతను బ్రహ్మశ్రీ పోతరాజు లక్ష్మీనృసింహ కవిగారు అష్టావధాన మత్యద్భుతముగ గావించిరి. కవిగారష్టావధానము నతి చాతుర్యముగ, సమానాసక్తిగ, గావించిన తర్వాత విద్వచ్ఛిరోమణి, లంక సీతారామశాస్త్రి (మ్యునిసిపల్ హైస్కూలు తెలుగు పండితులు)గా రవధాన చాతురీ విధానమును, వారు నూపిన కవితా చమత్కృతిని, ధారణా పటిమను వరికించి "అవధాని భూషణ" విరుదమును లక్ష్మీనృసింహకవిగారి కొసంగుచున్నామని చెప్పగా, సాధు సూర్యనారాయణ బి. ఏ. అంగర వేంకటలక్ష్మీనారాయణరావు బి. ఏ. బి. ఎల్; గార్లు ఆమోదించిరి.

పిదప సభాధ్యక్షులగు శ్రీ కొప్పరపు సోదరకవులు దమ యాపథారాప్రవాహమున లక్ష్మీనృసింహ కవిగారి యవధాన నిర్వహణశక్తిని, కవితామాధురిని, ప్రశంసించిన వెనుక అవధాని ప్రత్యుత్తరములతోను, వందనసమర్పణములతోను, జయజయధ్వనులతోడను, అవధానము ముగింపబడినది.

ఆ తర్వాత రాయన భాస్కరాదుల వర్ధంత్యుత్సవ సభ శ్రీయుత జటప్రోలు సర్వభద్రం బి. ఏ. ఎల్. టి; గారి యధ్యక్షతను ప్రారంభింపబడినది. తొట్టదొల్ల రాణ్మహేంద్రవరము ఆర్ట్సు కళాశాలాంధ్రోపన్యాసకులగు శ్రీ సాగి వేంకట నరసింహం ఎం. ఏ; గారు రాయన భాస్కరాదుల బౌద్ధార్యోత్సాహమలం గూర్చియు, జారిత్రక విశేషముల గురించియు, జక్కగా నుపన్యసించిన వెనుక సభాధ్యక్షులగు శ్రీ సర్వభద్రం గారు "కీరారాధనయే జాతిపుత్రేజము"లను నంశముం గూర్చి బహు చక్కగా నుపన్యసించిరి సమ్మానసంఘాధ్యక్షులగు బొడ్డుచెర్ల వేంకట హనుమంతరావు బి. ఏ; గారు సభ్యుల నాహ్వానించుచు దమ స్వాగతోపన్యాసము గావించిరి. ఆవల సమ్మాన సంఘాధ్యక్షుల యొక్కయు, న్యూనిసిపలు హైస్కూలు ఉపాధ్యాయులగు కవికొండల పురుషోత్తముగారి యొక్కయు, వందన సమర్పణములతో వర్ధంత్యుత్సవ సభ ముగింపబడి ఆరాత్రి 8 గంటలకు బ్రహ్మశ్రీ మహావాది వేంకటప్పయ్య శాస్త్రిగారి పాటకచేరి బహు శ్రావ్యముగ జరిగినది. ఈ కచేరికి చదలవాడ కుమారస్వామిగారు ఫిడేలును, మారేమండి వరదాచార్యులు గారు మృదంగమును, వాయించి శ్రోతృప్రియ మొనర్చిరి. రాత్రి 11 గంటకు ముగింపబడినది.

బెల్లంకొండ రామరాయ విద్వత్కవి వర్ధంతి

9-1-1940 వ తేది యుదయము 9 గంటల నుండి 1-30 గంటల వరకు రొంపిచర్ల వాస్తవ్యులగు బ్రహ్మశ్రీ మహావాది వేంకట సుబ్బయ్య శాస్త్రిగారు "సుభద్రా పరిణయము" హరికథా కాలక్షేపమొనర్చి ప్రేక్షకుల మన్నన్నలకు పాత్రులయిరి. ఈ కాలక్షేపమునకు బ్ర. శ్రీ మహావాది వేంకటప్పయ్యశాస్త్రిగారు ఫిడేలును, చదలవాడ కుమారస్వామిగారు మృదుగమును, వాయించి శ్రోతృచిత్తముల నధికానంద మొనగూర్చిరి. ఆవల సాయంకాలము 4 గంటలకు శ్రీ. శ్రీ. బెల్లంకొండ రామరాయ విద్వత్కవి వర్ధంత్యుత్సవ సభ తెనాలి తాలూకా, అనంతపరము వాస్తవ్యులు, తర్క వేదాంత వ్యాకరణ శాస్త్రిగ్యాతలు గ ప్రసిద్ధ పౌరాణిక శిరోమణులు, నగు బ్రహ్మశ్రీ మూలిపూరు సుబ్రహ్మణ్యశాస్త్రుల వారి యధ్యక్షత ప్రారంభింపబడినది. దైవప్రార్థనము జరగినపిదప గొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాలయ ఆచార్యులగు శ్రీ జటావల్లభుల పురుషోత్తము ఎం. ఏ. గారు "ఆర్య విజ్ఞాన నాగరకత"లను నంశముం గూర్చి రసవత్తరముగ గంభీరముగ, నుపన్యసించిన తర్వాత రామరాయ విద్వత్కవిగారి విద్వత్ చూడామణులగు శ్రీ ములుకుట్ల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు రామరాయ విద్వత్కవి శిష్యవాత్సల్యత"ను గుటించియు, శ్రీ జటప్రోలు సర్వభద్రం బి. ఏ. యల్. టి. గారు "రామకవిగారి గ్రంథములం గల మెఱుపులు" అను విషయముంగూర్చి సోదాహరణముగ నుపన్యసించినతర్వాత శ్రీ లంక సీతారామశాస్త్రిగారు "రామరాయ విద్వత్కవి సంస్కృతివాఙ్మయము"నుగుఱించి యుపన్యసించినపిదప సభాధ్యక్షులగు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రులవారు "రుక్మిణీదేవి అనన్యభక్తి"నిగుఱించి చక్కగా నుపన్యసించి యవతారరహస్యమును వివరించిరి. ఆవల గొప్పరపు మల్లికార్జునరావు గారు వర్ధంత్యుత్సవములంగూర్చి ప్రశంసాపద్యములం జదివిరి. ఆ పిదప జగద్విఖ్యాతులగు శ్రీ కొప్పరపు సోదరకవులు "రామరాయ విద్వత్కవి ప్రతిభావిశేషములంగూర్చి యరగంటకాలము తమయాశుకవితా ప్రవాహమున సభ్యుల నానందాబ్ధిలోలలాడించిరి. శర్మగారి యభినందనములతో సభ ముగింపబడినది. ఆ రాత్రి 60 గంటలకు బ్రహ్మశ్రీ యిద్దారపు కురంగేశ్వరరావు బి. ఏ. బి. ఇ. డి గారిచే "రామదాసు" హరికథాకాలక్షేపము గావింపబడినది. ఈ యుత్సవములకుదయచేసిన విద్వద్బృందమునకు భోజనాది వసతు లొడగూర్చిన శ్రీ నడింపల్లి వేంకటహనుమంతరావుగారును, వారి సోదరులగు శ్రీ పట్టాభిరామయ్యగారును, బ్రశంసాపాత్రులనక తప్పదు.

గుంటూరు సామ్యవాద నాయకులకుశిక్షలు

(*)

ప్రభల కృష్ణమూర్తిగారికి 8 నెలలు కఠినశిక్ష

గుంటూరు, జనవరి 15:—

"యీ నేరము చాల తీవ్రమయినది. బుద్ధిపూర్వకముగా గావింపబడినది ఒక దైపున యుద్ధము జరుగుచుండగా సైనికుల చేర్పుటకు గావింపబడుచున్న ప్రయత్నములకు నిరోధకమయినది. అందుచే యీకేసులో తీవ్రమగుశిక్ష విధింపవలసియున్నది." అని నుడువుచు గుంటూరు సబు డివిజనలు మేజిస్ట్రేటు యం. కృష్ణరావునాయుడు గారు ఈ దినమున డిఫెన్సు ఆఫ్ ఇండియా అక్టు క్రింద ప్రభలకృష్ణమూర్తిగారి పైనను మరి ఇద్దరు పైనను తేబడిన కేసులందు తీర్పు చెప్పుచు శిక్షించిరి.

ప్రభల కృష్ణమూర్తిగారు బి. యస్. సి. బి. యల్. పట్టభద్రులు వీరికి డిఫెన్సు ఆఫ్ ఇండియా అక్టు 38 (5) సెక్షను క్రింద ఒకటిన్నరవత్సరము పీనలుకోడు 451 సెక్షను క్రింద అర్ధవత్సరము కఠినశిక్షవిధింపబడెను. రెండవ ముద్దాయియగు సి. పి. సారథి, 3వ ముద్దాయియగు ఏ లోకనాథంగార్లకు మొదటిసేరముక్రింద ఆరు నెలలు రెండవసేరముక్రింద ఆరునెలలు శిక్ష విధింపబడెను. శిక్షలు రెండును ఒకేమారు అమలు జరుగవలెను. 1 వ ముద్దాయి బి తరగతియందును మిగిలినవారు సి. తరగతియందును చేర్చబడిరి.

14-11-39 న సైన్యములకు రిక్రూటింగు జరుగుచుండగా ముద్దాయిలు యుద్ధప్రతికూలార్చాటములొనర్చిరని ప్రాసిక్యూషను చేయబడియుండెను.

(స్వ. వి. తంతి)

దివితాలూకా కాంగ్రెసు సంఘము

నూతనసాగు రైతులకు హెచ్చరిక

చల్లపల్లిలో రైతుల సమావేశము

దివితాలూకాలో కృష్ణా యీస్టుబ్యాంకు కాలవద్వారాను, యీస్టరన్ డివిజను క్రిందను నూతనముగా కొన్నిచేల యకరములు మాగానిసాగు కాబడినది. చల్లపల్లి యస్టేటువారు తమ యేరియాలోని యావత్తు క్రొత్తసాగులకు యిదివరకు మామూలుగావున్న భూమిశిస్తుగాక అదనముగా శిస్తు వేయదలచి అందులకు వలయు నోర్పాట్లు గావించుచున్నట్లు తెలియుచున్నది. యిది చాలా అన్యాయము. చట్టవిరుద్ధము. యిట్టి అక్రమ పద్ధతులను సర్వవిధముల నిరోధించుట రైతుల కర్తవ్యమైయున్నది. రైతులందరు సమావేశమై ఒక నిర్ణయమునకు వచ్చువరకు జమీందారుగారితో యిట్టి నిర్ణయము చేసుకోవద్దని రైతులను హెచ్చరించుచున్నాము.

మురుగు-పంటబోదెలు-నజరానా

ఈ సంవత్సర పరిస్థితులనుబట్టి మురుగు కాలువలు త్వరలో యేర్పాటుచేసుకొనవలసియున్నది, మురుగు కాలువలు త్రవ్వించుటలో మేజరు మైనరు అని రెండు విధములుగ నున్నవి. మేజరు కాలువలు త్రవ్వించుట ప్రభుత్వమువారి విధియై యున్నది. మైనరు కాలువలన్నియు రైతులు త్రవ్వుకొనుటగాని శ్రీజమీందారుగారు త్రవ్వించుటగాని జరుగవలసియున్నది. నజరానాను గురించి కూడా ప్రత్యేకముగా ఆలోచించవలసియున్నది. యీవిషయములను గూర్చి ఆలోచించి నిర్ణయించుటకు ది 21-1-1940 తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు చల్లపల్లి ట్రావెలర్సుబంగాళాలో రైతుల సమావేశము జరుగును. గాన రైతులందరు తప్పక రా ప్రార్థితులు.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య,
అధ్యక్షులు.

కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలు

పశ్చిమకృష్ణాలో వామపక్షీయులు కాంగ్రెసును బలపరచుట

(స్వకీయవిలేఖరి)

మచిలీపట్నం, జనవరి 14:—

కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికల సందర్భపు వ్యవహారములనుగూర్చి పశ్చిమకృష్ణాజిల్లా అధికార కాంగ్రెస్ వారున్నూ వామపక్షీయులున్నూ విభేదములను వదలి ఏకమైనట్లు సంతసప్రదమగురూఢి వార్త తెలియవచ్చినది. ఈ విధ్యతకు సంధాన కర్త శ్రీ ప్రకాశంపంతులు గారని కూడా వినరించుచున్నాము. వారుముదినములలో కనీసము పది జిల్లాబోర్డు సభ్యత్వస్థానములైనను పోటీలేకుండా పశ్చిమకృష్ణా జిల్లాలో కాంగ్రెసునకు లభించగలవని తెలియుచున్నది. మొత్తముమీద పశ్చిమకృష్ణాజిల్లాలో కాంగ్రెస్‌నకు మెజారిటి స్థానములు రాగలవను ఆశలు కన్పించుచున్నవి.

నూతూర్పు కృష్ణాజిల్లాకు కూడ శ్రీప్రకాశంపంతులుగారు దయచేసి మాలోవున్న స్వల్ప అభిప్రాయభేదములను సమయింపజేసి. కాంగ్రెసు బలమును కేంద్రీకరింపచేసి మాజిల్లాలో కూడా కాంగ్రెసు విజయమునకు పునాదివేసెదరని అర్థించుచున్నాము. అని విన్నకోట వేంకటస్వామిగారు వ్రాయుచున్నారు.

ప. కృష్ణాలో కాంగ్రెసు అభ్యర్థులు

బెజవాడ, జనవరి 14:—

కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసుపార్టి అభ్యర్థుల తరపున ప్రచారమునకుగాను బెజవాడ గోపాలరెడ్డిగారు. బయ్యా సూర్యనారాయణ మూర్తిగారు. అయ్యదేవకాళేశ్వరరావు! పంతులుగారు ఈక్రిందిప్రోగ్రాము ప్రకారం 16 తేదీన వుదయం బయలుదేరి కంచెంచెర్ల జగ్గయ్యపేట నందిగామవెళ్లి అచ్చటభోజనంచేసి ఒంటిగంటకు బయలుదేరి కోనాయపాలెం చందర్లపాడు గొరవరం పెనుగంచిప్రోలు మక్కపేట జగ్గయ్యపేట వెళ్లి రాత్రికి నందిగామలో వుండి 17 తేది వుదయం బయలుదేరి కొలూరు కొండపల్లి యిబ్రహీంపట్నంవెళ్లి భోజనమునకు బెజవాడ వచ్చి బెజవాడలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక సభకు వెళ్లెదరు. ఈ క్రిందివారు ఆయాఫిర్కాలందు కాంగ్రెసు అభ్యర్థులుగా కృష్ణాజిల్లాబోర్డుకు పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘమువారిచే నియమింపబడిరి.

జగ్గయ్యపేట ఫిర్కాకు పుప్పలరామయ్యగారు (రిజర్వుసీటు) జనాబ్ అబ్దుల్లాఖాన్ సాహెబుగారు మక్కపేట జయంతిపురం రాజా పెనుగంచిప్రోలు వడ్లమూడి నారాయణగారు, నందిగామ కొలూరు వెంకటేశ్వర్లు (రిజర్వుసీటు) చాగర్లమూడి హనుమాయమ్మ. కంచర్ల వాసిరెడ్డి వీరవరప్రసాద్ కొండపల్లి, పెర్ల వెంకటసుబ్బయ్య, మైలవరం కొమమూలక్ష్మయ్య, వేములపూర్ణయ్య యం. యల్. ఎ. (రిజర్వు సీటుకు పోటీదారు) కంకిపాడు కిలారు గోపాలకృష్ణయ్య (రిజర్వు సీటు) ఈడ్పుగంటి వెంకటరత్నమాంబగారు, కల్లూరు రాలిసుబ్బారావుగారు, వుయ్యూరు వీరమాచనేని వెంకటరత్నంగారు వీరవల్లి లింగాల వెంకటరెడ్డిగారు, (రిజర్వు) ఆకునూరు ఆకిర్వాదంగారు, తిరువూరు:-చారుగుళ్ల జగన్నాథంగారు, (రిజర్వు) ఈలె కనకయ్యగారు, చాట్రాయి, భట్టి గోవిందరాజులుగారు, పుట్రాల! దోరణాల లచ్చారెడ్డిగారు, నూజివీడు! మేకలరాములుగారు,

శ్రీకందుకూరు తాలూకా ప్రాథమికవిద్యా మహాసభ

కందుకూరు, జనవరి 11:—

ఈమహాసభలు 20-1-40 తేదీన కందుకూరు బోర్డు హైస్కూలులో శ్రీయుత బత్తిపెమూర్లునాయుడు (బి. ఎ, యం. యల్. ఏ) గారి ఆధిపత్యమున సమావేశమగును. ప్రాథమిక విద్యను గురించి శ్రీ దిట్టకవి జంకటసుబ్బరావు (బి. ఎ. బి ఇ. డి.) గారు ఉపన్యసించుటకు దయతో నంగీకరించిరి.

తాము ఈమహాసభలకు విచ్చేసి ప్రాథమిక విద్యాభివృద్ధికి తోడ్పడ వేడుచున్నాము.

- ఇట్లు—వి. నరసింగరావు హెడ్‌మాష్టరు బోర్డుహైస్కూలు, కందుకూరు.

(రిజర్వు) జనాబ్ కొత్వాల్ అబ్బాసల్లీగారు ఈదులగూడెం నంధూరి వీరభద్రశర్మ పాకయాజిగారు, గోపవరం, ఆలపాటి లక్ష్మయ్యగారు,

బెజవాడ పిర్కాకు పెట్టిన అభ్యర్థి రామిసేని కోటయ్యగారు ఆలస్యముగా నామినేషను దాఖలు చేసిరని కొట్టివేయబడినదట. వీరుగాక చల్లపల్లి రాజాగారి తరపున వడ్లమూడి సీతారామస్వామిగారు నిలచిరని తెలియుచున్నది. వీరికి పోటీగా విద్యాధికులున్ను, కాంగ్రెసులో జయిలుకు వెళ్లినవారున్ను అగు ఒక రాజుగారు పోటీ చేయుచున్నారు. గన్నవరం పిర్కాలో పోటీ లేకుండా వెలివల సీతారామయ్యగారు రాజాగారి పార్టీవారు ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

పెడనలో కాంగ్రెసు ప్రచారము

బందరు, జనవరి 14:—

నిన్న సాయంత్రం బందరు సర్కిల్, పెడన గ్రామములో జిల్లాబోర్డు ఎన్నికలలో, బందరు సర్కిల్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ డాక్టరు పోతరాజు శోభనాచలపతిరావుగారి, అభ్యర్థిత్వమును బలపరచుచు, ప్రపంచయుద్ధము భారతదేశ ప్రస్తుత రాజకీయ పరిస్థితి కాంగ్రెసు భావికర్తవ్యములను గూర్చి శ్రీయుతులు చెరుకుపాడ వెంకటనరసింహంపంతులు, విన్నకోట ఉదయభీమరాజు, పోతరాజు హనుమంతరావుగారు సంపన్యసించిరి. షుమారు 2 వేల మంది సభకు హాజరైరి. సభలో శబ్ద విస్తరణయంత్రము లమర్చబడినవి.

పెడనగ్రామములో మెజారిటీ ఓటర్లు కాంగ్రెసు అభ్యర్థికే ఓట్లనిచ్చుటకు, వ్యగ్రతను కల్పించుచున్నారు. ఈసర్కిలులోని చిన్నాపురం, గిలకలదిండి పోలాటిపప్పకరఅగ్రహారం మున్నగు చాలా గ్రామములుకూడ కాంగ్రెసు అభ్యర్థికే ఓట్లనిచ్చుటకు సిద్ధముగా నున్నారు. ఈసర్కిల్‌లో కాంగ్రెసు అభ్యర్థి విజయమునకే ఎక్కువ అవకాశములు కన్పించుచున్నవి.

నేడు ఉదయం 7 గంటలనుండి 12 గంటల వరకు గూడూరు సర్కిల్‌లో శ్రీ చెరుకుపాడ వెంకటనరసింహంపంతులుగారు సంచారముచేసి వచ్చినారు. గూడూరు తరకటూరు గ్రామములలో బహిరంగసభ ఏర్పాటు చేయబడినదనియు పై రెండు సభలకు చాలామంది జనులు వచ్చినారు. ఈసర్కిల్‌లో శ్రీయ

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ జనవరి నెల 16-వ తేది

మంగళవారము

స్వాతంత్ర్య దినోత్సవము

ఈ వత్సరపు భారత స్వాతంత్ర్య దినోత్సవమునకుగల ప్రాముఖ్యము అపూర్వమైనదనుటయం దేమాత్రము నతిశయోక్తియుండదు. చిరకాలదాస్య శృంఖలముల వదలించుకొని, నిర్మల స్వాతంత్ర్యజీవితపథమును ప్రవేశించుట కానాడు భారతజాతియంతయు దీక్షగైకొనవలసియున్నది. భారతీయులందరు నుతమ హృదయములందు వ్యాపించియున్నగాఢమగు స్వాతంత్ర్య తృష్ణ నానాడు ప్రకటింపవలసియున్నది. ఈ తృష్ణయొక్క ఆవేగము పరిపాలకులకు పూర్తిగ దెలుప వలసియున్నది. అది సరిగ దెలిసినానాడు, తమంతేదామే పరిపాలకులు లీపారతంత్ర్య పాశముల సడలించెదరు. నాటి ప్రదర్శనమునుబట్టియే, భారత జాతీయ నాయకుడగు గాంధిమహాత్ముడుగూడ, అవసరమగునో, జాతీయస్వాతంత్ర్య సంరంభము నీసమయమున నెంతవరకు సాగింపవచ్చును, ప్రజలాసంరంభమున కెంతవరకు తోడియున్నారు, అను విషయముల నిశ్చయించుకొనదలచియున్నాడు.

కాని, ఇటీవల ఫార్వర్డుబ్లాకు నాయకుడగు సుబాసుచంద్ర బోసుగారును, కొందరు వామపక్షనాయకులును అవలంబించుచున్న వైఖరిని జూడగా, భారత జాతీయ జీవితమున, నేడు గన్పరుపవలసియున్న జాతియైక్యతయొక్కయు, ఏకనాయకత్వముయొక్కయు అవశ్యకతను సరిగ గమనించుచుండిరాయని శంకింపవలసి వచ్చుచున్నది. మహాత్ముని సూచనపై కాంగ్రెసు కార్యసంఘము వారు స్వాతంత్ర దినోత్సవమునాడు కాంగ్రెసువాదులు గైకొనవలసిన ప్రమాణవచనములయందు, ఖద్దరుధరింతుననియు నూలువడికెదననియు దీక్ష వహించుటకు చేర్చిన వాక్యములను వీరాక్షేపించుచున్నారు. అనేక ఇతర విషయము లందువలెనే ఈ విషయము నందుగూడ అభిప్రాయభేదముల కవకాశముండవచ్చును. కాని బోసుగారట్టి ఆక్షేపణ సూచకమగు విమర్శలతో నాగుటలేదు. స్వాతంత్ర్య దినోత్సవము నాడు, ప్రమాణమునందుగల ఆభాగమునకు సంబంధించినదీక్షను గైకొనవలదనియు, వీలగు ప్రదేశములందెల్ల ఇతర వామపక్షీయులతో గలసి, కాంగ్రెసు వారితో గలియకుండ వేరుగ సభలను, ఉత్సవాదులను జరుపవచ్చు ననియు తమ యనుచరులకు సూచించిరి. బోసుగారు ఖద్దరు నూలు విషయము లందంత ప్రాతికూల్యతను ప్రకటించుటకు గలకారణము దహ్యామ. ఖద్దరుగాని నూలువడుకు దీక్షగాని నేటివిగాదు. పలేలుగారు నుడివినటుల, 20 వత్సరములుగా మహాత్మునిచే సూచింపబడుచున్నవి. తిరిగి నేడు స్వాతంత్రపోరాటము సాగింపవలెననిచో, తనశాంతిసైనికులయం దీమాత్రపు క్రమశిక్షణయైన నుండవలెనని మహాత్ముడు భావించుచున్నాడు. మహాత్ముడు నాయకత్వము వహింపవలెనని కోరు శాంతిసైనికులు అతడు పేలుపు క్రమశిక్షను అమలరించుట అవసరము. అతడు విధించు నియమములను ప్రతిపరించుదు, తిరిగి అతనినే నాయకత్వము వహింపవలెనని కోరుటయందుగాని, పోరాటము ప్రారంభింపలేదని మహాత్ముని ఆక్షేపించుటయందు గాని అర్థములేదు. ఇంతకును ఖద్దరుధారణమును నూలు వడుకుటయును తమ అంతరాత్మకు విరుద్ధమైన నేతప్ప, క్రొత్త స్వాతంత్ర్య ప్రమాణమును ప్రతిఘటించి వేరుగ సభల జరుపుకొనుట కవసరము గన్పింపదు. బోసుగారింతవరకును ఖద్దరుధారులే. వారికిట్టి యాక్షేపణ గలదని చెప్పుటకు వీలులేదు. అందుచే కాంగ్రెసునాయకత్వము నేరోవిధముగ విమర్శించి తిరుగబాటుచేయు కోరికతప్ప వారి సూచనకు సరియగు కారణ మెద్దియు గనుపింపదు.

బోసుగారు 26 తేదీన స్వాతంత్ర్య దినోత్సవముల సందర్భమున, యుద్ధ ప్రతికూల ఉపన్యాసముల గావించి, శాసనోల్లంఘనమునకు దిగవలెనని తమ ఫార్వర్డుబ్లాకు అనుచరులకు సూచించినట్లుగూడ వార్తలు దెలుపుచున్నవి. ఇది నిజమనితలంపజాలము. అట్టి పద్ధతి, వారికి, తాము వీరులమను ఆత్మ సంతృప్తి నొసగవచ్చును. కాని భారత స్వాతంత్ర్య సాధనకు మాత్రమది మార్గము గాజాలదు. కాంగ్రెసువాదులస్థితి ఇపుడుయుద్ధరంగమున నున్న సైనికుల స్థితివలె నున్నది. ఏ సైన్యముగాని, నాయకుని ఆజ్ఞల శిరసా వహించి, అతనియుత్తరువుల ననుసరించినచోనే విజయము పొందగలదు. కాంగ్రెసు వాహినుల కిపుడు నాయకుడుగ నున్న మహాత్ముడున, కాంగ్రెసు కార్యసంఘమును, ఉత్తరువుల నొసగుచుకు నవి వేచియుండవలెను. అట్లు గాకుండ, వారిలో ఒక భాగము ముందుగా పోరాటమునకుదలపడుటకంటె అపసేకముండదు. అట్టి చీలికవలన జాతీయోద్యమము నంతను సులభముగ నోడించుట శత్రువుల కనుకూలమగును.

కాంగ్రెసువాదుల మని చెప్పుకొను వారెవరైన బోసుగారిపుడు గావించిన సూచనల ననుసరిచినయెడల జాతీయ స్వాతంత్ర్యమునుగూడ దూరీకృతమొనర్చినవారగుదురు. తనఉత్తరువుల నధిక్షేపించుచు, తిరుగుబాటుచేయుచుండు సైన్యమును నమ్ముకొని ఏ సేనానియు యుద్ధరంగమునకు దిగ సాహసింపడు. మహాత్ముడుపదేశించిన అహింసా సత్యధర్మములతో గూడిన భారత స్వాతంత్ర్య పోరాటమునకు కూడ ఆసూత్రము వర్తించును. ఫార్వర్డుబ్లాకువారును ఇతర వామపక్షముల వారును ఈ విషయమును గమనించి, పోటానాయకత్వములను వదలి, ఈ క్లిష్టసమయమున ఐక్యతతో ఏకనాయకత్వమున క్రమశిక్షణతో కృషి సల్పుటకు సిద్ధపడుట అవసరము. ప్రతికాంగ్రెసువాదియు నీ సందర్భమున ఒక్క విషయమును ఆలోచించుకొనవలసి యున్నది. పవిత్రమగు నీస్వాతంత్ర్యదినోత్సవమునగూడ - కాంగ్రెసువాదులలోనే అందరును కలసి పనిచేయజాలనియెడల, తరువాత వీరందరుకలసి ఎటుల పోరాటమును సాగింపగలరు? భారత జాతియ శక్తియందును, కార్యదక్షతయందును, జాతీయైక్యతయందును, పరిపాలకుల కెటుల నమ్మకము గల్గింపగలరు? విజయము నెటుల సాధింపగలరు? స్వాతంత్ర్యదినోత్సవమున నిట్టి విభేదముల వెల్లడించుట కంటె భారత జాతీయ దౌర్బల్య ప్రదర్శన మింకొకటి యుండునా? ఈ విభేదముల గాంచి సామ్రాజ్యతత్వము ఎంత సంతసించుచుండునో, సుబాసు బోసుగారేమైన గమనించిరా! తమ చర్యలవలన వీరు - దేనిని నిర్మూలింపదలచిరో అట్టి సామ్రాజ్యతత్వమునకే బలమొసగుటయేగదా! ఏ [illegible] స్వాతంత్ర్యమును సాధించ[illegible] చిరో దానినే దూరీకృతమొనర్చుటలేదా? ఈ విషయములను గమనించి ఫార్వర్డుబ్లాకువారు ఇతర వామపక్షములవారును గూడ వేరుభావములవదలి స్వాతంత్ర్య ఉద్యోగమును, [illegible] భారతజాతీయ క్రమశిక్ష[illegible] నిర్మము గాదా?

కాంగ్రెస్ సోషలిస్టులపై కేసు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుని సాక్ష్యము

పూరీ, జనవరి 14:—

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యునను ప్రాణనాథపట్నాయక్ ఎమ్. ఎల్. ఎ. పైనను, మరిముగ్గురిపైనను డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుపై కేసుచేయబడియుండెను. ఈ కేసులో సాక్ష్యము గయికొనుట ముగిసెను. ముద్దాయిపక్షమున కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యుడు శ్రీహరి కృష్ణ మెహతాబ్ గారు సాక్ష్యమిచ్చిరి. వారమునకుగాను జనవరి 19 తారీఖుకు వాయిదా వేయబడెను. (అ. ప్రె.)

తూ. గోదావరి విద్యార్థి మహాసభ

ఫిబ్రవరి 3-వ తారీఖు వరకు అపుచేయబడుట

రాజమహేంద్రవరం, జనవరి 16:—

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థుల మహాసభ ఫిబ్రవరి 3 వ తారీఖువరకు అపుచేయబడినట్లు సభా కార్యదర్శి శ్రీయుత పేట్లాబ్రాగారు తంతి వార్త నొసంగుచున్నారు. (తంతి)

సింధు అసెంబ్లీ

కరాచి, జనవరి 15:—

జరుగనున్న సింధు అసెంబ్లీ సమావేశంలో 6 దినములు అధికారేతర వ్యవహారమునకు, 14 దినములు బిల్లుల చర్చ, 2 దినములు తీర్మానముల చర్చకు ప్రత్యేకింపబడినవి. (అ. ప్రె. సీ)

శ్రీ పండిత నెహ్రూగారు

అల్లహాబాదు, జనవరి 15:—

నేటి ఉదయము లలనాబాదు వచ్చిన పం॥ రాం॥ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు పండిత నెహ్రూగారు కార్యదర్శి ఆర్ ఎస్ పండిట్ గారితోను, లాల్ బహదూర్ శాస్త్రిగారితోను కాంగ్రెసు వ్యవహారములను గూర్చి మాట్లాడిరి. రాష్ట్రములో ఖద్దరోత్పత్తిని అభివృద్ధిచేయుటకొక స్కీము తయారుచేయుటకు నెహ్రూగారొక ఉపసంఘ మేర్పరిచిరి. (యు. ప్రె)

అ. భా. ట్రేడుయూనియను కాంగ్రెసు

మార్చి మూడవవారంలో బొంబాయిలో జరుగును

బొంబాయి, జనవరి 15:—

అఖిల భారత ట్రేడుయూనియను కాంగ్రెసు యొక్క 18 వ సమావేశము మార్చి 3 వ వారములో బొంబాయిలో జరుగును.

సన్మాన సంఘమునకు మహమ్మదు షాహీరు గారు అధ్యక్షుడగాను. యస్. వి. ఘట్కీగారు ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

జుల్మీరాంచౌదరీ, గోదావరి గోఖలేకన్యగార్లు కోశాధిపతులుగను ఎన్నుకొనబడిరి.

హైదరాబాదులామెంబరు

సయ్యదు అజీజుగారు నియమింపబడుట

హైదరాబాదు (దక్కను) జనవరి 14:—

పాట్నా న్యాయవాది సయ్యదు అబ్దుల్ అజీజుగారు నవాబు మీర్జా యార్జంగు బహదూరుగారిస్థానే సైదాంధ్రభాష్యలా మెంబరుగా మూడు సంవత్సరములవరకు నియమింపబడిరి. అజీజుగారు బీహారురాష్ట్రి ముస్లింలీగు అధ్యక్షుడు, అఖిలభారత లీగు వర్కింగుకమిటీ సభ్యుడు, బీహారు అసెంబ్లీ సభ్యుడును. ఆయన పూర్వం బీహారుప్రభుత్వపు విద్యాశాఖా మంత్రిగ నుండెను.

న్యాయవాదులకు ఉపవృత్తి

ఇటావా, జనవరి 14:—

న్యాయవాదులు పత్ర, జేలిముద్ర నిపుణులుగా తమ వృత్తితోపాటు పనిచేయుటకు అనుమతించవలసినదని ఇటావా సివిలు బారు సంఘము ఏకగ్రీవంగా తీర్మానించి, తగు చర్యకు అలహాబాదు బారుకౌన్సిలుకు పంపినారు. వారు ఈ సూచనను ఇతర బారు కౌన్సిళ్లకు అభిప్రాయం కొరకు పంపారు. మద్రాసు బారు కౌన్సిలు ఈ సూచనను బలపరచినదని తెలుపుచున్నది. నాగపూరు హైకోర్టు ఈవరకే పత్ర నిపుణులుగా న్యాయవాదులు పనిచేయు వచ్చునని [illegible] నిర్ణయించినది. ఈ [illegible] బారు కౌన్సిలు [illegible]

సరిహద్దురాష్ట్రంలో దురాగతాలు

దోపిడులు, మనుష్యుల నెత్తుకొనిపోవుట

క్రొత్త సైన్యములు పంపబడుట

పెషావరు, జనవరి 16:—

నిన్న సాయంకాలం ఒకమోటారులారీ ఢేరా యిస్మాయిలుఖాను నైఋతినుంచి బన్నూకు వస్తూవుంటే కొండజాతులవారు తుపాకులను కాల్చారు. ఎవరికీ ప్రమాదం కలగలేదు.

ఈ వార్త ఒక్కటేయిను బన్నూకువచ్చింది. దీనిలో సైనికులు కావలివున్నారు, తుపాకిసుండ్ల వల్ల ప్రయాణకులకు అపాయం కలగకుండా కిటికీల తలుపులనన్నీ మూసివేయవలెనని సైనికాధికారి ఆజ్ఞాపించాడు. ఎవరికి ప్రమాదంకలగలేదు.

బహానురాంగారి కూతురునుకూడా ఎత్తుకొనిపోవుట

నాలుగునెలలక్రితం ఘాజీజెయిలునుంచి బహానురాంగారిని ఎత్తుకొని పోయినారు. ఇప్పుడు ఆయన కూతురునుకూడా ఎత్తుకొనిపోయారు. ఆ పిల్లవయసు 14 యేళ్లు ఆపిల్ల వార్జురాలో సయిదం భిట్టానీ అధీనంలో వుంది. చెయ్యిరూపాయ లిస్తే ఆ పిల్లనిస్తానని భిట్టానీ చెప్పాడు. ధనసహాయం చెయ్యవలసిందని ఆపిల్ల తండ్రి సేవాసమితివారిని కోరాడు. వారు గవర్నరుకు తంతివార్తను పంపారు. దొరతనంవారు భేదరించడంవల్లనే యిదివరకు బహానురాంగారి యిద్దరు కూతుళ్లను కొండజాతులవారు వదిలేశారు.

నౌరాంగు సెరాయినుంచి ఎత్తుకొని పోబడిన గుచిరాం, నిర్మలదాసుగార్ల కొమార్తెలు కూడా సయిదం అధీనంలోనే వున్నారని తెలిసింది.

ఇద్దరు హిందువులను మేజరు డుగ్గలుగారిని వదలుట

కొండజాతులవారు మేజరు డుగ్గలుగారిని యిద్దరు హిందువులను వదిలేశారు. వారు బన్నూ వాళ్ళ మధ్యాహ్నం ఢేరాయిస్మాయిలుఖానుకు వచ్చారు. పోలీసు సూపరింటెండెంటు కూడా వారితో వచ్చారు. మేజరు డుగ్గలుగారిని వదిలి వందుకు బాణాసంచా కాల్చారు, ఆయనకు పూలమాలలును వేశారు.

కొండజాతులవారి దాడి

కక్కి గ్రామంలో వార్షికఖేరీపండుగ జరుగుతుంది. అప్పుడు దోపిడిచేయడానికి చాలమంది అక్కడికి వచ్చారు. హంగూరుంచి యిటీవలనే వచ్చిన రిజర్వు సైకులను 100 మందిని బన్నూనుంచి అక్కడికి పంపారు. వుత్సవంలో అల్లరు లేమీ జరుగలేదు.

కోహాటు జిల్లాలో నసరతీవద్ద నిన్న సాయంకాలం 16 మంది దోపిడిగాండ్రను వకనంబారుదారు మాశాడు. అతడు వారిమీద తుపాకిని కాల్చాడు. అధ్వని విని గ్రామస్థులు వచ్చారు. ఈలోగానే దోపిడిగాండ్రు పారిపోయారు. పోలీసువారు వారిని వెదకుచున్నారు.

20 ఒంటెల నెత్తుకొనిపోవుట

మెరావ మషూదుకు చేరిన దోపిడిగాండ్రు సులేమాను ఖేలునుంచి 20 ఒంటెల నెత్తుకొని పోయినారు. మరవతు గ్రామస్థులలో వకడు చనిపోయినాడు. శత్రువులలో యిద్దరికి గాయాలు తగిలాయి వారినిద్దరిని పట్టుకొన్నారు.

లక్కీమరవతువద్ద దోపిడి

నిన్న సాయంకాలం 40, 50 మంది దోపిడిగాండ్రు చీకటిపడ్డతరువాత లక్కీమరవడుకు వచ్చి బజారులో బట్టల దుకాణాలను దోపిడిచేశారు. ఒక పోలీసు వారిమీద తుపాకిని కాల్చాడు. అధ్వని విని స్పెషలు పోలీసుదళంవారు వచ్చారు. పోరాటం జరిగింది దోపిడిగాండ్రలో వకడున్నూ, భగవాన్దాసు అనే మిఠాయి దుకాణదారుడున్నూ చనిపోయారు. నిన్న రాత్రి 10 గంటలకు బన్నూ కంటోనుమెంటు మీద మళ్లీ తుపాకులను కాల్చారు. లక్కీలో వకదుకాణంలోని బట్టల నన్నిటినీ తీసుకొని పోయారు. తక్కిన రెండు దుకాణాలలోను యేమీ పోలేదు.

వజీరుస్తాను రెసిడెంటు రాక

వజీరుస్తాను రెసిడెంటు బన్నూవచ్చి మూడు రోజులుండి డిప్టీకమీషనరుతోను పొలిటికలు తాసీలుదారుతోను వజీరు నాయకులతోను మాట్లాడి నిన్న మరపా వెళ్లాడు.

కొత్తసేనను పంపడం

ఇంకొకగూర్ఖాదళంవారి పరిహద్దు రాష్ట్రానికి క్రొత్తసేనను పంపుచున్నారు

దక్షిణాఫ్రికానుంచి పేటకుక్కలను తెప్పించడం

పరిహద్దురాష్ట్రం గూర్ఖాదళంవారు దక్షిణాఫ్రికానుంచి ఆరు వేటకుక్కలను తెప్పించి పోలీసువారికి వశపరిచారు. ఇవివచ్చి నెలరోజులయింది. వీటిలో మూడుకుక్కలను పెషావరు జిల్లాలోను నాలుగు కుక్కలను మర్దను జిల్లాలోను వున్నారు. పెషావరునుంచి పోలీసు సూపరింటెండెంటు దక్షిణాఫ్రికా నల్ల యీ కుక్కలను పెషావరులో [illegible] [illegible] [illegible]

ఫిన్లాండుపై బాంబులవర్షం

అనేక నగరములు ధ్వంసమగుచున్నవి

ఇతర సహాయములేక నిలువజాలదు

అన్యదేశాలకు ఫిన్నిషుమంత్రి విజ్ఞప్తి

హెల్సింకి, జనవరి 15:—

దక్షిణఫిన్లండులోని అనేక పట్టణములమీద 4 రోజులనుండియు రష్యను విమానములు నిరంతర బాంబుల వర్షమును కురిపించుచున్నవి. హెల్సింకీ నగరంమీదకు విమానములు నేడు రెండుసార్లు దాడిజేసెను. మెట్టమీద రష్యనులు యుద్ధరంగంలో నిలువబడి పోరాడలేక నిరాయుధులయినవారు, పౌరులను విమానముల దండయాత్ర మూలంగా సంహరించుచున్నారు. సైన్యములుండే కోటలమీదను దుర్గములమీదను, సైనిక మకాములమీదను రష్యనులు దండెత్తుటలేదు. యుద్ధ తంత్రమునకు అయోగ్యపట్టు కాపట్టి ప్రదేశాల మీద బాంబులను వేయుచున్నారు. ఈ వారము రోజులలో 42 ప్రదేశాల మీద 2 వేల బాంబులను వేసిరి. 18 మంది పౌరులు మాత్రమే అందువల్ల మరణించిరి. ఆస్పత్రుల మీద కూడా బాంబులు వేయబడెను. రస్తాల మీద నడచెడి పాదచారుల మీదను, బండ్ల మీదను రష్యను విమానములు ఫిరంగులను పైనుండి బారుచేసి కాల్చుచున్నవి. కాని రోడ్ల మీద రహదారీసాగుతునే యున్నది ఆగుటలేదు; ఎంతమంది పౌరులు మరణించిరో అన్నీ రష్యను విమానములు క్రిందకు పడగొట్టబడెను.

వైబ్రోను నగరము యీ బాంబు వర్షంవల్ల చాలావరకు ధ్వంసమైనది. రుకొణములన్నియు తగులబడినవి. వీధులు రోడ్లు బ్రద్దలుకొట్టబడెను. వైబ్రోనుపట్టణం మీద 22 రష్యను విమానములు బాంబులను వేసెను.

వాసానగరంమీద రష్యను విమానములు 5సార్లు దండెత్తివచ్చి సరిగి 90 బాంబులను వేసెను. వాసాఅనునది చాలా ముఖ్యమైన రేవు పట్టణము. ఆబో, సాలాఅనునవి కూడా పెద్ద రేవులు. ఈరేవులలో ఎనుమతి దిగుమతులు జరుగకుండా ధ్వంసం చేయవలెనని రష్యనులు యత్నించుచున్నారు. చాలామంది పౌరులు మరణించిరి. కొందరు గాయపడిరి. పెక్కుచోట్ల గొప్ప అగ్నిజ్వాలలు చెలరేగెను.

హెల్సింకి జిల్లాలో 12 పట్టణములమీద బాంబులు వేయబడెను. ఎన్సూ, రాజమాకీలో జా, కొర్జా అను 4 పట్టణములమీద 600 బాంబులు వేయబడెను. హాంగోనుండి పోవు రైలు మార్గములమీద ఎక్కువగా బాంబులు వేయబడెను. 2 రష్యను విమానములు క్రిందకు పడగొట్టబడెను.

వాసా అను రేవు పట్టణములో 8 మంది పౌరులు బాంబులవల్ల మరణించిరి. వారిలో స్త్రీలు బిడ్డలు కలరు. చాలా సొత్తు నష్టమయ్యెను. చాలామంది గాయపడిరి. కొని రష్యను విమానములు ఉత్తర ధ్రువ సముద్ర ప్రాంతమునుండి నార్వేదేశంమీదుగా ఎగిరివచ్చెను. నేటి దినం ఫిన్లండుమీద 300 రష్యను విమానాలు కలవు. 8 రష్యనువిమానాలు క్రిందపడగొట్టబడెను. మరొక 3 విమానాలు పడగొట్టబడినట్లుగా వార్తలింకను ధ్రువపరచ బడవలసియున్నవి. తంతివార్తాలతీసులు స్తంభాలు టెలిఫోను తీగెలు ధ్వంసంచేయబడెను.

కారీలియను భూసంధివద్ద పోరాటము

లండను, జనవరి 14:—

కారీలియను భూసంధివద్ద యుద్ధం మరింత అమితంగా కురియుచున్నది. అందువల్ల కారీలియను భూసంధివద్ద యుద్ధం సాగుటకు వీలులేక ఆగిపోయెను.

మాన్క్షీం యుద్ధరంగంవద్ద ఒక పెద్దసరస్సు కలదు. మరొకచోట పెద్ద అడవికలదు. అవటి చెట్లు 8 అడుగుల ఎత్తువరకు ఉండేటట్లుగా నరికివేయబడెను. శత్రువుల ఫిరంగిమోటార్లు సులభంగా రాకుండునట్లు యీ చెట్లమెదళ్లు అడ్డముగా నున్నవి. ఈ కారీలియను భూసంధివద్ద 4 లక్షల రష్యను సైనికులు కలరు.

స్వీడెనునుండి వాలంటీరు సైన్యం

స్టాకుహోం, జనవరి 15:—

స్వీడెను దేశమునుండి మరొక పెద్ద వాలంటీరుపటాల మొకటి ఫిన్లాండుసహాయార్థమై ఫిన్లాండుకు చేరినది. ఈ పటాలంలో వెయ్యిమంది కలరు.

ఫిన్లాండుకు అమెరికా సహాయము

వాషింగుటను, జనవరి 15 —

అమెరికా ప్రభుత్వం ఫిన్లాండుకు ఏవిధంగా సహాయము చేయదలంచియున్నదో అవిషయమును తెలియజేయు ప్రకటనను అమెరికా పార్లమెంటుసభవారికి అందజేసెదనని అమెరికా ప్రెసిడెంటను రూజవెల్టుగారు చెప్పిరి. సైనిక సహాయముగాక తదితర విధమైన సహాయము మాత్రమే చేయబడును. యుద్ధసామగ్రిగాక తదితర సామగ్రులను అమెరికానుండి ఫిన్లాండు తెప్పించుకోవచ్చుననియు అందుకై ఫిన్లాండుకు అమెరికాప్రభుత్వం అప్పయిచ్చుననియు ఆవిషయమై ప్రెసిడెంటు రూజవెల్టుగారు వర్షించెదరనియు అమెరికా పార్లమెంటు అధికారి యొకడు చెప్పెను.

ఫిన్లాండులో 27 జిల్లాలపై బాంబులు

లండను, జనవరి 15:—

ఫిన్లాండులోని 27 జిల్లాలపై బాంబులు వేయబడెను 400 రష్యను విమానములు గత 8 రోజులలో వేయిబాంబులను వేసెను.

ఎస్టోనియాలో రష్యావారు తీసికొన్న కొన్ని రేవులనుండి రష్యను విమానములు బయలుదేరి పోవుచున్నవి.

ఫిన్లాండుయొక్క పడమటి కోస్తామీదను, దక్షిణకోస్తామీదను రష్యనువిమానములు దాడి జేయలుచుండుటవల్ల ఫిన్లాండు ప్రజలసమీపమున్న విమానాశ్రయములే వారికి శరణ్యముగా నున్నవి.

కారీలియను భూసంధివద్దనే ఫిన్లాండు దక్షిణ తీరంవద్ద ఫిన్లాండుయొక్క ముఖ్యవిమానాశ్రయములు కలవు.

ఫిన్లండు విమానాశ్రయములను రెండు వైపుల నుండియు అరికట్టి కత్తెరలో నొక్కినట్లుగా నొక్కివేయుటకు రష్యను లాలోచించుచున్నారు. రష్యాయొక్క విమానబలం అపారమైనది. ఫిన్లండుకు యితర దేశాలసాయము లభించినచో తప్ప రష్యనుల ధాటికి ఫిన్లాండు నిలువజాలదు. కాబట్టి ఫిన్లాండుకు ఇతరదేశాలనుండి విమానాలు ఎక్కువగా సప్లయి కావలసియున్నవి. ప్రపంచంలోని అన్నిదేశాల వారిని తనకు సాయముచేయవలసిన దనిన్ని రష్యా దండయాత్రలను ఆరికట్టుటకు తోడ్పడవలసిన దనిన్ని ఫిన్లాండు విజ్ఞాపించుకొనుచున్నది. లండనులోని ఫిన్లాండు రాయబారి రూటరుప్రతినిధితో చెప్పెను.

నార్వే తాటస్థ్యం

రష్యనులు భంగపరచుట

నార్వేప్రభుత్వంవారి ఆక్షేపణ

ఆస్లో, జనవరి 15:—

రష్యనువిమానాలు నార్వేమీదుగాపోవుచుండుట అక్రమమనియు హద్దుమీరి పంచరించుటయనియు నార్వే ప్రభుత్వం ఆక్షేపించుచు రష్యా ప్రభుత్వమున కక్షమరాయబారి ద్వారా తెలియజేసెను. 12-1-40 తేదీని 14-1-40 తేదీని రష్యను విమానాలు నార్వేపరిహద్దులను దాటి నార్వేలోనికి ఎగిరివచ్చెను. ఒక రష్యను విమానము నార్వేలో పాస్విక్కు నదివద్ద దిగెను. కాని వెంటనే తిరిగి ఎగిరిపోయెను.

నార్వే తటస్థంగానే యున్నది

ఆస్లో, జనవరి 15:—

నార్వేప్రభుత్వం ఫిన్లాండుకు సాయంచేయుటలేదనియు పూర్తిగా తటస్థముగానేయున్నదనియు నార్వేప్రభుత్వమువారు రష్యాప్రభుత్వానికి జవాబుయిచ్చిరని నార్వేదేశాంగమంత్రి యస్లోటుగారు చెప్పిరి.

స్వీడెను అధిక్షేపణ

లండను, జనవరి 15:—

స్వీడెనుదేశంలో పరిహద్దులవద్దనున్న లూలియా అను పట్టణమువద్ద రష్యను విమానములు బాంబులను వేసినందుకై స్వీడెనుప్రభుత్వం అధిక్షేపించుచు రష్యాకు తెలియజేసెను. (రూటరు)

ఇటలీ-హంగరీ సంప్రతింపు

దేనికొరకు?

రష్యాను ఎదిరించుటకొరకు కాదట

లండను, జనవరి 15:—

ఇటీవల ఇటలీయున్ను హంగరీయున్ను కలసి జరిపిన సంప్రతింపులు రష్యాను ఎదిరించు నిమిత్తమై కాదని హంగరీప్రభుత్వం తమ రాయబారి ద్వారా రష్యాకు తెలియజేసెను. (రూటరు)

అమెరికా విప్లవకారుల అరెస్టు

వారివశమందున్న ఆయుధసామగ్రి పట్టుకోబడెను

న్యూయార్కు, జనవరి 14:—

క్రిస్టియన్‌ఫ్రంటు అనుపేరుతో ఒకసంఘము అమెరికాలో వ్యవహరించుచున్నది. ఈసంఘం వారు అమెరికాలోని ప్రజాస్వామ్య ప్రభుత్వపద్ధతిని ధ్వంసం చేయుటకును, జర్మనులోవలె డిక్టేటరు ప్రభుత్వ పద్ధతిని ప్రతిష్ఠించుటకును అమెరికాలోనే ఒక ప్రజావిప్లవమును ప్రేరేపించుటకొరకై రహస్యంగా పని చేయుచున్నారు. ఈ కుట్రసంఘంలోనివారు 18 మంది అరెస్టు చేయబడిరి. వీరి వశమందున్న ఆయుధసామగ్రి నెలలో పాతిపెట్టబడియుండగా అది కూడా పోలీసువారిచే పట్టుకోబడెను. ఈ సంఘమువారు ఒక క్రీడావినోదసంఘంగా ఏర్పడినట్లు నటించుచు వ్యవహరించుచున్నారు.

అమెరికాలోని యూరులను రూపురూపుటకును ప్రజోపకారమైన కార్యాలను కార్యాలయములను అన్నింటిని పట్టుకొనుటకును ఈ సంఘము 20-1-40 తేదీని ఒకప్రబలయత్నము సాగించెను. యూరుల దినపత్రికయగు "ఫ్రాన్స్‌వర్డు" అను పత్రికయొక్క కార్యాలయముపై వీరు బాంబులు వేయదలచిరి. రేవుసుంకముల ఆఫీసు న్యూయార్కునగరంలోని పెద్ద పోస్టాఫీసులో అమెరికాలోని ప్రభుత్వ బ్యాంకులను పట్టుకొనుటకు వీరు ప్లాను వేసికొనియుండిరి.

అరెస్టుచేయబడిన 18 మందిలో జాన్‌కాసిడీ అనునతడు నాయకుడు. అతడు మిగిలినవారికి హిట్లరువంటి నాయకుడట.

చాలా బాంబులు తుపాకులు తోటాలు వారివి దొరికెను. గత 7 మాసాలనుండియు ఈకుట్రసంఘం పనిచేయుచున్నది. వీరిలో కొందరు అమెరికా రిజర్వుసైన్యములకు సంబంధించినవారు ఈ సంఘంలో పేరుకొలది మొబిలైజు చేరియున్నారు. అమెరికాప్రభుత్వపు అటార్నీ జనరల్ గారికోరికననుసరించి హూవరుగారు యీకుట్రసంఘపు వివరములను వెల్లడించిరి. (రూటరు)

నౌకా విఘాతములు

(*)

జర్మను జలాంతర్గామి నాశనము చేయబడెను

హాలండుదేశపు స్టీమరును జలాంతర్గామి ముంచెను

లండను, జనవరి 15:—

8 వేల టన్నుల స్టీమరగు "ఆలెండ్సుకెర్క్" అను హాలండుదేశపు స్టీమరు హాలండులోని ఆంటువర్పు రేవునుండి 4 వేల టన్నుల వస్త్రముల సరకు ఎక్కించుకొని దక్షిణాఫ్రికాకు పోవుచుండగా, ఇంగ్లీషుచానెలు ప్రదేశంలో ఉపాంటు రేవునకు 100 మైళ్లమారంలో జర్మను జలాంతర్గామిచే ముంచబడెను. నావను ముంచుటకు పూర్వము జలాంతర్గామిలోని జర్మనులు వచ్చి నావను సోదాచేసి చూచిరి. సోదాచేసిన పిమ్మటనే నావ ముంచబడెను. నావలో ప్రయాణీకులు లేరు. 65 మంది నావికులు కలరు. వీరిలో 28 యూరోపియనులు, మిగిలినవారు బ్రిటిష్ యిండియనులు. ఫెడోరా అను ఇటలీస్టీమరు నావికులనందరిని రక్షించెను. ఈ విధంగా సోదా చూచినపిమ్మట అది హాలండు నావ అని తెలిసికొని దానిని బుద్ధిపూర్వకంగా జర్మను జలాంతర్గామి ముంచివేసినందుకై హాలండు ప్రభుత్వాధికారులకు చాల ఆగ్రహము కలిగినది. ఆనావ ముంచముంచబడుటను గూర్చి మిగిలిన వివరములు తెలిసినవే తప్ప హాలండుప్రభుత్వం యీవిషయంలో తమ అభిప్రాయమును ప్రకటింపజాలదు.

లండను, జనవరి 16:—

జర్మను జలాంతర్గామి నాశనం

నిన్న జర్మను జలాంతర్గామి ఒకటి ఉత్తర సముద్రంలో నాశనం చేయబడెను. ఇంగ్లండు కోస్తాలో పహరాతిరుగుచున్న విమాన మొకటి జలాంతర్గామిని చూచెను. దానిమీద బాంబులను వేసెను విమానం సముద్రనీటి మట్టము మీదకు కొంచెం ఎత్తుగా ఎగురుచు బాంబులనువేసెను. బాంబులను వేసినతర్వాత 40 గజముల చుట్టు ప్రదేశంలో ఆనీటిమీద చమురు తేలుచుండెను. నీటి బుడగలు కూడ వచ్చెను. కొంతసేపటికరకు ఆప్రాంతంవద్దనే ఆ విమానము ఎగిరెను. కాని జలాంతర్గామి కన్పించలేదు. (రూటరు)

భారతదేశమునకు పార్లమెంటరీ రాయబారం

మాంచెస్టరు గార్డియను సూచన

ఏకీభావము సమకూర్చుటకు

లండను, జనవరి 16:—

"కాంగ్రెసు మంత్రివర్గములు రాజీనామాల నిచ్చినప్పటినుండియు రాజప్రతినిధిగా రూరక గడపుటలేదు. ఆసదధికారిత్యా చాలమంది తో ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనను తొలగించు మార్గముల గురించి అనేకమందితో సంప్రదింపులు సాగించుచునే యున్నాడు.- అని మాంచెస్టరు గార్డియను పత్రిక నేడు సంపాదకీయమున జెలుపుచు నీక్రిందివిధముగ వ్రాయుచున్నది. "కాని, ఇప్పటికంటె ఎక్కువ త్వరితంగాను కృతనిశ్చయంతోను, గట్టిప్రయత్నం చేసినచే తప్ప పరిస్థితులు కొలదికొలదులలోనే విషమించు ప్రమాదము సంభవించును."

కాశీ విశ్వవిద్యాలయమున సర్ మారిస్‌గ్వయరుగా రొవర్చిన "అత్యంత వివేకపూర్వితి" మన ఉపన్యాసమును మాంచెస్టరు గార్డియనుపత్రిక ప్రశంసించుచు, వారు సూచించినట్లు, ఈ సమస్యల పరిష్కరించుకొనుటకు అపారమగు ఓర్పు, సహనము, సౌహార్దము బాధ్యతాపరిజ్ఞానము, ఏకాదర్శ సాధనకొరకు కృతనిశ్చయులై యున్నవారియందు, అన్యోన్య భావము అవసరమని తెలిపెను. భారతదేశమునందన్నిపక్షములవారియందునుగూడ, ఒకరి అభిప్రాయముల మరియొకరు ఆదరభావముతో అర్థమొనర్చుకొని సద్గుబాటుచేసుకొనుటకు కిప్పటికంటె యెక్కుడు సంసిద్ధముగ నున్నచోగాని, నిరాలస్యముగ సుస్థిరమగు సమాధానము కుదురజాలదు. కామన్సుసభాసభ్యులలో కొంతమంది బ్రిటిషుప్రభుత్వంవారి అంగీకారంలో ఈ సమయమున భారతదేశమునకు రాయబారముగ జనరెడల సెంకయు బాసుండును. వారచటికి జని భారతీయుల అభిప్రాయములను వారికష్టసుఖములను తాము తెలుసుకొని, బ్రిటిషు అభిప్రాయములవారికి నచ్చునటుల తెలియజరచుటకు ప్రయత్నింపవలెను. ఈ మహాసమస్యకు సంబంధించిన అన్నిపక్షములవారితోను పరిచయ మేర్పరుచుకొని వారిని ఏకముఖమునకుదెచ్చి, పరస్పర విశ్వాసముల నేర్పరుపవలెను. (రూటరు)

హాలెండు - బెల్జియములకు జర్మను భయము

త్వరితమగు సైనికసన్నాహములు

ఈనెలలోనే దండయాత్ర సాగునా?

ఆంస్టర్డం, జనవరి 15:—

హాలండు మీదుగా జర్మను సేనలు దండెత్తగలవు గనుక హాలండు ప్రభుత్వం స్వదేశ సంరక్షణకై చేయవలసిన బందోబస్తులను నేడు కొంచెం ఆపిరి. హాలండు ప్రభుత్వం యుద్ధానికి సర్వదా సన్నాహములను చేయవలసినదే కాని, వెంటనే యీస్థితి కలుగనున్న ప్రమాదం ఏమీలేదు అని హాలండు ప్రభుత్వాధికారులు రూటరు ప్రతినిధితో చెప్పిరి

జర్మను సేనలు హాలండు సరిహద్దులవద్దను, బెల్జియం సరిహద్దులవద్దను ఎక్కువగా చేర్చబడియున్నది. బెల్జియం సరిహద్దువద్ద కంటె హాలండు సరిహద్దువద్దనే ఎక్కువగా చేర్చబడుచున్నవి. బెల్జియంమీదకు జర్మనసేనలు దండెత్తితే హాలండు జోక్యం కలుగజేసికొనకుండా తటస్థంగా ఉండడమే బెల్జియంకు క్షేమకరము కాని, హాలండుమీదకు జర్మనులు దండెత్తితే బెల్జియం విధిగా జోక్యం చేసికొని పోరాడవలెను. కనుక రెండు ప్రభుత్వాలు కలిసి సంప్రతించుచున్నవి.

హాలండులోని ఆంస్టర్డం నగరంలో ఒక జర్మను కంపెనీయొక్క అంగడియొక్క అద్దమును ఎవడో పగులగొట్టెను.

బెల్జియంలో హడావుడి

బ్రస్సెల్సు, జనవరి 15:—

బెల్జియంనుండి జర్మనీకి పోవుపట్టి రహదారి మార్గములు కొలదివారాల నుండియు ప్రతిరాత్రి మూసివేయబడుచుండెను. ఇప్పుడు బెల్జియం ప్రభుత్వం తమ సైన్యమునంతను ఆయత్తము చేసినందువల్ల బెల్జియంప్రజలకు ఆందోళన భయం తగ్గినది. జర్మనీకి బెల్జియంకు మధ్య రహదారీలు రైళ్లు మామూలు ప్రకారంగానే సాగుచున్నది.

హాలండులో మందుప్రేలుట

హేగ్, జనవరి 15:—

హాలండులో నింగెను పరగణాలోని తూర్పు భాగమందు సైనికమకాములలో ఒక చోట మందుసుందు ప్రేలెను. ఇద్దరు సోల్జరులు మరణించిరి. నలుగురు గాయపడిరి.

జర్మనుల ప్రకటన

జర్మను ప్రభుత్వాధికారులిట్లు ప్రకటించిరి. జర్మనుసేనలు హాలండుమీదుగా బెల్జియం మీదుగా దండెత్తివచ్చుటకు సిద్ధముగానున్నవని బ్రిటిషువారును ఫ్రెంచివారును హాలండు బెల్జియములను బెదరుపుట్టించుచు పత్రికలలో వ్రాసినందు బెల్జియములు తమ సైన్యములను సిద్ధపరచుటట్లుగా చేసెను.

ఫ్రెంచిప్రధానితో బెల్జియం రాయబారి మాట్లాడుట

ప్యారిస్, జనవరి 15:—

నేటిసాయంకాలం ప్యారిస్ నగరంలో ఫ్రెంచి ప్రధానితో బెల్జియం రాయబారి సంభాషించెను.

ఈనెలలో జర్మను దండయాత్ర సాగగలదు

స్టాకుహోం, జనవరి 15:—

ఈనెలలోనే జర్మను సేనలు దండయాత్ర సాగింపవలెనని ఇదివరకే ఏర్పాట్లు జరుగుచుండెను. చలి అమితమగుచున్నది. అందువల్ల జలమయమైనవర్షబడు హాలండు దేశంలోనికి గడ్డకట్టిన ప్రదేశముమీదుగా జర్మను సేనలు సులభంగా పోగలవు.

ఇటీవల క్రిస్మసు పండుగ దినములలో పశ్చిమ రంగంలోని జర్మను సేనలను హిట్లరు సందర్శించెను. వైత్ర, వైశాఖముల నాటికి యుద్ధపూర్తియగునని హిట్లరు ఆ జర్మను సైనికులతో చెప్పెనట. కాని యీరీతిగా హిట్లరు వారితో చెప్పెనను మాట అసత్యమని బర్లిన్సులోని అధికార్లు చెప్పుచున్నారు.

బ్రిటిషు అధికారుల అభిప్రాయము

హిట్లరు హఠాత్తుగా దండెత్తును

లండను, జనవరి 15:—

హిట్లరు ఎప్పుడు దండయాత్ర సాగించినను హఠాత్తుగా ముందు హెచ్చరిక యివ్వకుండా సాగించును. అయినప్పటికిని, హాలండు బెల్జియములు ముందుగా యిప్పటినుండియు సిద్ధమై యుండుట మంచిదే.

ఇటు హాలండు బెల్జియములమీదను తాను దండెత్తుచున్నట్లుగా హిట్లరు నటించి హఠాత్తుగా, యూరోపుఖండ తూర్పు భాగంలోని రాజ్యాలమీద అనగా రుమేనియా మున్నగు రాజ్యాలమీద హిట్లరు తలపనితలంపుగా దండయాత్ర సాగింపవచ్చును. తూర్పు అయిరోపాలోను, మధ్య అయిరోపాలోను మంచు కరగిపోవుట కారంభించింది. కాని హాలండులో ప్రారంభించలేదు. కనుక ఆ తూర్పు రాజ్యాల మీదనే తన దండయాత్ర సాగించుటకు అవకాశములు ప్రస్తుతం అనుకూలంగా ఉన్నవి.

(రూటరు)

సిసిలీలో భూకంపం

లండను, జనవరి 15:—

సిసిలీలో నేటి సాయంకాలం భూమి రెండు సార్లు కంపించెను. ఇద్దరు మరణించిరి, చాలమంది గాయపడిరి. కొన్నిభవనములు కూలిపోయెను.

(రూటరు)

పశ్చిమరంగం

(*)

జర్మనులు పెద్దఫిరంగుల నుపయోగించుచుండుట

ఒక జర్మనువిమానం పడగొట్టబడెను

లండను, జనవరి 15: —

చాలా దూరంవరకు ఫిరంగినుండు హోగల పెద్ద ఫిరంగులను జర్మనులు పశ్చిమరంగంలో కాల్చుచున్నారు. ఫ్రాన్సు సరిహద్దులను దాటి ఫిరంగినుండ్లువచ్చి ఫ్రాన్సులో పడుచున్నవి. అందువల్ల ఫ్రాన్సు సరిహద్దులవద్దనుండి 60 మైళ్ల వరకుగల ప్రాంతంలోని ఫ్రెంచిగ్రామాలలో ఉండే ప్రజలు ఆగ్రామాలను ఖాళీచేసి పోవలెనని ఫ్రెంచి ప్రభుత్వమువారు ఉత్తరువుచేసిరి. ఆ గ్రామాలు కొన్ని ఖాళీచేయబడెను.

జర్మను ఫిరంగి గుండ్లు మోసెల్లీనదిని దాటి లక్సెంబర్గులో వచ్చి పడెనని లక్సెంబర్గునుండి వార్తలువచ్చెను.

ఆస్ట్రియాపై బ్రిటిషువిమానాలు

పారిస్, జనవరి 15:—

బ్రిటిష్ విమానాలు వేసుయాయుటకై ఆస్ట్రియామీదను బోహీమియామీదను ఎగురుచుండుటవల్ల ఆస్ట్రియాముఖ్యనగర మగు వియన్నాలో రాత్రివేళలందు దీపము లార్పివేయబడవలెనని ఉత్తరువులు జారీచేయబడెను. కాని నేలబొగ్గు ఖర్చును తగ్గించుటకే యీ ఏర్పాట్లు చేయబడుచున్నవని ప్రభుత్వాధికారులు ప్రకటించిరి.

బ్రిటిషు సోల్జరులకు సెలవు లేదు

లండను, జనవరి 15:—

ప్రస్తుతం పశ్చిమరంగంలోని బ్రిటిషు వైమానికదళంలోని సైనికులకు ఎవరికి సెలవు యివ్వబడదు. ఇదివరకే సెలవుకై కొనియున్నవారిని యీ ఉత్తరువు బాధించదు.

జర్మనువిమానం పడగొట్టబడెను

ప్యారిసు, జనవరి 15:—

రెండు ఫ్రెంచి విమానములచే ఒక జర్మను విమానము పడగొట్టబడెను. ఆ జర్మనువిమానంలోని ముగ్గురు జర్మనులు ఖైదీలుగాపట్టుకోబడిరి.

లండను, జనవరి 15:—

గతరాత్రి బ్రిటిషు విమానాలు జర్మనీ వాయవ్య భాగమందు ఎగిరెను. ఆ విషయమై జర్మను రేడియోలో ప్రకటింప బడలేదు. అట్రియా మీదను, జెకోస్లోవేకియామీదను బ్రిటిషు విమానాలున్ను ఎగిరినప్పుడుమాత్రం బ్రిటిషు విమానాలు వచ్చినవని జర్మను రేడియోలో ప్రకటన చేయబడెను. (రూటరు)

అమెరికా కోస్తా సముద్రపు హద్దు

300 మైళ్లవరకు వ్యాపింపచేసుకొనుట

బ్రిటిషు ప్రత్యుత్తరం

లండను, జనవరి 15:—

అమెరికా కోస్తా నుండి 300 మైళ్ల వరకు విస్తరించిన సముద్రభాగములో ఏరాజ్యముయొక్క నావలున్ను ప్రవేశించి యుద్ధముచేయరాదనియు అది సంరక్షిత సముద్ర మండలముగా పరిగణింపబడవలెననియు అమెరికను రాజ్యాలు పెనామా వద్ద సభచేసి తీర్మానించెను.

ఇటీవల గ్రాఫ్‌స్వీ అను జర్మను యుద్ధనావతో బ్రిటిషు యుద్ధనావలు అమెరికాసముద్రము సమీపమునను యుద్ధము చేసెను. పెనామాసభలో అమెరికను రాజ్యాల తీర్మానమునకు భంగకరముగా నున్నదని బ్రిటిషువారికి తెలియజేయబడెను. అందుకు బ్రిటిషువారిట్లు జవాబు పంపిరి:—

ఆపరిరక్షిత సముద్రతీరములో జర్మను నావలు భద్రంగా శరణు కోచ్చియుండుటకు వీలులేకుండా బందోబస్తులు చేయుబడినచే తప్ప పెనామా సభలోని అమెరికను రాజ్యాల తీర్మానము ప్రకారంగా సముద్రహద్దుపరిమితిని గౌరవించి ప్రవర్తించుటకు, బ్రిటిష్‌వారికి వీలులేదు. ఆ సముద్రమండలమును అమెరికను రాజ్యాలవారు బందోబస్తుగా రక్షించి కాపలాకాయుచుండవలెను. అట్టి బందోబస్తులను అమెరికను రాజ్యాలు చేయనియెడల వారి దేశాలకు సమీపంగా యుద్ధం జరుగవలసి వస్తుంది. (రూటరు)

"కొలంబసు" నావలోని జర్మనులు

అమెరికానుండి రష్యామీదుగా జర్మనీ చేరెదరు

న్యూయార్కు, జనవరి 15:—

"కొలంబస్" అను జర్మను నావ ధ్వంసమైనది. దానిలోని జర్మనులు 418 మంది, సైన్యంలో చేరుటకు తగినవయస్సు గలవారు అమెరికానుండి బయలుదేరి వచ్చిరి. వీరు జపానునుచేరి అచటనుండి రష్యామీదుగా జర్మనీకి వెళ్లెదరు. (రూటరు)

హెూరుబెలీషాగారి ప్రకటన

లేపు పార్లమెంటులో చేయుదురు

లండను, జనవరి 15:—

బ్రిటిషు యుద్ధమంత్రిపదవికి రాజీనామా నిచ్చిన హోరుబెలీషాగారు లేపు పార్లమెంటు సభలో తమ స్వవిషయమునుగూర్చి చెప్పెదరు. ఆ విషయమై సభలో రగడ ఏమిన్ని జరుగదు. అటుపిమ్మట, చేంబర్లెనుగారు యుద్ధసర్వాలోకనము చేసెదరు. హోరుబెలీషాగారిని గూర్చి ప్రారంభంలో ప్రస్తావించెదరు. (రూటరు)

జపాను క్రొత్తమంత్రివర్గం

అడ్మిరలు యోనాయిగారు ప్రధాని

టోకియో, జనవరి 15:—

అడ్మిరలు యోనాయిగారు ప్రధానమంత్రిత్వం వహించి తమకు అనుచరులైనయితరమంత్రులను నియమించుచున్నారు. నేడు యీ నియామకం పూర్తికాగిలదు. జపాను సైనికపక్షమంత యును యోనాయిగారిని ఆమోదించి అభిమానించియున్నది. అరీటాగారు విదేశాంగమంత్రిగా నున్నారు. జనరలు సోటాగారు యుద్ధమంత్రిగా నియమింపబడిరి. నాకాదళ శాఖా మంత్రిగా యోషిడాగారు నియమింపబడిరి. (రూటరు)

అమెరికా - జపాను వర్తకపు ఒడంబడిక

తిరిగి వ్రాసికొనబడదు

వాషింగుటను, జనవరి 15: —

అమెరికా - జపాను వర్తకపు ఒడంబడిక 26-1-40 తేదీతో అంతమగును. దానిస్థానే తిరిగి క్రొత్త ఒడంబడికను వ్రాసుకొనుటకు అమెరికా అంగీకరించుటలేదు. చైనాలో జపానువారు ఆక్రమించిన ప్రాంతంలో ఉన్నటువంటి అమెరికనుల విషయంలో అవటి జపాను అధికారులు న్యాయంగా మర్యాదగా ప్రవర్తించెదరనుటకు తగిన గ్యారంటీ యివ్వబడినచేతప్ప అమెరికావారు జపానుతో తిరిగి వర్తకపు ఒడంబడికను వ్రాసికొనరట. (రూటరు)

రష్యను స్టీమరును బ్రిటిష్‌వారు సోదాచేయుట

రష్యను కెప్తాను అధిక్షేపణ

హాంకాంగు, జనవరి 15:—

చైనాలోని బ్రిటిష్‌వారిదగు హాంకాంగురేవులో "సెలెంగా" అను రష్యను స్టీమరు నిరోధింపబడెను. దానిలో యుద్ధనిషిద్ధ వ్యాపారపు సరకులున్నవేమో పరిశీలింపబడెను. అయిరోపాయుద్ధారంభమైన పిమ్మట చైనా సముద్రతీరమందు యీరీతిగా బ్రిటిష్‌వారిచే నిరోధింపబడిన మొదటి నావ యిదియే. ఇందుకు అధిక్షేపించుచు ఆ నావయొక్క కప్తాను రష్యా ప్రభుత్వానికి తంతివార్త నంపెను. (రూటరు)

టర్కీకి అప్పు

435 లక్షల పౌనులు

అంకారా, జనవరి 15:—

ఫ్రాన్సు ఇంగ్లాండులు టర్కీతో వ్రాసుకొన్న ఒడంబడికప్రకారంగా, టర్కీకి అప్పుగా 250 లక్షల పౌనుల కిమ్మతుగల ఆయుధ సామగ్రి సప్లయి చేయబడును. 150 లక్షల పవుసుల కిమ్మతు గల బంగారం యివ్వబడును.

మామూలు వర్తక వాణిజ్యాలలో 1250 లక్షల పవుసులవరకు తిరుగుబేరంగా సరకులు సప్లయి చేయబడును.

టర్కీలోనుండి ఎండిన పళ్లు, ఖర్జూరకాయలు ఇతరకాయల ప్రతి సంవత్సరం 100 లక్షల పౌనుల కిమ్మతు గలవి ఫ్రాన్సు ఇంగ్లాండులు తెప్పించుకొనును.

ఇదివరలో బ్రిటిషు ఫ్రెంచివారి ఖాతాల బాపతుపరిష్కారంకాకుండా నిల్వలోనున్న పద్దు మొత్తములు వెంటనే పరిష్కారంచేసికోబడును. (రూటరు)

లండను - కలకత్తా విమానం విరిగెను

ప్రాణనష్టం కలుగలేదు

లండను, జనవరి 15:—

కలకత్తాకు రావలసిన బ్రిటిష్ రహదారీ విమానం లండనులోని విమానాశ్రయంలో పైకి లేచుచుండగా విమానాశ్రయమును దాటి ప్రక్కనున్న ద్రాక్షతోటయొక్క కంచెకు డీకొని పాడైపోయెను విమానంలోని ఒక్క ఆఫీసరుకు మాత్రం కొంచెం దెబ్బతగిలెను 7 గురు ప్రయాణీకులు కలరు. ఎవరికిని దెబ్బతగులలేదు. ప్రయాణీకులలో కలకత్తా నివాసియగు సర్ థామసు లాండ్సుగారొకరు కలరు. రేపు మరొకవిమానం బయల్దేరును. (రూటరు)

నేను ఆంధ్రుడనని గర్వించుచుందును

ఆంధ్ర మహాసభా సన్మానపత్రమునకు మేజరు నాయుడుగారి జవాబు

నేను జేసినదంతా ఆంధ్రదేశము యొక్క ఘనతయే!

మద్రాసు, జనవరి 16:—

నిన్న సాయంత్రం విక్టోరియా పబ్లికుహాలులో ప్రపంచ విఖ్యాత ఆంధ్ర క్రికెటు యోధుడైన మేజరు కొణిజేటి కనకయ్యనాయుడుగారికి ఆంధ్ర మహాసభా స్థాయిసంఘమువారు స్వాగతపత్రము సమర్పించారు. సభకు ఆంధ్రప్రముఖులు, పౌరులు చాలామంది విచ్చేసారు. న్యాయమూర్తి బి. సోమయ్యగారు, గౌ॥ బులుసు సాంబమూర్తిగారు, పిఠాపురం యువరాజుగారు, యం. బాలయ్యగారు, వి. గోవిందరాజాచారిగారు, డా॥ లక్ష్మీపతిగారు, బి. యస్. మూర్తిగారు, ఇంకా అనేక మంది విఖ్యాతాంధ్రులు సభ నలంకరించారు.

గౌ॥ న్యాయమూర్తి పాలవెంకటరమణారావునాయుడుగారు అధ్యక్షతి వహించారు.

అధ్యక్షులవారు తమ ప్రారంభోపన్యాసమునందు మేజరు సి. కే. నాయుడుగారి క్రీడా ప్రశస్తిని ప్రశంసించి, చెన్నపురి ఆంధ్ర మహాసభా భవనమున మేజరు నాయుడుగారి చిత్రపటమును స్థాపించవలసినదని తత్సభాధ్యక్షులైన మహర్షి సాంబమూర్తిగారిని కోరిరి. శ్రీ వెంకటరమణారావుగారు తమ ఉపన్యాసమున నిట్లు పల్కిరి: —

మేజరు సి. కే. నాయుడుగారు ఆంధ్రదేశ విఖ్యాత పుత్రులలో నొకరు. యావద్భారత దేశములోను ప్రతి యింటను నాయుడుగారి పేరు మారుమ్రోగుచుండును. ప్రసిద్ధ క్రికెటు ఆటగాండ్రందరు నాయుడుగారు ప్రపంచంలోని ఉత్తమోత్తమ క్రికెటర్లలో నొకరని ఒప్పుకొనుచున్నారు. 1932 లో భారతీయ జట్టు ఇంగ్లాండుకు వెళ్లినప్పుడు నార్తాంప్టనులో మేజరు నాయుడుగారు 106 పరుగులు చేసిరి. వారిని తొలి ఘట్టములోనే అవుటు చేసే అవకాశమును పోగొట్టుకొనిన జట్టుగారు అందుకు సంతోషిస్తూ, అంత ప్రశస్తమైన బాటింగును తాము చూడలేదనిరి. వారి తర్వాత ఆటలు కూడ చక్కగా నుండినవే. నాయుడుగారు జన్మకాల క్రికెటరు. వారికి ఆటయే ప్రధానము. ఎన్నిపరుగులైనవనుచు వారు గుణించారు. వారు అప్పుడప్పుడు బాటింగు చేసిన, చక్కగా నుండును. వారు కొట్టే ప్రతి దెబ్బ ఉత్తేజకరంగా నుండును. వారు బౌలుచు త్రిప్పేవిధము, సౌలభ్యము, అందము - అన్నీ అద్భుతమైనవి. మొన్నజరిగిన ప్రెసిడెన్సీ పందెములో వారు బౌండకికంపిన రెండు దెబ్బలు ఇతరులకు అనుకరింపశీలులేని అందంతో కొట్టబడినవి. ఇతరులకు ప్రోత్సాహకరముగా నుండునట్లు వారి చిత్రమును చెన్నపురి ఆంధ్రమహాసభా భవనమున ఉంచవలసినదని మహర్షి సాంబమూర్తిగారిని నేను కోరుచున్నాను.

తర్వాత ఆంధ్రమహా సభాధ్యక్షులైన మాడభూషి అనంతశయనం ఎం. ఎల్. ఏ. (కేంద్ర) గారు మేజరు నాయుడుగారికి స్వాగతపత్రమును ఇంగ్లీషులో చదివి సమర్పించిరి. దానినే తెలుగులో శ్రీ సామి వెంకటాచలం చెట్టి ఎం.ఎల్. ఏ. (కేంద్ర) గారు చదివి సమర్పించిరి. తెలుగు స్వాగత పత్రము నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడినది.

మేజరు నాయుడుగారి జవాబు

స్వాగత పత్రమునకు జవాబు చెప్పుచూ, మేజరు సి. కే. నాయుడుగారు తొలుత ఇంగ్లీషులో నాలుగు మాటలు చెప్పి, తాము తెలుగులో జవాబు చెప్పుట సభాసదులకు కొత్త గాబట్టి, తామింత తెలుగు అర్థం బాగా చేసుకొనేవారి యెదుట మాట్లాడటం ఇదే ప్రథమ పర్యాయం గావున రెండు మాటలు చెప్పెదమని యిట్లు పలికినారు:—

నేను ఆంధ్రుడనని గర్వించుచుందును

"ఈ నాడు మీరందరు నన్ను ఇంత గౌరవించినందులకు తమకు నేను చాల కృతజ్ఞుడను. మీ ప్రేమకు, మీరిచ్చిన గౌరవమునకు నాయనఃపూర్వకములైన నమస్కారములను అర్పించుచున్నాను.

నేను ఆంధ్రరాష్ట్రము విడిచి అన్యరాష్ట్రములలో నివసించుచున్నను గాలోనున్న ఆంధ్రత్వమును ఎప్పుడు నా మరవలేగాం. దూరమున నున్నను ఆంధ్రాభ్యుదయమును ఎప్పుడును కోరుచునుంటిని. నేను ఆంధ్రుడనని గర్వించుచుందును.

ఆంధ్ర దేశపు ఘనతయే

"నేను క్రికెటురంగమున చేసినది ఏమి అయినను నన్నయోడల అది నా గొప్పతనముగ భావించను. అది అంతయు ఆంధ్రదేశముయొక్క ఘనతయే యని భావించుచుందును.

క్రికెటు అంతర్జాతీయమైన న్యాయమూ క్రీడయైయున్నది. ఇది సమస్తజాతి, మత, దేశ, ఖండవిభజనలను దాటి, విశ్వమానవ సౌభ్రాతృత్వమును చాటుచున్నది. ఈ సంస్థయొక్క ముఖ్యోద్దేశమును గ్రహించినచో, ఈ ప్రపంచమున ఇన్ని అశాంతులు, కలవరములు ఉండవు కదా?

నేను విస్తారముగ మాటలాడ లేనందుకు క్షమింపవలెను. నాయెడల భావమును గ్రహించి నాయొక్క అత్యంత కృతజ్ఞతాపూర్వకవందనములను గ్రహింప ప్రార్థించుచున్నాను.

ఆంధ్రమహాసభకును, ఆంధ్రజాతికిని, ఆంధ్ర దేశమునకును భగవంతుడు సర్వశ్రేయముల నిచ్చుగాక!

ఆంధ్ర క్రీడాయోధులకు ప్రకటన అవసరము

ఇట్లు తెలుగులో పల్కి, తర్వాత ఇంగ్లీషులో మేజరునాయుడుగారు మాట్లాడుచూ ఇట్లనిరి.

నాకు క్రికెటుపేరు తెలిసినది మొదలు నేను క్రికెటు ఆడుచున్నాను. నేను ఇన్నిపరుగులు చేసాను, ఇన్నివికెట్లు తీసుకొన్నాను.-అని అధ్యక్షులు తెలిపారు. నేను ఎప్పుడును ఆ రికార్డు లుంచుకొనలేదు. ఆలా రికార్డు లుంచుకొనుట, వానిని గురించి తామే ప్రస్తావించుట క్రికెటు కానే కాదని నాకు బోధపరచబడినది. నవ్వు క్రికెటులో మొత్తం కన్నా గుణముకావాలి. ఆటయొక్క ప్రతిభాగంలోను ఏ విధంగా ఆడవలెనో అదే ముఖ్యమయిన అంశము. ఆంధ్రులకు ఆటలంగు ఉత్సాహము ఎక్కువగా నున్నది. అది ఇంకా ఎక్కువయి, క్రికెటు అభివృద్ధి పొందునని నేను కోరుచున్నాను. ఆంధ్రులలో మంచి ఆటగాండ్రు ఉన్నారు. కాని, వారిని గురించి ఎక్కువ ప్రచారణ జరగాలి. ఈ కాలంలో ప్రతివిషయానికి ప్రచారణ అవసరము. మన ఆంధ్రదేశపు సుయోధనులు చూడండి, చాలా గొప్ప ఆడగాండ్రున్నా, వారికీర్తి విస్తారంగా ప్రచారం కాలేదు. ఆంధ్రులు క్రికెటులోను ఇతర ఆటలలోను బాగా అభివృద్ధిచెంది, ఇండియా రికార్డులు, ప్రపంచం రికార్డును మించిపోగలదని నేనాశిస్తున్నాను.

నే నొక్కడిని చాలనా?

రాష్ట్రోత్తరములలో మీవాళ్లింకా ఎక్కువ మంది ఎందుకు రాలు, అని నన్నొకమిత్రులు అడుగుచుంటారు. నేను వారికి ఒకటే సమాధానము చెప్పుతాను. "మీరు ఆంధ్రులజోలికి పోకండి. వారు సామాన్యులు గారు. మీకు నే నొక్కడిని చాలనా?" అని చెప్పుచూ నాయుడుగారు తమ ఉపన్యాసం ముగించారు.

సామి వెంకటాచలం శ్రేష్టిగారి వందనార్పణముతో సభ ముగిసినది.

కరాచిమేయరు మదరాసుకు ప్రయాణం

బొంబాయి, జనవరి 15:—

కరాచి మేయరు ఆర్. కే. సిధ్వాగారు మద్రాసుకు వెళ్లుచు. ఇవాళ బొంబాయి వచ్చారు. రేపు మద్రాసు ఎక్స్‌ప్రెస్సులో మద్రాసుకు బయలుదేరగలరు. (అ. ప్రె.)

వ్యాయామక్రీడలు

రంజీట్రోఫీ క్రికెటు

సంయుక్తరాష్ట్రము బెంగాలు జట్టును ఓడించుట

కలకత్తా, జనవరి 15:—

రంజీట్రోఫీ అంతర్రాష్ట్రీయ క్రికెటు పందెములలో యింతికుపూర్వము మధ్య ఇండియా జట్టును ఓడించిన సంయుక్తరాష్ట్రపు జట్టు నేడు పై పందెముల గత వత్సరపు విజయులను బెంగాలు జట్టును మొదటి ఇన్నింగు లెక్కప్రకారం ఓడించెను.

యు. పి. జట్టు అంతర్రాష్ట్రీయ పందెముల ఇంటర్‌జోను సెమిఫైనలులో జనవరి 27, 28, 29 తేదీలందు హైదరాబాదు జట్టును ఎదుర్కొనును.

పరుగుల సంఖ్యలు:—బెంగాలు జట్టు 280 మరియు 168. యు. పి. జట్టు 295 మరియు 8 గురికి 124. (అ. ప్రె.)

వై. సింగ్ కపూర్‌ను ఓడించుట

అలహాబాదు సింగిల్సు ఫైనలు

అలహాబాదు, జనవరి 15:—

సెంట్రల్ ఇండియా టెన్నిసు పందెముల సింగిల్సు ఫైనలులో వై. సింగు, డి. యస్. కపూరును 6-3, 7 5, 2-6, 6-3 తో ఓడించి బిరుదము గెలిచెను.

డబుల్సు కడపటి ఆటలో కే. సెన్, యస్. సెన్ గార్లు, వై. సింగు, బి. పి. సింగుగార్లను ఓడించిరి. 6-2, 6-4, 6-2. (అ. ప్రె.)

* * *

అంతర్విశ్వవిద్యాలయ హాకీ పందెములు

లక్నో, జనవరి 15:—

ఇండియన్ హాకీ ఫెడరేషను గౌరవ కార్యదర్శి యిట్లు వ్రాయుచున్నాడు. అంతర్విశ్వవిద్యాలయ హాకీ పందెములకు లక్నో, బెనారెస్, అలిఘర్, ఢిల్లీ, పంజాబు విశ్వవిద్యాలయములు పోటీచేయునట్లు తెలిపియున్నవి. అలహాబాదు, పాట్నా, నాగపూరు విశ్వవిద్యాలయముల జట్లు పోటీచేయునని ఎంచబడుచున్నది. కలకత్తా, మైసూరు, హైదరాబాదు విశ్వవిద్యాలయములు పోటీచేయనట్లు తెలిపియున్నవి. ఇతర విశ్వవిద్యాలయములనుండి ప్రత్యుత్తరములు రాలేదు. ఇప్పటికి పోటీచేయని విశ్వవిద్యాలయము లన్నియు లక్నో విశ్వవిద్యాలయమునకు చెందునట్టి డా॥ ఏ. సి. చాటర్జీగారికి జనవరి 20 తేదీలోపుగా వ్రాయవలెను. (అ. ప్రె)

చెన్నపురి ఆంధ్రమహాసభవారు నిన్నటి దినమున ప్రపంచవిఖ్యాత ఆంధ్ర క్రికెటు యోధుడగు మేజరు సి. కె. నాయుడుగారికి సన్మానపత్రమునర్పించి సత్కరించిరి. ఈ చిత్తరువున మొదటి వరుసలో మధ్య సి. కె. నాయుడుగారు, వారి ప్రక్కను గౌ॥ సాంబమూర్తిగారు, న్యా॥ వేంకటరమణరావు, సోమయ్యగార్లు ఎడమవైపున శ్రీ అనంతశయనంఅయ్యంగారు, పిఠాపురము యువరాజాగారు గలరు.

"వీర అభిమన్యు"

మదరాసు, జనవరి 16:—

చెన్నపురి ఆంధ్రమహాసభవారు మొన్న ఆదివారం సాయంకాలం 6 గంటలకు "వీర అభిమన్యు" అను నాటకమును మాజీమంత్రి టి. ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను ప్రదర్శించారు. ఈ నాటకమును రచించిన శ్రీ ఊటుకూరి సత్యనారాయణగారిని, నాటక ప్రదర్శనకర్తలు శ్రీ వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రుల్లుగారు 116 రూపాయలు, శాలువలతో సత్కరించారు. తర్వాత ఊటుకూరి సత్యనారాయణగారు యీ సన్మానము ఆంధ్రమహాసభ తరపున జరిగినందులకుగాను కృతజ్ఞతను తెలుపుచు రచించిన పంచరత్నములను శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లుగారు చదివారు. అనంతరము రంగపూజ జరిగింది. ఈ సందర్భమున నిరువురు బాలికలు హారతులతో దేవాలయము ముందు నృత్యగీతకాలక్షేపములప్పలుచుంటె, లోనుండి ఈశ్వరుడు తాండవనృత్యము సల్పుచు నెలపల కరుదెంచెను. పిదప మామూలు నాటకము ప్రారంభించబడింది. దీనిలో పాల్గొనిన నటీనటులందరు నాటకరంగమున ఆరితేరినవా రగుటచే ప్రారంభము నుండి అంత్యమువరకు గూడ తమతమ పాత్రల చక్కగా నిర్వహించియున్నారు. నాటకము గూడ చాల ప్రబోధకరముగను, రసవంతముగా నుండి ప్రేక్షకులకు ఆధునికయుద్ధతంత్రమందలి మోసములను, అధర్మప్రవర్తనలను ఖండించుచు, ధర్మబద్ధమైన యుద్ధకౌశలము, రాజతంత్రములను గూర్చిన అభిమన్యుని పల్కులు చాల ఉద్రేకపూరితముగ నున్నవి. ఓక్కబాలుని సంహరించుటకుగాను పలువురు యోధానుయోధులు కుట్రలుపన్ని పద్మవ్యూహము నిర్మించుటయు, దానిలో యీబాలుడు చిక్కుకొనిన సందర్భమున అందరును చేరి వానిని సంహరించుట జరుగును. అభిమన్యుడు యుద్ధమునకు పోవునపుడు ప్రియమైనభార్య వలదని నివారించుటయు, తల్లి తన మాతృప్రేమను సహాకట్టిపెట్టి శత్రుసంహారమునకు కుమారునిపంపి వీరమాత యనిపించుకొనినది. ఈ సందర్భములో సంభాషణలు చాల యుక్తియుక్తముగాను, కర్తవ్యప్రబోధముగ నున్నవి. నాటకము ప్రారంభమునకన్నను చివరఘట్టములలో అవగా కర్ణుడు అభిమన్యుని వధించిన అనంతరము పడిన ఆవేదన యుద్ధరంగమున మరణించినపుత్రుని చూచుటకు సుభద్ర, భర్తను గాంచుటకు బయలుదేరిన ఉత్తర విరిరువురు యీసందర్భములో శ్రీదుర్గాబాయమ్మ (సుభద్ర) డి. లక్ష్మీరాజ్యం(ఉత్తర) తమతమపాత్రలను చాల చాకచక్యంగాను సమాజంగాను నిర్వహించారు. కర్ణుని పాత్ర ధరించిన శ్రీమాన్ పెద్ది వెంకట్రామయ్యగారు, ద్రోణాచార్యునిపాత్ర ధరించిన గోవిందరాజుల సుబ్బారావుగార్ల నటన ప్రత్యేక ప్రశంసాపాత్రముగనున్నది. అభిమన్యునిపాత్ర ధరించిన శ్రీబండా కనకలింగేశ్వరరావుగారు చక్కగా తమపాత్రను నిర్వహించారు. కాని కొన్నిచోట్ల వీరిమాతివిరుపులు భావప్రకటనకు కొంతన్యూనతనుగలిగించినది. భార్య ఉత్తరతో సంభాషించునపుడు ఒకరు వచనములోను, రెండవవారు పద్యములలోను సమాధానము లుడాయించుట అంతసమంజసముగా లేదు. ఒకవేళ పద్యములను గానుగ కనకలింగేశ్వరరావుగారు సరుగువగలిగి యున్నప్పటికినిగూడా పద్యములు కొంతవరకు తగ్గించుట మంచిది. దుర్యోధనపాత్ర ధరించిన డా॥ భూవిభొట్ల శివరామకృష్ణయ్యగారు కూడ చక్కగా నీపాత్రలోని పాత్రపోషణ చక్కగానే నిర్వహించారు. మిత్తమువారి నాటకము రక్తిగట్టి ప్రేక్షకులకు ఆనంద మొనగూర్చినది. అధ్యక్షతవహించిన ప్రకాశంపంతులుగారు లేచి, నాటకములు ప్రచారప్రబోధములకెట్లు ఉపకరించునది, అట్టివాటిని రచించిన కవులు నెట్లు ఆదరించవలసినది తెల్పుచు పాశ్చాత్య దేశములలో నేటికిని యిట్టి కవులు ఎట్లు గౌరవింపబడుచున్నది తెల్పుచు నిట్టి అవకాశములు గల్పించిన ఆంధ్రమహాసభకు, వచ్చిన ప్రేక్షకులకు తమ కృతజ్ఞతను తెల్పిరి. నాటకము 9½ గంటలకు పూర్తిఅయినది.

వ్యావహారికభాషా ప్రచారభారము పత్రికలమీదనే వుంది

శ్రీ గిడుగు రామమూర్తిగారి "తుదిపలుకులు"

మదరాసు, జనవరి 16:—

నిన్నటి రోజున రాయపేటలోని పార్థసారథి ఫిలిమ్సువారి భవనమున శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు ఏర్పాటుగావించిన యిష్టాగోష్ఠిసభకు పలువురు ఆంధ్ర పత్రికా ప్రతినిధులు వచ్చారు. దానిలో గత 30 సంవత్సరములనుండి వాడుకభాషా ప్రచారమునకు తనజీవితమునంతే నర్పించిన శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారు "తుదిపల్కులు" అను పేరుతో పత్రికలవారికి సుమారు 2 గంటలకాలము ముచ్చటించారు.

ఈ గ్రామ్య గ్రాంథిక తగాదాలు వచ్చినప్పటినుండిగూడ శ్రీ గురుజాడ అప్పారావుగారును తానును ఒకటిగ నుండి ధనికులబలముతో పోరాడుచుండిన గ్రాంథికభాషావాదుల నెటులనెరుక్కొని నేటివరకు యీనాడుకభాషావాదమును వృద్ధినొందించి, వయస్సున పెద్దవాడైనందున నికనే నట్టే దీర్ఘకాలము జీవించగలనను ధైర్యము లేదనుచు, నేను యీ ముప్పది సంవత్సరముల నుండి వాడుకభాషావ్యాప్తికి చేసిన కృషిని యికమీదట మీ పత్రికలవారిపై వేయుదలచాను. కాబట్టి యీ కార్యభారాన్ని నిర్వహించవలసినవారు మీరే. ఎప్పటికైనను దేశానికి ప్రజాసత్వరాజ్యమునేర్పడిన పిదప పత్రికలవారి ఆధిక్యము హెచ్చుగ నుండగలదు. కనుక ప్రజలలో విజ్ఞానమును వ్యాప్తిగాంచి, నిరక్షరాస్యత తొలగిపోవలెననినచో, పత్రికలవారు వాడుకభాషలో పత్రికల నిర్వహించినపుడే మీ ధర్మముల నెరవేర్చిన వారవు తారు. పత్రికాపాఠకుల సంఖ్యగూడ హెచ్చుడానికి అవకాశ మేర్పడుతుంది. ఈ వాడుకభాషను కొందరు గ్రాంథిక భాషావాదులు నియమబద్ధమైనది కాదని వాదించుచుండుటగూడ కలదు కాని నేను నావాడుకభాష అట్టిదని చెప్పుటలేదు. ఏలాగంటే మడిగట్టుకొన్నామని చెప్పువాడు ఎప్పటికైనను మయిలబడుట కవకాశమున్నది. కాని అసలు మడిని పాటించనివాడు మయిలపడుట కవకాశముండునా? అలాగే గ్రాంథికవాదులమని పేరుపెట్టుకొని తమ రచనలలో వాడుకభాష నుపయోగించుటకన్న, వేరే మహాపాపముండునా? మనకు లొంగివచ్చు వాడుకభాషను వదలి అలవిగాని గ్రాంథికభాషను లొంగదీసికొని రాబ్రయత్నించుట కొరమాలిన ప్రయత్నం. నేను వాడుకభాష కావలె నన్నంతమాత్రమున గ్రాంథికభాషకు వ్యతిరేకుడను మాత్రము కాదు. చక్కని గ్రాంథికభాషా రచనలను ఎంతో ప్రేమిస్తాను. కాని గ్రాంథికభాషావాదుల మని చెప్పుచూ తమ రచనలలో వేరొకవిధముగ సంచరించువారిని మాచి నేను సహింపజాలను. పనికొలరకు పాఠశాలలో గ్రాంథికభాషలలో రచించిన పాఠ్యగ్రంథములపెట్టి పెద్దవాడయ్యేపరికి అభిమాన అలవడక, వాడుకభాషలో సరిగా వ్రాయలేక కదంబములుగా మిశ్రమింపజేస్తున్నారు. కాబట్టి పాఠ్యగ్రంథములను సహవాడుకభాషలో రచించి బాలురను అనవసరకష్టములపెట్టక చిన్నతనమునుండి వాడుకభాషనే అభ్యసించునటులు చేయాలి. దీనికిగాను పలువురు మహారాజులు ధనము నెచ్చించి యీ వాడుకభాషావాదముల ఖండింపప్రయత్నించుచున్నారు. కాని వారి ప్రయత్నములు కొనసాగజాలవు. ఎప్పటికయినా ఈ వాడుకభాషావ్యాప్తి ప్రజలలో విరివిగా జరుగవలెననిన, బాధ్యతఅంతయు ప్రతివారిపైనను ఎక్కువగాకుంది. గనుక నే చేసిన 30సంవత్సరముల వాడుకభాషాసేవ వృథాఅయిన దనిపించక రోజురోజుకు అభివృద్ధిగాంచి దేశములోని అక్షరజ్ఞానసూన్యత్వమును బోగొట్ట ప్రయత్నించవలెను. ఇదియే నా కోరిక" అని చెప్పి ముగించిరి.

రహస్య బాలెటుపద్ధతి

మదరాసు కౌన్సిలుఎన్నికలకు క్రొత్తనిబంధన

మదరాసు, జనవరి 15—

మదరాసు ప్రభుత్వము యీనిబంధనగా ప్రకటించినది.—

ఎన్నికలందు రహస్య బాలెటుపెట్టెల పద్ధతిగాని ఏదేని గుర్తు అనుసరించి ఓటుచేయు పద్ధతిగాని అనుసరించే విషయములో ఓటరు తన బాలెటు కాగితమును తాను అనుకొన్న అభ్యర్థియొక్క పెట్టెలో సరిగా వేసెదరో లేదో చూచుటకును అట్టి బాలెటుకాగితములు వారు పెట్టెలందు వేయకనే బయట తీసుకోపోయి అమ్మివేయుటకు గొంపోవకుండా చూచుటకును పోలింగు స్థలమునకు తడికె వేసుకనుండి నొకమనిషి గమనించుచుండునట్లు చట్టము 1937 సం. ఎన్నికలందు నియమింపబడెను. ఈ పద్ధతిక్రింద ఓటింగు రహస్యము చెడుచున్నదనియు అదియు అదియుగాక తడికె చాటునుండి గమనించే వ్యక్తులు చదువురాని ఓటర్ల ఓట్లను తమకు కావలసిన అభ్యర్థుల పెట్టెలో వారు వేయునట్లు నిర్బంధి పరుచుటకు కూడా అవకాశ మేర్పడుచున్నదనియు, అందువలన పైపద్ధతి మంచిది కాదని పోలింగు బూతులందు గమనించే వ్యక్తులను స్థాయికమీదట ఎన్నికలందు నియమింపకుండుటకు ప్రభుత్వము యిపుడు నిశ్చయించినది అందుకు బదులు బాలెటుపెట్టెలు ఒకతడికె అడ్డముగా నుంచి దాని కిరువైపుల త్రోవనుంచి ఓటర్లు ఒకవైపునుండి లోన వెళ్లి పెట్టెలలో కాగితములు వేసి మరొకవైపునుండి బయటవచ్చేలాను యికమీదట జరుగు ఎన్నికలందు ఏర్పాటు చేయవలెనని క్రొత్త నిబంధనను ప్రభుత్వము చేసియున్నది. ఈపద్ధతివల్ల ఓటరు పోలింగు స్థలమునకు వెళ్లి తిరిగి బయట వచ్చేటప్పుడు పోలింగు ఆఫీసరు యితర ఏజెంట్లు వానిని గమనించుచుండుటకు అవకాశ ముండగలదు. అందువలన ఓటర్లు బాలెటుకాగితములు బయట తీసుకొనిపోవ వీలుండదు.

కొమరవోలువద్ద ప్రజలకు పోలీసులకు సంఘర్షణ

పోలీసువారు తుపాకి ప్రేల్చుట

సుడివాడ, జనవరి 15:—

సుడివాడతాలూకా కొమరవోలుగ్రామంవద్ద నిన్నటిదినం సంక్రాంతిపండుగరోజున కొందరు జూదమాడుచున్నారని తెలిసి పోలీసువారు అచ్చటకు వెళ్లగ, వారికిని అచ్చటనున్న వారికిని సంఘర్షణ జరిగినట్లును, అందు రాఘవయ్య యను పోలీసు కానిస్టేబులుకు దెబ్బలు తగిలినట్లును, పోలీసు సబుయిన్‌స్పెక్టరుగారు జనసమూహముపై తుపాకి ప్రేల్చవలసిన అవసరము గలిగినట్లును, మోటూరి నాగయ్య యను కమ్మకులస్థునకు చేతిగూడులో సుండుదెబ్బతగిలినట్లును వర్తమానము తెలియుచున్నది. రాఘవయ్య, నాగయ్య సుడివాడ ప్రభుత్వ చికిత్సాలయములో చేర్పబడియున్నారు. ఈ సందర్భములో పోలీసువారు కొందరిని అరెస్టుచేసినటుల దెలియుచున్నది. ఈ రోజున జిల్లా పోలీసు సూపరింటెండెంటు గారును, యితర పోలీసు యుద్యోగీయులును రిజర్వు దళముతో నేరము జరిగిన ప్రదేశమునకు వెడలియుండిరి. నాగయ్యస్థితి ప్రమాదకరముగా నున్నది. (స్వ.వి.)

మదరాసు హిందూమహాసభ

మదరాసు, జనవరి 13:—

చెన్నరాష్ట్రీయ హిందూమహాసభ పరిక్షంసకమిటీ నిన్న సమావేశమై రాయబహదూర్ బేలి రాఘవన్ గారు అతిథిగారుగా హత్యిగావింపబడిన విషయమై విచారము తెలుపుచూ, వారి మరణము హిందూసంఘమునకు హిందూ మహాసభకు తీరని లోటు కలుగజేసెనని తీర్మానము గావింపబడెను. ఈఘోరహత్య గావించిన వారిని పట్టి తగు శిక్ష విధింపవలెనని ఇండియా ప్రభుత్వమును కోరుచూ మరొక తీర్మానము గావింపబడెను.

గుంటూరుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

సుంటూరు, జనవరి 16:—

గుంటూరుజిల్లా కాంగ్రెసుకమిటీ ఎన్నికలో ద్యోగి మంతెన వెంకట్రాజుగారు, ఇట్లు తంతి సంపుచున్నారు:— రాగల జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యత్వ ఎన్నికలలో పాల్గొనేయదలచు అభ్యర్థులు మాడు సంవత్సరముల కాంగ్రెసు సభ్యత్వ సర్టిఫికేట్లను ఈనెల 23 వ ఆలోపల గుంటూరుజిల్లాకాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి నికి దాఖలుచేసి 1 రూపాయతో దరఖాస్తుపెట్టుకొనవలెను. ఆతర్వాత దరఖాస్తు తీసుకొనబడదు. గుంటూరుజిల్లాలోని అన్ని తాలూకా నగర కాంగ్రెసు సంఘములలో దరఖాస్తుఫారములు దొరకును.

మిల్లు యజమానుల సంఘము

(అ. ప్రె.)

బొంబాయి, జనవరి 15:—

పైసంఘమువారు 1940 సం॥ అధ్యక్షులుగా ఎన్. యస్. చంబావర్కరుగారు ఎన్నుకొనబడిరి.

శాసనవార్తలు

చెన్నరాష్ట్రీ ముస్లిములీగు టర్కీ సహాయనిధి

మదరాసు, జనవరి 16:—

టర్కీ సహాయనిధి క్రీకింది విరాళములు వసూలైనవి. చె. రా. ము. లీగు కార్యదర్శి ఇట్లు జాబుపుచున్నాడు:—భా. సా. ఎం. మహమ్మదు ఉస్మాన్ సాహెబు బహదూరు రు 250/- పలేలు అబ్దుల్ లతీఫ్ సాహెబు బహదూరు రు 50/- గుప్పదాల రు 25/- కెప్టెన్ అబ్దుల్ హమీద్ సాహెబు బహదూర్ 10/- అమీనుద్దీన్ సాహెబు బహదూరు 5/- ఇంతవరకు నెరవు మొత్తము 1710-10-1

రాకపోకలు

మదరాసు, జనవరి 16:—

సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు నిన్న సాయంత్రము బొంబాయినుండి వచ్చి నిన్నరాత్రి కోయంబత్తూరు వెళ్లిరి.

శ్రీ ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారు రాత్రి మద్రాసునుండి సామల్‌కోట వెళ్లిరి.

డా॥ సి. ఆర్ రెడ్డిగారు రాత్రి వాల్‌టేరు వెళ్లిరి.

డా॥ వీ. లక్ష్మణస్వామిమొదల్యారు గారు నేటి ఉదయము బెంగుళూరునుండి తిరిగి వచ్చిరి.

గిండీ కింగ్ ఇన్‌స్టిట్యూటునందు మలేరియా ఎక్స్‌పర్టు అనగా ప్రవీణుడుగానున్న డా॥ పి. ఎఫ్. రసెల్‌గారు రాత్రి ఉదకమండలము వెళ్లిరి.

నగర పారిశుభ్ర ప్రచారము

డా॥ లక్ష్మీపతిగారి విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 16.—

నేను మొన్న ఉదయం పురుసేట డివిజనులో నగర పారిశుభ్ర ప్రచారమునందు పాల్గొన్నాను. అలాంటిపరికి ఉత్తేజకరమైన వాక్యసారస్వతము సులభగీతిలు అవసరములు. నాయకులకు చెందిన శ్రీ రామలింగం పిళ్లైగారు రచించిన తమిళ గీతములను 48 పోరిసుకోనుకువచ్చిన ఉచితంగాను, ఒక అణాస్టాంపు పంపినను ఇవ్వగలను. లెబుసపాటను కూడా కోరుకును. పారిశుభ్ర ప్రచారమునందు వైద్యులు పాల్గొనవలసినదని నేను విజ్ఞప్తి చేయుచున్నాను.

దేవాదాయబోర్డు కమిషనరు పర్యటన కార్యక్రమము

హిందూ దేవాదాయ బోర్డు కమిషనరు శ్రీ టి. జి. సింగారవేలుపిళ్లగారు ఈ నెల 16 వ తేది నుండి ఆంధ్రదేశములో ఈ క్రింది విధముగ సంచారము చేసెదరు.

జనవరి 16 వ తేది గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెసులో మదరాసునుంచి బయలుదేరి ఒంగోలు చేరెదరు.

ఒంగోలు తాలూకా కోవ్వెరపాడు గ్రామములో వుండే శ్రీ జనార్దనస్వామి దేవాలయ విచారణ, ధర్మకర్తల నియామకము.

17 వ తేది గుంటూరు అమరావతిలోని దేవాలయమును మార్గములో వుండే ఇతర దేవాలయములను సందర్శించెదరు.

18 వ తేది మంగళగిరి వెళ్ళెదరు.

19 వ తేది నరసారావుపేట కోటప్పకొండ దేవాలయము చూచెదరు.

జనవరి 20 వ తేది నర్సరావుపేట తాలూకా ఎల్లపాడు శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ విచారణ ధర్మకర్తల నియామకము.

20 వ తేది నర్సరావుపేటలో బయలుదేరి కలకత్తా మెయిలులో 21 వ తేదిన మదరాసు చేరెదరు.

కీ॥ శే॥ వి. వెంకటసుబ్బయ్యగారు

మహాత్ముని ప్రశంస

మద్రాసు, జనవరి 16:—

సర్వెంట్సు ఆఫ్ ఇండియాసొసైటీ సభ్యులైన వి. వెంకటసుబ్బయ్యగారి మరణమును గురించి వినగానే గాంధీమహాత్ముడు పై సొసైటీ అధ్యక్షులైన పండిత హృదయనాథ్ కుంజ్రూగారికి యీ క్రింది సందేశ మంపిరి:—

"మీరు నాకు మిక్కిలి విచారకరమగు వార్త నంపినారు. నాకు వెంకటసుబ్బయ్యగారంటే ప్రేమ. వారి మరణమువల్ల దేశానికి గొప్పనష్టం కలిగినది. వారిని చూచినవారంతా వారిని ప్రేమిస్తూండేవారు. అంతరంగ నిరాడంబరముగా నుండేవారని నాకు తెలియును. వారి బంధువులకు నా గాఢసానుభూతిని దయచేసి తెలిపెదరా?"

శిష్టాస్పృశ్య సంస్కరణసభ

బొంబాయిలో ఫిబ్రవరిలో జరుగును

బొంబాయి, జనవరి 15:—

శిష్టాస్పృశ్యతాసంస్కరణసభ మొదట లక్నోలో ఏర్పాటుచేయబడినదికాని ఇప్పుడు సూర్పబడినది. అది బొంబాయిలో ఫిబ్రవరి 24, 25 న జరుగును. ఇండియా ప్రధానన్యాయమూర్తి సర్ మారిసు గ్వయరుగారు దీని ప్రారంభింతురు. కే. యం. మున్షీగారు అధ్యక్షతి వహింతురు.

లండను మార్కెట్టు

(యూ. పి. కేబిల్)

లండను, జనవరి 15:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో నిలకడ లేకుండా ధరలు మందముగా నుండెను: గిలు ఎక్కువ అయ్యాయి. అట్టడుగు పాగెను. గిల్ట్ స్ట్రిప్పులు మాత్రము అట్టడుగున నుండెను.

విదేశ ధరలు

(యూటయ ప్రత్యేకవర్తమాన)

లండను, జనవరి 15

	కడపటి ధర	నేటిధర
లండి హాజరు	22-3/8	21-3/4
వాయిదా	22-3/8	21 3/4
డొన్నెలాయ్ బంగారు పా.	3-8-0	8 8-0

లండను స్టాక్ మార్కెటు

లండను, జనవరి 15

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	3½% పా 61/-	63½
కాన్సోల్స్	2½% పా 71½	70¾
కన్వర్షనల్లోను	3½% 1961 97½	96/-
యుద్ధపత్రములు	3½ 1952 పా 96½	95¾
ఫండింగులోన్	4% 1960/90 109½	108¾
విక్టరీ బాండ్లు	4% పా 108½	07¾
చార్టర్డుబ్యాంకి ఐ.ఎ. అండ్ సి.	8-3/4	8-5/8
ఈస్టరన్ బ్యాంకు	పా 4¼	4½
హాంగ్ కాంగ్ ప్యాంగేబ్యాంకు	పా 30-	/2 85/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	పా 29/-	29/-

లండను మారకము

లండను, జనవరి 15.

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4 03½
లండను - ప్యారిసుకు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	39.00	39.00
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్డమ్	7.50/7.55	7.50/7.55
,, బ్రుస్సెల్సులో	28.80/28.95	28.80/28.95
,, మిలాన్	78.00	78 25
,, జరకోవు	17.85/17.95	17.85/17.95
,, బొంబాయి (బ్రా)	1 5-31.32	1/5-21/64
,, బొంబాయి (వి)	1/6 1/32	1/6 1/32

‡ Unofficial ‖ Sellers

వేరుసెనగ

(యూటరు) లండను, జనవరి 15

కోరమాండల్ తీరపు		కడపటిధర	నేటిధర
వేరుసెనగ టన్ను 1-2			
పా	14-15-0	జనవరి	14-15-0
	Quoted		Quoted
	14-15-0	ఫిబ్రవరి	14-15-0
	Quoted		Quoted

న్యూయార్కుడూడు

న్యూయార్కు, జనవరి 15

		కడపటిధర	నేటిధర
జనవరి	1940	10.99	11.02
మార్చి	,,	10.92	11.08
మే		10.65	10.83
నుగ్గురకము హాజరు		10.97½	11.07½

‡ నామకము

అపీసినూనె

లండను, జనవరి 15

	కడపటిధర	నేటిధర
పాట్టుతీసినది లండను-హాంబ్రిడ్ జైటు		
అవిశనూనె	40/6	40/6

లండన్ ధాన్యాదులు

(యూటరు) లండను, జనవరి 15

టన్ను,	కడపటి	నేటిధర
రష్యాగోధుమ	17.5-0	జన.-ఫిబ్రవరి 17.5-0
	Quoted	Quoted
ఆస్ట్రేలియా గోధుమ	22-15-0	జన.-ఫిబ్రవరి 22-0-0
	Quoted	Quoted
ప్రత్తిగింజలు		
తంజిష్టనల్లనివి	8-0-0	జన.-ఫిబ్ర 7-10-0
	Quoted	Quoted

బొంబాయి వస్తువులు

బొంబాయి, జనవరి 15:—

గోధుమలు	(బ్రా)	పా.	4 13 8
అవిశెగింజలు	(వి)		9 4 8
వేరుసెనగలు	(వి)		40 7 6

(అ. ప్రె)

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 15:—

నారమరలు-పలలు నిలుకడతోనుండి చేరము వ్యాపారాన్నయ్యగా జరిగెను. జూట్లు నిలుకడతో నుండెను. నేయూకులు అతిగా లేకుండిరి. ఇంకియన్ బరన్సు యితరవాటాలకు కొంత నిలకడ కలిగి ధర నిలుకడతో నుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు స్థిరముగా నుండెను.

బొంబాయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 15 —

లెక్కల పరిష్కారమునకుగాను బొంబాయి షేర్ మార్కెటు నేడు మూసబడెను.

మూరకము

తంతివార్తా (రేషులు)	రి 1/5.31.32
డిమాండు డ్రాఫ్టులు	రి 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	333

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 2%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 15:—

వెండి 100 తులములకు తయారు	61 0 0
మొదటి వాయిదా (డ్యూటితో)	61-8-0
రెండవ వాయిదా ,,	61 1-0
బంగారాల బంగారు తయారు తు 1-కి	42 0-9
మొదటి వాయిదా (డ్యూటీతో)	42-1-9
రెండవ వాయిదా ,,	42-3-6
సరకు 1-కి	26-14-8

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 15 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో బ్రోచ్ (ఏప్రిల్-మే-1940) ప్రత్తిధర రు లతోను ప్రారంభ మైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రిందివిధముగా ఉన్నవి:— రు. అ. పై

బ్రోచ్ ఏప్రిల్-మే (1940)	310-12-0
,, జూలై-ఆగస్టు	320-8-0
ఈరా డిసెం-జనవరి 1940	273 12-0
,, మార్చి ,,	278 12 0
బెంగాల్ డిసెం-జనవరి 1940	282-4-0
,, మార్చి	224 8 0
బ్రోచ్ (జూలై-ఆగస్టు) అత్యధికధర	228 8 0
,, అత్యల్ప ధర	231 12-0

వేరుసెనగలు

చెన్నపురి, జనవరి 16 —

కోరమాండల్ మెషిన్ పప్పు క్రింది

,, క్రొత్తది మెషిన్ 29-11-0 30-8-0

వేరుసెనగగూడె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి) పొంతుచ్చేది అండు కడబాడు

కడప, పొద్దుటూరు	రెడి	65-8-0
ఎర్రగుంట్ల	రెడి రు.	65-8-0
వెంకాయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల		
కొలంబో	85-0-0	86-0-0
నువ్వులగూడె (300 పౌనులు తూకం గల డబ్బా సరంగల్ రకము)		7-8-0
అనుదము (మిల్ డిలివరి) ఎప్పటెల్లరు ఫరీ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది		105-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 16.—

చక్కెర (వి హాంబ్రిడ్ వైట్ బస్తా 1-కి)

స్వదేశ కృష్ణట్ పంచదార జావా రెడి	35-14-9
ఫ్రెంచిస్ లేయర్ షుగర్ బస్తా	35-8-9
మౌరిషియస్ ఇండియన్ షుగర్	35-10-9
కిస్టెండు (బిడ్డ చక్కెర	38-0 9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 16:—

సరకు 1-కి (టోకుధర)	26-15-6
మదరసు 1-కి (చిల్లరధర)	27-0 0
పాంటుబార్ గోల్డుపుల రు 1-కి (రెడి)	41-15 6
,, ,, (వా)	42-2 0
గోల్డుగూనాపా తులము 1-కి	41-7 6
పీకురాయి తులము 100-కి (రెడి)	61-4-0
1-కి ,, (వాయిదా)	60-14-0
కాంచ తులము 1-కి	6 10-0

విచారణలోనున్న ఖైదీ

ఆసుపత్రినుండి పారిపోవుట

మద్రాసు, జనవరి 15:—

విచారణలోనున్న ఖైదీ గొల్లయ్య నాగయ్య అనేవాడు జైరలు ఆసుపత్రిలోనుండగా, మొన్న శనివారం రాత్రి తప్పించుకొని పారిపోయెను. ఇంటికి కన్నంవేసి, దొంగతనంచేసాడని ఇతని రెండు వారాలక్రింద అరెస్టుచేసారు. పారిపోవుటగురించి విచారణసాగుచున్నది. (అ. ప్రె.)

మద్రాసు లోహపు మార్కెటు

(స్వకీయవిలేఖరి)

మద్రాసు, జనవరి 16:—

ముక్తీగలు:—80/85 పౌనులచుట్ట రూ 13-0-0

రంకుమలాయి రేకులు:—డోరియా రేకులు 6 7, 8, 9, 10, × 24 గేజి హండ్రెడు వెయిటు, రూ 16-8-0

28 గేజి 17-8-0

సాదారేకులు:—26 గేజి హండ్రెడ్ వెయిటు రూ 17-8-0

,, 24 గేజి రూ 16-8-0

మెటల్ షీట్సు గుండ్రనివి చదరమైనవి

(హండ్రెడ్ వెయిట్)

యం. యస్. గుండ్రనివి	3/16	20-0-0
డిటో	1/4	16-0-0
డిటో	5/16	14-0-0
డిటో	3/8	13 0-0
డిటో	½	11-0-0
డిటో	5/8	10-8-0
డిటో	¼ నుండి 2	11-8-0

యం. యస్. చదరమైనవి:—

(హండ్రెడు వెయిట్)

డిటో	3/16	22-0-0
డిటో	¼	17-0-0
డిటో	5/16	14-8-0
డిటో	3/8	13-8-0
డిటో	½, 2	10.0-0
	5/8	10-0-0
	1½/2	10-0-0

కడ్డీలు (హండ్రెడు వెయిట్)

పలకకడ్డీలు	¾ × ¼	12-0 0
డిటో	1 × 3/16	13-0-0
డిటో	⅜ నుండి 3/16	13-0-0
డిటో	1/4 నుండి ¾ × 1 నుండి 3	9-12-0
స్క్వేర్ కడ్డీలు	1 × ¼ నుండి 2 × ½	18-0-0
ఆక్సిల్ కడ్డీలు	1½ నుండి 2	9-12-0
స్క్వేర్ ఆక్సిల్ కడ్డీలు	1¼ నుండి 2	27-0-0
స్ప్రింగు ఉక్కు	1 × 1/4 నుండి 2 × ½	18-0-0

పగముసుండ్రనికడ్డీలు

డిటో	1¼ × ⅜ మరి 1½ × ½	17-0-0

(ఉక్కు రేకులు హండ్రెడు వెయిటు)

గట్ట 1 3	2 రేకులు	13-0-0
డిటో	3 రేకులు	15-8-0
డిటో	4,5 రేకులు	16-0-0
డిటో	,,	15-0-0
డిటో	6 7 రేకులు	17-0-0
డిటో	8, 9 రేకులు	17-8-0
డిటో	10, రేకులు	18-0-0
డిటో	12 రేకులు	18-8 0
డిటో	13 రేకులు	19-0-0

మేకులు (హండ్రెడు వెయిటు)

ఎద్దు నావము మేకులు 0 0 0 ఐ	117-0-0
గుఱ్ఱపులాడము మేకులు ఇ 3, ఇ 4	110-0-0
తాగ మేకులు ఒక హండ్రెడ్ వెయిట్ కేసు ఒకటికి	రూ. 23-0-0

‡ విక్రేతలు

కొలంబో రబ్బరు

కొలంబో, జనవరి 15:—

నేటి మధ్యాహ్నం 2-15 గంటల రబ్బరు వెల యీ విధముగా నుండెను.

చాప క్రేప్ 56 సెంట్లు.

ఇనివారపు ముగింపుధర

చాప క్రేప్ 57½ సెంట్లు.

సింహళపు పంటలు

కొబ్బెర మార్కెటు మూయబడెను

కొబ్బెరకూనె. (యస్ ఏ. బి.) రు. 310/00 (విక్రేతలు) (అ. ప్రె.)

లివర్పూలుదూది

లివర్పూలు, జనవరి 15:—

లివర్పూలుదూది ప్రారంభధర

మార్చి	8.56	మే 8.62 (నిలుకడ)

(యూటరు)

శ్రీ సుభాష్‌బోసుగారు

పాట్నా, జనవరి 15:—

శ్రీయుత సుభాషుచంద్రబోసుగారు నేడు దయము బొంబాయినుండి యిచ్చటికివచ్చిరి. నగరమునందలి వామపక్షములు బోసుగారికి ఆహ్వాన మొసంగెను. స్వామి సహజానంద సరస్వతీగారుగూడ ప్లాటుఫారముపై నుండిరి. పాట్నా బాంకిపూరులలో ఉపన్యాసములు గావించి బోసుగారు రాత్రి కలకత్తా బయలుదేరి వెళ్లెదరు. నేడు జరుగు రాష్ట్రీయ ఫార్వర్డు బ్లాకు వర్కింగుకమిటీ సభకుగూడ వారు హాజరగుదురు. (అ. ప్రె.)

పటౌడీ నవాబుకు పుత్రికాజననము

భోపాలు, జనవరి 15:—

విఖ్యాత భారతీయ క్రికెటు యోధుడగు పటౌడీ నవాబుగారి సతి ప్రసవించి, ఆడపిల్లను కనినది. పటౌడీ సరాబుసతి భోపాలు నవాబుగారి ద్వితీయపుత్రిక. (అ. ప్రె. స్పెషలు)

మద్రాసు రేడియో

(17-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. దేహపరిశ్రమ. 7-40 గం. శ్రీ టి. సత్యనారాయణశాస్త్రి (వీణ) 8-0 గం. తెలుగు వార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. శ్రీ కే. సుబ్రహ్మణ్య అయ్యర్ (గాత్రం) 8-40 శ్రీ టి. సత్యనారాయణశాస్త్రి (వీణ) 8-50గం. (ఆంగ్లవార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ కే. సుబ్రహ్మణ్యఅయ్యర్ (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1-35 గం. శ్రీ కే. సుబ్రహ్మణ్య అయ్యరు (గాత్రం) 2-0 గం. హైస్కూళ్ల బ్రాడ్కాస్టు. 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 గం. బడిపిల్లలకై బ్రాడ్కాస్టు. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. కర్నాటక ఆర్కెస్ట్రా. 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ యల్. పరశురామ అయ్యర్ (గాత్రం) 6-0 గం. ఆంగ్లవార్తలు 6-5 గం. శ్రీ పి. వీరాస్వామిపిళ్లై (నాగస్వరం) 6-40 గం. తెలుగు ప్రసంగం. 6-45 గం. శ్రీ యల్. పరశురామయ్యర్ (గాత్రం) 7-0 గం ప్రసంగం. (అరవం) 7-15 గం. సంగీతము, 7-20 గం. తెలుగువార్తలు. 7-35 గం. తమిళ వార్తలు. 7-50 గం. శ్రీ పి. ఎస్. వీరాస్వామిపిళ్లై (నాగస్వరం) 8-30 గం. శ్రీమతి విజయలక్ష్మి (గాత్రం) 9-0 గం. ప్రసంగం. (ఇంగ్లీషు) 9-15 గం. ఆంగ్ల ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20గం. ఆంగ్ల వార్తలు. 9-45గం నుండి 10-30 గం. వరకు యూరోపియను సంగీతము. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీ టి. సత్యనారాయణ శాస్త్రి (వీణ) 10-0 గం. శ్రీమతి విజయలక్ష్మి (గాత్రం) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు

(18-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం ప్రసంగం. 7-35 గం. శ్రీ కుమారి అనసూయ (గాత్రం), 8-0 గం. తెలుగువార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. శ్రీ ద్వారం నరసింగరావు (ఫిడేలు), 8-40 గం. కుమారి అనసూయ (గాత్రం), 8-50 గం. ఆంగ్లవార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ ద్వారం నరసింగరావు (ఫిడేలు), 1-30 గం. ఆంగ్లవార్తలు 1-35 గం. స్త్రీల కార్యక్రమం. 2-0 గం. కళాశాల బ్రాడ్కాస్టు. 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 గం. బడిపిల్లలకై బ్రాడ్కాస్టు. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. కర్నాటక ఆర్కెస్ట్రా. 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ కే. యస్. మీనాక్షిసుందరం పిళ్లై (గాత్రం), 6-0గం. ఆంగ్లవార్తలు. 6-5గం. శ్రీమతి సుందరకామాక్షి (గాత్రం) 6-45 గం శ్రీ కే. యస్. మీనాక్షిసుందరంపిళ్లై (గాత్రం), 7-0 గం (అరవ ప్రసంగం) 7-5 గం. వారపు వార్తలు, (తెలుగు), 7-20 గం. తెలుగువార్తలు 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీమతి సి. సరస్వతిబాయి (గాత్రం), 9-0 గం. (ఆంగ్ల ప్రసంగం.) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 10-0 గం నుండి 10-30 గం. వరకు మదరాసు 2 లో వలె. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2 (60.98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. నుండి 6-45 గం. వరకు గ్రామీణుల కార్యక్రమం. 6-45 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 ఏ. ఐ. ఆర్. ఆర్టిస్టు. (వీణ) 9-40 గం. శ్రీమతి సుందరకామాక్షి (గాత్రం) 10-30 గం. కడపటి వార్తలు, ముగింపు.

నరేంద్రమండలి స్థాయి సంఘము

ఎన్నికల ఫలితము

న్యూఢిల్లీ, జనవరి 14:—

నరేంద్రమండలియొక్క సవరింపబడిన నిబంధనల ప్రకారము స్థాయి సంఘములో వివిధబృందములలో సంస్థానముల ప్రతినిధులను ఎన్నుకొనవలసినందుట ఎన్నికలు ఇప్పుడు పూర్తియైయిట్లు తేలినవి.

బృందము (1) బరోడా, గ్వాలియరు, కాశ్మీర మహారాజులు.

బృందము (2) బహవాలుపూరు, భోపాలు, బికానీరు, కొచ్చిను, ఇండోరు, జయపూరు, జోధపూరు, కొలాటు, కొల్హాపూరు, పాటియాలా, రీవా, త్రిరువాంకూరు, ఉదయపూరు సంస్థానములు.

ఈ బృంద ప్రతినిధులు:— బహవాల్పూరు, భోపాలు నవాబులు, బికానీరు, కొచ్చిను, ఇండోరు, జయపూరు, జోధపూరు, పాటియాలా, రీవా మహారాజులు, కొలాటుఖానుగారు.

బృందము (3) భావనగరు, కచ్చి, జామనగరు, నవానగరు, కాంబే, జంజీరా, మోర్వీ, పోర్బందరు సంస్థానములు:—

ప్రతినిధులు:—కచ్చిమహారాజుగారు, నవానగరు మహారాజుగారు.

బృందము (4) ఆల్వారు, భరతపూరు, బూందీ, కూచిబిహారు, కరౌలీ, కోటా, రాంపూరు, టోంకు సంస్థానములు.

ప్రతినిధులు:— కోటా మహారావుగారు, రాంపూరు నవాబుగారు.

బృందము (5):—ఇతర దక్షిణఇండియా, ఓరిస్సాను సంస్థానములు.

ప్రతినిధి.—సాంగ్లీ రాజాగారు.

బృందము (6 :— మిగిలిన రాజపుత్రస్థాన సంస్థానములు.

ప్రతినిధులు:— ధోల్పూరు మహారాజ రాణాగారు, డుంగర్పూరుమహారావుగారు.

బృందము (7):—మిగిలిన మధ్య భారత సంస్థానములు, బెరారు సంస్థానములు.

ప్రతినిధులు:—వరసింగరు సంస్థానాధీపతి, పన్నా, ఓర్చా, దేవాసు (సీనియరుశాఖ) మహారాజులు.

బృందము (8):—మిగిలిన పంజాబు సంస్థానములు.

ప్రతినిధులు:—సిర్మూరు మహారాజుగారు, మండి, బిలాస్‌పూరు రాజులు.

బృందము (9):—మిగిలిన పశ్చిమ భారత సంస్థానములు.

ప్రతినిధి:—వంకనేరు మహారాణా రాజాసాహెబుగారు.

బృందము (10): —మిగిలిన గుజరాతుసంస్థానములు.

ప్రతినిధి:—పటిను నవాబుగారు.

బృందము (11):—మిగిలిన తూర్పు సంస్థానములు. సిక్కిం, మనిపూరు.

ప్రతినిధులు:—మనిపూరు, త్రిపురా మహారాజులు.

బృందము (12):—నరేంద్రమండలి ప్రతినిధి సభ్యులు.

ప్రతినిధి:—జబ్బులరాజుగారు.

సింహళంలో భారతీయుల దుస్థితి

కే. నటేశయ్యరుగారి ప్రకటన

బొంబాయి, జనవరి 15:—

"ప్రత్యేక ప్రావీణ్యంలేని భారతీయులను సింహళానికి పంపకూడదని యింగ్లాండు దొరతనం వారు రాజ్యాపింజసంవల్ల ప్రస్తుతం సింహళంలో 1500 భారత కుటుంబాల వారికధికమైన దుస్థితి కలిగింది. ఈ 1500 కుటుంబాల యజమానులు మన తమ కుటుంబాలను సింహళంలో వుంచేసి మళ్లీ సింహళం వెళదామనే వుద్దేశంతో యిండియాకు వచ్చారు. వీరు ఇండియాకువచ్చినతరువాత దొరతనంవారి వుత్తరువు చేశారు. అంగ్రేజల్లు వీరిస్థానము మళ్లీ సింహళం వెళ్లడానికి వీలులేనిస్థితి కలిగింది. సింహళంలోనే పుట్టిన భారతస్త్రీలు కొందరు సింహళంలో భారతీయులయిన పురుషులనే పెళ్లి చేసుకొన్నారు. వారి భర్తలుకూడా యిండియాకు వచ్చారు. ఈ వుత్తరువువల్ల వీరు కూడా సింహళం వెళ్లడానికి అభ్యంతరం కలిగింది. ఈకుటుంబాలవారిలో యిండియాకు రాగోరువారికి ప్రయాణపు ఖర్చులను దొరతనంవారే వహించి వారిని యిండియాకు పంపివేయగోరుతాను. సింహళంలో పుట్టిన భారతి స్త్రీలను పెళ్లి చేసుకొన్న భారతి పురుషులు ఇండియానుంచి మళ్లీ సింహళం వెళ్లడానికి అనుమతి నియ్యవలెను. సింహళంలోవున్న భారతీయులలో కంగానీలు మొదలైన తెగలవారికి యిండియాలో స్థిరాస్తులున్నాయి. వారికి కూడా యీ వుత్తరువు నిరోధకముగా వుంది. ఇండియాలో పనులున్న భారతీయులు సింహళము నుంచి యిండియాకు వచ్చి తమ పనులను నెరవేర్చుకొన మళ్లీ సింహళం వెళ్లడానికి వారికి పాసుపోర్టుల నివ్వడం గురించి యిప్పుడు ఆలోచిస్తున్నారు. సింహళంలో 6000 మంది భారతీయులు ప్రభుత్వమువారి కార్యాలయములో పనిచేస్తున్నారు. సింహళములో పుట్టినవారు నూట, పదేళ్లకు తక్కువ లేకుండ సింహళంలో వున్నవారున్నూ యిటువైపు కూడా, ప్రభుత్వంవారిపనుల్లో వుండవచ్చును అని సింహళం దొరతనంవారు ప్రకటించారు. కాని సింహళం దొరతనంవారు వ్యయాలను తగ్గించేందుకు చాలామందిని పనులలో తగ్గించదలచి వున్నారు. దీనివల్ల పై తెలుపబడిన భారతీయులలో చాలామందికికూడా పనులు పోతాయి. నేను యీ విషయాలనుగురించి ఢిల్లీలో యిండియా ప్రభుత్వంవారి ముఖ్యోద్యోగులతో మాట్లాడాను. భారతీయులవిషయంలో సింహళం దొరతనంవారిపద్ధతి మారకపోతె సింహళంనుంచి యిండియాకు వస్తూవున్న కొబ్బరికాయలమీద యిండియా దొరతనంవారు దిగుమతిపన్నును హెచ్చు చేస్తారని నాకు తెలిసింది" అని నటేశయ్యరుగారు చెప్పారు. (అ. ప్రె.)

భోపాలు నవాబుగారు

జన్మదినోత్సవములు ముగియుట

భోపాలు, జనవరి 15:—

వారంరోజులనుండి జరుగుచున్న భోపాలు నవాబుగారి జన్మదినోత్సవములు ఇవాళ నవాబుగారు తమపౌరులకిచ్చిన తోటవిందుతోను భోపాలుమునిసిపలు కార్పొరేషను ఇచ్చిన అల్పాహారవిందుతోను ముగిసినవి. పరిశ్రమప్రదర్శనకు సంపులు సంపులుగా ప్రజలు వచ్చిరి. (అ. ప్రె.)

పయోరియావలన
మీ దంతముల
పోగొట్టుకొను
టెందులకు ?

ఫర్హాన్సు వాటి నాపగలదు!

● పయోరియా కూడ జోహాను లాంగవద్దు! చిగుళ్లు ఆరోగ్యముగ నుండుకొనిన దంతములు గట్టిగ నుండును. మత్తిని, రక్తమూరితములను చిగుళ్లకు రెండవసారు చేయు గలిగిన ఫర్హాన్సులో నిత్యము గద్ది కొనాడుకొనుడు. దంతముల సుభ్రపరచు, చిగుళ్లను భద్రపరచుకొనుడు. ఇతర అన్ని టూత్ పేస్టులకన్న ఫర్హాన్సులో డాక్టర్ ఆర్. జె. ఫర్హాన్ గారిచే తయారుచేయబడిన ప్రత్యేక దంతవ్యాధి నివారకపదార్థముండి నంగిన చిగుళ్లను గట్టిపరచి పయోరియా రాకుండ చేయుచు శక్తి గలిగియున్నది. సకాలములో ఉపయోగించిన అసలు పయోరియా రాకుండ వాపగలదు.

నేటినుండి ఫర్హాన్సు వాడుడు. 40F3

"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S" R.J. Forhan D.D.S

Advertise in
Andhra Patrika
31st Annual Supplement

ఆంధ్రపత్రిక

1940 సం॥ జనవరి 16 వ తేదీ మంగళ వారము

ఆంధ్రపత్రిక
31 వ ఉగాది సంచికలో
మీ ప్రకటనలను ప్రచురింపుడు

స్వాతంత్ర్యప్రతిజ్ఞలో క్రొత్త యేమియు లేదు

సర్దారు పటేలుగారి విజ్ఞప్తి

మహాత్ముని నాయకత్వమున ఏకమై పనిచేయనలెను

సోమ్మల్, జనవరి 15:—

దేశపు రాజకీయమహాసభకు ఉపక్రమించు సర్దారు వల్లభభాయి పటేలుగారు దేశమునందలి రాజకీయపరిణామములను సింహావలోకనము గావించెను. స్థూలతస్వాతంత్ర్యము, ప్రజాప్రతినిధిపరిషత్తుకొర్కె అంగీకరింపబడినప్పుడే ప్రస్తుతి విషమస్థితి తొలగగలదని ఆయన చెప్పెను. కాంగ్రెసువారికి యిష్టమున్నచో లేదే మంత్రిపదవులను తిరిగి స్వీకరింపవచ్చును. కాని కాంగ్రెసువారి కోర్కెలు అంగీకరింపబడు వరకు వారు మంత్రిపదవులను స్వీకరింపరు. తిరువాత మహాస్మృతి మద్రాసు నాయకులు పంపిన తంతివార్త విషయమై ప్రస్తావించి ప్రజలు సులభముగా పొరపడుచున్నందుకు ఆశ్చర్యపడెను. వీరువారు కాంగ్రెసుపై మోపిన అపనింద విషయమై గవర్నరులు నోరు మెదిలించకందులకు ఆయన దుఃఖించి, గవర్నరులు నిజము తెలుపుటలో వీరువారి అసత్యప్రచారము బయటబడునని చెప్పెను. కాంగ్రెసువారు ఐకమత్యము కలిగియుండవలెననియు, కొందరు వేగిరపడుచుండిరనియు ఆయన చెప్పెను. ఏమో చర్య గైకొందుమని ఈ 12 నెలల నుండియు ఫార్వర్డు బ్లాకువారు చెబుచుంటు తప్పవారు చేసేది లేదు. దేశములోస్థితి చాల విషమముగా నుండెను.

నడుపగల నాయకుడు మహాత్ముడే

అహింసాదీక్షాబద్ధుడగు మహాత్ముడే దేశమును నడుపగలవాడు. మహాత్ముడు దేశమును నడుపవలసినచో, ప్రజలు మహాత్మునిపైనను, దౌర్జన్యాహిత్యము పైనను, వర్కింగ్ కమిటీవారు నిర్ణయించిన నిర్మాణ కార్యక్రమముపైనను విశ్వాసము ప్రకటింపవలెనని ఆయన చెప్పెను.

క్రొత్త స్వాతంత్ర్య ప్రతిజ్ఞ విషయమై ప్రస్తావించుచు నది 10 సంవత్సరముల క్రిందట లాహోరులో గైకొనబడినదనియు, దానిలో క్రొత్తి యేమియు లేదనియు, శుద్ధకు కార్యక్రమము అంతకంటె పూర్వమునియు మనము ప్రతిదినము అభివాదనము గావించుచుండిన జాతీయ పతాకలో రాట్నచక్రముండినదనియు, క్రొత్తయేమియు లేని ఈ కార్యక్రమమును కొందరు ప్రతిఘటించుచుండుట తనకు ఆశ్చర్యముకలిగించుచుండెననియు సర్దార్ చెప్పెను. క్రొత్త ప్రతిజ్ఞకు అసమ్మతి తెలుపుచున్న ఆసీ మున్నసవారు తమ నైఖరిని మార్చుకొనవలెనని ఆయన కోరెను. చిత్తశోధన జేయవలసినదే గాని అన్యరుగాదని ఆయన చెప్పెను. బెం॥ కాంగ్రెసువాదులందటి ఏకమై మహాత్ముని అండ నుండవలసినదని ఆయన కోరెను

తరువాతి సర్దారు బహిరంగసభలో నుపన్యసించుచు కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమము అమలుచేయవలసిన ఆవశ్యకతను స్పష్టపరిచెను, సాయంత్రము ఆయన జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యాలయములో మహాత్ముని చిత్రపటమును బహిర్గత మొనరించుచు తాను మహాత్ముని అనుచరుడనియు, ప్రతివాడు మహాత్ముని అనుసరింపవలెననియు కోరెను.

సభాతీర్మానములు

యుద్ధము విషయమయి కాంగ్రెసువారు అవలంబించిన నైఖరిని నాల్గవ నీరారు రాష్ట్రీయ కాంగ్రెసు సభవారు ఆమోదించిరి. మహాత్ముని నాయకత్వమునందు విశ్వాసమును కనబరిచిరి. ప్రజాప్రతినిధిపరిషత్తును సమావేశ పరిచి భారత రాజ్యాంగ విధానమును నిర్ణయింప వలెనని కోరిరి. క్రొత్త స్వాతంత్ర్య ప్రతిజ్ఞ సభవారికి సమ్మత మని తీర్మానింపబడెను. జనవరి 26 వ తారీఖున అందరు కాంగ్రెసు పతాక క్రింద చేరవలెనని సభవారు తీర్మానించిరి.

(అ. ప్రె)

ముగ్గురు సిక్కులను పొడిచిన ముస్లిం విద్యార్థి

రిమాండు చేయబడుట

లాహోరు, జనవరి 15:—

పాపిడ్డంలి సుబ్బాగాలో ముగ్గురు సిక్కులను పొడిచినాడన్న ఆరోపణపై అరెస్టు చేయబడిన లయల్పూరు కాలేజి విద్యార్థి మహమ్మదు అక్బరు అనేవానిని ఇరవై మేజిస్ట్రేటు జనవరి 17 వరకు రిమాండుచేసెను.

దెబ్బతగిలినవారు ఆస్పత్రిలో బాధపడుచున్నారు. (అ. ప్రె)

లీగు వర్కింగు కమిటీ సభ

న్యూఢిల్లీ, జనవరి 15:—

అ. భా. ముస్లిము లీగు వర్కింగు కమిటీ సభ ఫిబ్రవరి 3వ నేదీన ఢిల్లీలో జరుగును. (అ. ప్రె.)

స్వాతంత్ర్యదిన సభలు

ఫార్వర్డు బ్లాకువారికి బోసుగారి సలహాలు

"నూలువడుకు మరతుకు" ప్రతిఘటన

పాట్నా, జనవరి 15:—

జనవరి 26 తారీఖున జరుగు స్వాతంత్ర్యోత్సవముల విషయమై శ్రీయుతి బోసుగారు ఫార్వర్డు బ్లాకుసభ్యులకు ఈక్రింది సలహాలు గావించుచున్నారు:—

10 సంవత్సరములనుండియు నూలు వడుకుట స్వాతంత్ర్యప్రతిజ్ఞలో లేదు. కాని ఈ సంవత్సరము అది యిమిడ్చబడినది. నూలు వడుకుటకు రాజకీయప్రాముఖ్యముండగబడుచున్నది. రాజకీయ పోరాటమునకు సాధనముగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు నూలు వడుకుటను ప్రయోగించుచున్నారు. ఈ కారణముచే వారి నైఖరి తీవ్రముగా ఖండింపదగియున్నది. కావున ఫార్వర్డు బ్లాకు సభ్యులు స్వాతంత్ర్యదినమునాడు ప్రత్యేక సభలు జరుపుటలో తప్పేమియు లేదు. ప్రత్యేకసభలు చేయవలెనా లేదా యను విషయము ఫార్వర్డు బ్లాకువారి యిష్టానిష్టములపై నాధారపడి యుండును. స్థానిక పరిస్థితులను ఆలోచించి వారు చేయవచ్చును. ఫార్వర్డుబ్లాకువారు ప్రత్యేక సభలు చేయుపక్షమున 'నూలువడుకు మరతు' గల కొత్త ప్రమాణము గైకొనబడినది. దాని స్థానే 1930 సం॥రపు ప్రమాణము గైకొనబడవలెను. జనవరి 26 తారీఖున లక్నోలో నేను 1931 సం॥ ప్రమాణము గైకొందును అప్రమాణము గైకొనుసభలో నేను పాల్గొనెదను. స్వాతంత్ర్యదినము నాడు యితర వామపక్షములతోచేరి ఫార్వర్డు బ్లాకువారు ప్రత్యేక సభలు ప్రదర్శనాలు జరుపుటకు ఆక్షేపణ యేమియులేదు. వామపక్షములవారితో కలసి ఫార్వర్డుబ్లాకువారు సభలు చేసినప్పుడు అందరికిని యిష్టమైన ప్రమాణపత్రము తయారు చేయవలెను కాని పట్టి సంవర్ధములలోను నూలువడుకు మరతును దానిలో చేర్చరాదు."

(అ. ప్రె.)

సామ్రాజ్యతత్వముతో పోరుడు

పాట్నాలో బోసుగారి ఉద్బోధము

పాట్నా, జనవరి 15:—

ప్రస్తుత ఐరోపా యుద్ధములో నెవరు జయించినను భారతదేశ ప్రజలు తమ స్వాతంత్ర్యమునకై పోరాడవలసియుందురు. ఆంగ్ల దేశము గెలిచినను, ఓడినను ఐరోపాలో సోషలిస్టు, ప్రజాప్రతినిధిప్రభుత్వము లేర్పడక తప్పదు. బ్రిటిష్ సామ్రాజ్యతత్వముతో భారతదేశము పోరాడుటో సోషలిస్టు, ప్రజాప్రతినిధి ప్రభుత్వము నేర్పరుచుటకు తోడ్పడినవారగుదురు అని బాంకిపూరు మైదానములో మహాసభలో నుపన్యసించుచు బోసుగారు చెప్పిరి. ఇతరులపై రాజ్యముచేసి, ఇతరులద్రవ్యాపహరణకు ఇంపీరియలిజము తోడ్పడుచుండగా జాతీయ, అంతర్జాతీయ సౌభాగ్యమును సమముగా పంచిపెట్టుటకు సోషలిజము ప్రయత్నించుచుండెననియు, సామ్రాజ్యతత్వము నశించుటచో సోషలిజము సులభముగా నేర్పడవనియు బోసుగారు చెప్పిరి. ఏమో సాకులు చెప్పి పోరాటము సాగింపనందులకు బోసుగారు కాంగ్రెసు వర్కింగ్ కమిటీని తప్పబట్టెను. ఇదివరకు కంటె యిప్పుడు కాంగ్రెసువారు పోరాటమునకు యెక్కువ సిద్ధముగానుండిరని ఆయన చెప్పెను. కాంగ్రెసుమంత్రులు రాజీనామాల నిచ్చియుండకూడదనియు, బ్రిటిష్‌వారి యుద్ధాశయముల సమస్యపై అరెస్టుకు నిలిచినచో స్వాతంత్ర్య పోరాటమునకు ప్రోత్సాహము కలిగియుండెడినియు గవర్నరులే మంత్రులను బర్తరఫు చేసియుండెడి వారనియు, అట్టిచో జాతీయ పోరాటమునకు దోహదము కలిగియుండెడినియు ఆయన చెప్పెను. కాంగ్రెసు ఎన్నికలకు నిలుచుసంస్థ యగుటచే కాంగ్రెసులో విభేదములు కలిగెననియు, ప్రతిష్టత్తి పెడుర్కొనుటకు బదులు వర్కింగ్ కమిటీ వామపక్షమువారిని పంచబయత్నించు చుండెననియు, కాంగ్రెసువారు తీవ్ర పోరాటమును గావింపవలెనని ఆయన చెప్పెను. స్వాతంత్ర్య పోరాటమును గావించుటకు కాంగ్రెసువారికి గల శక్తిసామర్థ్యములను ఫార్వర్డు బ్లాకు వృద్ధిచేసెనని ఆయన చెప్పెను. మహమ్మదీయులు స్వరాజ్యస్థాపనకై తోడ్పడవలెనని ఆయన కోరెను. స్వాతంత్ర్యము లభించిన తరువాతనే ప్రజాప్రతినిధిపరిషత్తు నేర్పడవలెనని ఆయన చెప్పెను. సభ్యులు ఖద్దరుప్రతిజ్ఞను గైకొని స్వాతంత్ర్యమును స్థాపించు స్థిరసంకల్పమును ప్రకటింపవలెనని ఆయన చెప్పెను. పోరాటము ఉపస్థితమైయుండెనని ఆయన చెప్పెను. (అ. ప్రె)

బరాటునందు 50 వేల మంది రైతులు సమావేశమైన మహాసభలో జవహరిలాలు నెహ్రూగారికి స్వాగతపత్రము సమర్పింపబడెను. బరాటు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు స్వాగతపత్రమును చదువుచున్నాడు వారిప్రక్కనే నెహ్రూగారు.

10-వ ఆంధ్రవైద్యపరిషత్సమావేశము:— ఈనెల 11, 12 తేదులలో బెజవాడయందు శతావధాని, ఆయుర్వేదాచార్య, పండిత వేదాల తిరుమల వేంకట రామానుజస్వామి (హైద్రాబాదు) గారి అధ్యక్షతను జరిగినది.

అరెస్టుకు నిలువవలెను

ఫార్వర్డు బ్లాకువారికి ఉత్తరువులు

బోసుకును-వామపక్షమునకును ఒడంబడిక

పాట్నా, జనవరి 15:—

పాట్నా వామపక్షనాయకులు బోసుగారితో కలిసి మాట్లాడుటవలన వామపక్షము వారికిని ఫార్వర్డుబ్లాకువారికిని ఒడంబడిక జరిగినదని తెలియుచున్నది. స్వాతంత్ర్యదినమునాడు యుద్ధప్రతికూలమగు ఉపన్యాసములు గావించి అరెస్టు కావలెనని ఈ ఒడంబడిక నమసరించి ఫార్వర్డు బ్లాకు సభ్యులు కోరబడిరని తెలియుచున్నది.

* * *

బీహారు సోషలిస్టుల తీర్మానము

పాట్నా, జనవరి 15:—

సోషలిస్టులు కాంగ్రెసు స్వాతంత్ర్య ప్రతిజ్ఞయందు 'నూలువడుకు మరతును' చేర్చరాదని బీహారు సోషలిస్టు కార్యవర్గ సభవారు తీర్మానించిరి. జనవరి 26 తారీఖుం ప్రత్యేకసభలు జరుపవలెనా లేదా యను విషయము ఆయా స్థలములయందలి స్థితిగతులను బట్టి నిర్ణయింపవలెనని కోరిరి. (అ. ప్రె.)

కాంగ్రెసువాదులపై నిషేధము తొలగింపుడు

కరాచీ రాజకీయసభ తీర్మానములు

కరాచీ, జనవరి 15:—

పోరాటము ఉపస్థితమై యుండుటచే డిసిప్లినరీచర్యలు గైకొనబడిన కాంగ్రెసువాదులను క్షమించి అందరు ఏకమై పోరాటము గావింపవలెనని కరాచీ జిల్లా రాజకీయ సభవారు తీర్మానించిరి. సభకు సింధునందలి కాంగ్రెస్ ప్రముఖులు వచ్చిరి. (అ ప్రె.)

ఇండో-జపాను వర్తక సంభాషణలు

ప్రతినిధులు కలుసుకొనుట

న్యూఢిల్లీ, జనవరి 15:—

ఇండో-జపాను వర్తక సంభాషణలలో ఉభయ దేశ ప్రతినిధులు ఇవాళ సమావేశమై ఒడంబడికను సవరించే విషయంగురించి తాము మితకు పూర్వం తెలిపిన సంగతులు చర్చించారు దీని పర్యవసానము ఉభయ ప్రభుత్వములకు తెలియబరచబడును. (అ. ప్రె)

జిన్నా-సావర్కారు సమావేశము

జరగజాలదని ఢిల్లీ అభిప్రాయము

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 15:—

సాంఘిక సమాధానము కుదుర్చుకొనడానికి గాను జిన్నా, సావర్కారుగార్లు సమావేశమగుదురన్న బొంబాయివార్తను స్థానిక హిందూమహాసభా బృందము బలపరచుట లేదు. సాంఘిక సమాధానములకొరకు ముస్లింలీగుతో బేరాలుచేసి, హిందూ హక్కులను "అమ్మడానికి" ప్రయత్నించారని కాంగ్రెసువారిని హిందూనాయకులు ఎల్లప్పుడు విమర్శించుట తెలుపబడుచున్నది. ఇంతేగాక, హిందూ మహాసభయొక్క ప్రధాన ఉద్దేశము సాంఘిక నిర్ణయమును నిరంతరం ప్రతిఘటించుట కాబట్టి, ఆర్డినెన్సులేకుండ చేయాలని అంగీకరింపబడిన తప్ప, హిందూ మహాసభ, ముస్లింలీగు సాంఘిక సమాధానం గురించి మాట్లాడడానికి అవకాశం లేదు.— అని ఒక హిందూ నాయకుడు నాతో పలికెడు. "ఈవిషయమై అనేక కోరికలు ప్రకటింపబడుతున్నాయి. అందులో జిన్నా, సావర్కారుగార్ల సమావేశం ఒకటిగా నున్నది" అని కూడ ఆయన తెలిపెను.

గ్రామఫోను రికార్డు నిషేధము

బొంబాయిప్రభుత్వ ఉత్తరువు

(అ. ప్రె.)

బొంబాయి, జనవరి 15:—

బొంబాయిలోని నేమనలు గ్రామఫోను రికార్డు మాన్యఫాక్చరింగు కంపెనీ లిమిటెడు వారు తయారుచేసిన "యంగు ఇండియా" అనే రికార్డు అందులో ఇతరముగాక "భారత కివన జనానో నలో ఖోల్ కర్ సీనాగార్ చహాతే హూఁ జీనా" అనేగీటలతో ప్రారంభమయ్యే హిందీ పాట ఉన్నది) నకళ్లు అన్నిన్నీ, ఆ పాటఉండే ఆగస్టు 1939 కాటలాగు నకళ్లున్ను, ఆ పాట నకళ్లు, తర్జుమా, ఉల్లేఖ్యములు గల ఇతర పత్రములు అన్నిన్నీ స్వాధీనపరచుకొనవలసినదని, బొంబాయి ప్రభుత్వంవారు ఉత్తరువు చేశారు. ఆ పాటలోని మాటలు ఇండియన్ ప్రెస్సు (ఎమర్జెన్సీ పవర్సు) చట్టం సెక్షను 4 క్లాజు (డి)లో వర్ణింపబడిన లాంటివిగా నున్నవట.

సంస్థానాలు-పార్లమెంటరీ ప్రభుత్వం

ఛాత్రీనవాబుగారి ఆక్షేపణలు

వృత్తులాధారిత నియోజక వర్గాలు

త్రివేంద్రం, జనవరి 5:—

ఐనక సంయుక్తరాష్ట్రాలలో ఆట్టింగు గవర్నరుగా పనిచేసిన ఛాత్రీనవాబుగారు ఇండియా దేశమందంతటా సంచారంచేస్తూ త్రివేంద్రం వచ్చారు.

ఇండియాలోని సంస్థానాలలో బ్రిటిషువారి పార్లమెంటరీ ప్రభుత్వపద్ధతి యేర్పరచుటం మంచిదికాదు. దీనిలో చాలా లోపాలుకూడా వున్నాయి. ప్రస్తుతస్థితిలో యీ శాసనసభలు పూర్తిగ ప్రజాప్రతినిధిసంఘాలుగా వుండడానికి వీలు లేదు. ఇటువంటి శాసనసభలకు మంత్రులను తొలగించే అధికారమును యివ్వడంవలన దేశానికి మేలు కలుగదు.

మనదేశీయులు స్వపరిపాలనమును కోరడం సహజమే. ప్రజలు జాతీయ ఆత్మగౌరవాన్ని గుర్తించ గలిగారనడానికి ఇది ముఖ్యనిదర్శనం. దేశములోవున్న ప్రజలకందరికీ న్యాయమును కలిగించగలిగిన పుత్రిమైన ప్రభుత్వవిధానం దేశంలో యేర్పడాలి మనదేశంలో తిరువాన్కూరు వంటి అన్ని సంస్థానాలలోను సంస్థానాధిపతులు భారతీయులే. వీరు ప్రజలలోనివారే. వీరు ప్రజలమధ్యనే ప్రజలలోపమే నివసిస్తున్నారు. రాజుకు ప్రజలపై ఆశయం వక్రత్వం లేదు.

బ్రిటిషుదేశంలో అనేక శతాబ్దాలనుంచి కలిగిన అనుభవంవల్ల అక్కడ పార్టీల పద్ధతిమీద ప్రజాప్రభుత్వం జరుగుతోంది. యూరపుఖండంలోని దేశాలలో యీ ప్రభుత్వపద్ధతి విఫలమయింది బ్రిటిషు యిండియాలోని రాష్ట్రాలలో దీనిని రెండేళ్లపాటు సాగించారుగాని యిది పూర్తిగా నెరవేరిన ట్లింకా నిర్ధారణ కావలసి వుంది. ఇండియాలో జాతులు మతాలు వర్ణాలు, విజ్ఞానాలు, మొదలైనవి చాలా వున్నాయి గనక యిండియాలో పార్టీల పద్ధతితో కూడిన ప్రజాపరిపాలనం సరిగా జరగదు. జాతీయ ప్రభుత్వం లేక మిశ్రమ ప్రభుత్వమే బాగా పనిచేస్తుంది. బ్రిటిషుయిండియాలోనే పార్టీప్రభుత్వం పనికిరాదన్నపుడు సంస్థానాలలో యిది అసలే పనికిరాదు. సంస్థానాధిపతులు ప్రజల మేలునే ముఖ్యంగా కోరి పరిపాలనమును జరిపినే ప్రజలకూ రాజుకూ అనుకూల్యం కలుగుతుంది. ప్రజలకందరికీకూడా న్యాయం కలగాలి. ఒకతెగవారు మరియొకతెగ వారిమీద అధికారం చలాయించకూడదుగనక రాజు లేక పాలకుడు ప్రజలందరినీ సమానంగా చూడాలి. రాజుకు పక్షపాతం యెంతమాత్రం వుండగూడదు. రాజు యీలాగు పరిపాలించే యెడల "ప్రజాపరిపాలనానికి సత్పరిపాలనం సమానంకాదు" అనే వాక్యం దీనికి వర్తించదు.

ప్రజలకు వోటింగుఅధికారము నియ్యడంవిషయంలో ప్రాంతీయ నియోజక వర్గాలపద్ధతిని యిప్పుడు యేర్పాటుజేశారు. దీనిలో చాలా లోపాలు కనబడుతున్నాయి. ప్రజలపనులను వృత్తులను బట్టి నియోజకవర్గాలను యేర్పరిస్తే యీ లోపాలన్నీ తొలగుతాయి.

తిరువాన్కూరు సంస్థానం రాజ్యాంగ విధానంలో ప్రజాప్రతినిధిసంఘాలుకూడ వున్నాయి. వీటికి కొన్ని హక్కులు అధికారాలూ కూడా వున్నాయి. రెండు శాసనసభలున్నాయి. రెండు శాసనసభలలోను ఆర్థికపత్రంమీద సభ్యులకు వోటింగు అధికారంవుంది. శాసనసభలలో సభ్యులకు వాక్‌స్వాతంత్ర్యం పూర్తిగా వుంది. ఒక హాయికోర్టున్ను యితర సివిల్ క్రిమినలు కోర్టులున్ను కూడా వున్నాయి. హాయికోర్టు నూతన్గా క్రితమే యేర్పడింది. చాలా దినపత్రికలు కూడా వున్నాయి. తిరువాన్కూరు ప్రభుత్వం ప్రజాభిప్రాయమును పూర్తిగా స్వీకరిస్తూనేవుంది. అందువల్ల ప్రజలకు చాలా మేలుకలుగుతోంది. ప్రజలు సంపన్నులుగావున్నారు. ప్రజలలో అసంతృప్తి యేమీ లేదు. వారందరూ సౌఖ్యంగా వున్నారు. ఈలాగు పరిపాలించడం అల్పవిషయంకాదు

నేను తిరువాన్కూరులో కొద్దిరోజులేవున్నాను. గనుక యిక్కడి ప్రభుత్వమును గురించి నాకు సాకల్యంగా తెలుసునని నేను చెప్పజాలను. కాని నేను దూనినదానినిబట్టి అభివృద్ధిని పొందుతూవున్న సంస్థానాలలో యిది యొకటి అని నేను తెలుసుకొనగలిగాను. మహారాజు పట్ల అత్యధికమైన దేశభక్తి వుంది. ప్రజాప్రభుత్వాశయాలు పూర్తిగా వున్నాయి. తన వ్యక్తి వ్యయాలనిమిత్తం సంస్థానం ఆదాయంలో 100 కి 4 రూపాయలవంతున మాత్రమే మహారాజు పుచ్చుకుంటున్నారు. మొత్తం వ్యయంలో అయిదవవంతు విద్యాభివృద్ధి నిమిత్తమున్ను మరియొక అయిదవవంతు పల్లకివగ్గు మొదలైన ప్రజోపయోగకార్యాల నిమిత్తమున్ను వినియోగింపబడుతోంది. రెండు చదరపుమైళ్ల కొక పాఠశాల వుంది. సంస్థానంవారి వైద్యశాలలన్నిటిలోను ప్రజలకు వునితంగా చికిత్సచేస్తున్నారు. రోడ్లు రాజకీయులు చాలా పరిశుభ్రంగా వున్నాయి. ఇదివరకే తోటలనగరమనే చెప్పదగ్గినది. కొబ్బరితోటలు చాలా విస్తారంగావున్నాయి. పంటభూములుకూడా హెచ్చుగానే వున్నాయి. ప్రజలలో విద్యాధికులసంఖ్య చాలా హెచ్చుగా వుంది. మిక్కిలి హెచ్చుమంది చాలా ఆరోగ్యకరంగాను పరిశుభ్రంగాను వున్నారు

మహారాజుగారికి విశ్వసనీయుడైన దివాను సర్. సి. పి. రామస్వామియ్యరుగారి ద్వారా మిక్కిలి శ్రేష్ఠమైన సలహాపద్ధతుల ప్రకారమే పరిపాలనము జరుపుచున్నారు. అన్ని విషయాలలోను మిక్కిలి అధికమైనఅభివృద్ధికలిగింది. పరిశ్రమల విషయంలోకూడా వీరు చాలా శ్రద్ధగా పనిచేస్తున్నారు. హిందువుల దేవాలయాలు, క్రయిస్తవుల చర్చీలు, ముస్లిముల మసీదులు కూడా చాలా హెచ్చుగానేవున్నాయి. ఈసంస్థానంలో మతకలహాలు లేనేలేవు. ఇది చాలా ప్రశంసనీయం" అని ఛాత్రీనవాబుగారు చెప్పారు. (అ. ప్రె.)

సింధు మంత్రివర్గము: కాంగ్రెసు

కాంగ్రెసునాయకులకు సర్దార్ ఆహ్వానము

కరాచీ, జనవరి 15:—

సింధులో రాజకీయస్థితిగతులను, ముఖ్యముగా అల్లాబక్షుమంత్రివర్గముతో కాంగ్రెస్‌పార్టీ కుండవలసిన సంబంధమును విచారించుటకు రావలెనని ఆహ్వానము రాగా, డా॥ పట్టాభి సీతారామయ్యగారును, ప్రొఫెసర్ ఘనశ్యాంసింగారును, వార్ధా బయలుదేరి వెళ్లినారు. (అ. ప్రె)

మంజిల్గా తగాదా

హిందువులు న్యాయవిచారణ కోరుట

కరాచీ, జనవరి 15:—

మంజిల్గా తగాదావిషయమై సుక్కూరుహిందువులకును మహమ్మదీయులకును ఒడంబడిక జరిగియుండలేదనియు, న్యాయవిచారణసంఘము కావలెనని హిందువులు కోరుచున్నారనియు, న్యాయాధికారులు సింధువారుగా నుండరాదని హిందువుల ఉద్దేశ్యమనియు, అ. భా. హిందూసభ కార్యదర్శి భోజ్‌రాజ్ అజ్వానీగారు తెలుపుచున్నారు. ఈలాగా ప్రభుత్వమువారు గావించు నిర్ణయ మేదియు సింధుహిందువులకు యెంతమాత్రమును యిష్టముకాదని ఆయన తెలుపుచున్నాడు. (అ. ప్రె.)

పూనా మునిసిపలు కార్మికులు

సమ్మెకట్టు నిర్ణయము

పూనా, జనవరి 15:—

నిన్న సాయంత్రం శనివారవాడాలో పూనా మునిసిపలు వర్కుషాపు కార్మికులు సమావేశమై, జీతాల హెచ్చింపు మున్నగు తమ కోర్కెలు ఇవ్వనిచో యస్. యం. జోషీగారి నాయకత్వమున ఫిబ్రవరి 1 నుండి సమ్మెకట్టుటకు నిర్ణయించిరి. సమ్మె జరుగకుండునటుల మహారాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీవారు ప్రయత్నిస్తున్నారట. (అ. ప్రె.)

గాంధియే కాంగ్రెసు

శ్రీ వి. వి. గిరిగారి ప్రచారము

కార్మికులకు ఉద్బోధము

నాగపూరు, జనవరి 15:—

ఇదివరకు మద్రాసు మంత్రిగానుండిన శ్రీ వి. వి. గిరిగారు సేమనల్ ప్లానింగు లేబర్ సభ కమిటీ అధ్యక్షుడుగానుండి తత్సంఘనివేదికను తయారు చేసినమీదట బెంగాల్-నాగపూరు రైల్వే ఇండియన్ లేబర్ యూనియను అధ్యక్షుడగు కొలప్పగారితో బెంగాల్-నాగపూరు రైల్వేలో పర్యటనము గావించెను. ఇరువురు వైన్‌పూరు, గోండియా, డోన్‌ఘరు, బిలాస్‌పూరు, రాయ్‌పూరులలో నుపన్యసించిరి. 100 కి 25 వంతులు యుద్ధభోనసుగా నొసంగవలెనని తీర్మానములు గావింపబడెను.

మహాత్ముడే కాంగ్రెసనియు, ప్రజలు మహాత్ముని నాయకత్వమున నడువవలెననియు గిరిగారు బిలాస్‌పూరులో జరిగిన మహాసభయందుపన్యసించిరి. రాజకీయ స్వాతంత్ర్యము కలుగువరకు ఆర్థికస్వాతంత్ర్యము కలుగదు. కనుక స్వాతంత్ర్యము లభించువరకు పోరాటము జరుగుచునేయుండును వని ఆయన చెప్పెను.

కొలప్పగారుగూడ మాట్లాడుచు మహాత్ముని మాట జీవవాక్కు ప్రజలు నడువవలెననియు, బ్రిటిషు ప్రభుత్వమువారు కాంగ్రెసుతో సంధికరించినప్పుడే స్థితిగతులు చక్కబడునని యు చెప్పెను. (అ. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras